

# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

**Voice of the leader**

నేరస్థులే న్యాయం చేస్తారని ఎలా ఆశిస్తాం? వైసీపీ ఎమ్మెల్యేలు, ఎంపీలపై 408 క్రిమినల్ కేసులున్నాయి. సీఎం జగన్‌పై 31 కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. వైసీపీ ప్రభుత్వం వచ్చాక న్యాయ ఖర్చులు 70 శాతం పెరిగాయి. కర్నూలులో వైసీపీ శ్రేణుల అరాచకం దుర్భర పరిస్థితికి నిదర్శనం : ట్విట్టర్‌లో టీడీపీ అధినేత చంద్రబాబు

FIRST TELUGU MULTIMEDIA E-PAPER

# పేదరిక నిర్మూలన దిశగా ' చంద్రన్న ' విజన్

**దశలవారీగా పేదరిక నిర్మూలన కోసం పక్కా ప్రణాళిక**

**మరింత విస్తృతితో సంక్షేమ పథకాల అమలు**

**దీర్ఘకాలిక ప్రయోజనాలు చేకూర్చే దిశగా వినూత్న పథకాలు**

**కుటుంబం ఒక యూనిట్ గా సూక్ష్మ ప్రణాళికలు**

**తెలుగుజాతి అభ్యున్నతే ధ్యేయంగా మరో విజన్ కు కసరత్తు**

రాష్ట్ర భవితను మలుపు తిప్పే చారిత్రక క్రమంలో తెలుగుదేశం పార్టీ ప్రస్థానం కొనసాగుతున్నది. కేవలం అధికారం కోసం కాకుండా ఒక సామాజిక బాధ్యతతో తెలుగుదేశం పార్టీ ప్రణాళికలు రూపొందించు కుంటోంది. పేదరిక నిర్మూలన అనేది తెలుగుదేశం పార్టీ ప్రధాన ఆశయం. పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ఆ ఆశయ సాధన కోసం అకుంఠిత దీక్షతో నిరంతరం శ్రమిస్తున్నారు. విజన్ 2020 ద్వారా పేదరిక నిర్మూలన కృషికి శ్రీకారం చుట్టిన చంద్రబాబు మరో 15 సంవత్సరాలలో తెలుగుజాతి దిశను, దశను మార్చే ప్రయత్నంలో నిమగ్నం అయ్యారు. మరికొద్ది రోజుల్లో జరుగనున్న మహానాడులో ఆ దిశగా మరో ముందడుగు పడనున్నది. దశల వారీగా పేదరిక నిర్మూలనకు సంబంధించిన ప్రణాళిక ను చంద్రబాబు సిద్ధం చేస్తున్నారు. ఒక రాజకీయ పార్టీగా రాష్ట్ర ప్రయోజనాలు, అభివృద్ధిని పరిరక్షిస్తూనే, ప్రతి ఒక్కరి జీవన ప్రమాణాన్ని పెంపొందించే దిశగా సామాజిక బాధ్యతను నెరవేరుస్తున్నారు. సంక్షేమం, అభివృద్ధి మధ్య సమతుల్యం పాటిస్తూ, ఒక నిర్దిష్ట ప్రణాళిక ద్వారా సామాజిక విప్లవానికి చంద్రబాబు నాంది పలుకనున్నారు. రాష్ట్రంలోని ప్రతి కుటుంబాన్ని ఒక యూనిట్ గా తీసుకొని సూక్ష్మ స్థాయిలో ప్రణాళిక అమలు జరుపాలనేది చంద్రబాబు

IIలో



# పేదల రక్తం తాగే రాక్షసుడు జగన్మోహన్‌రెడ్డి



**దొరికిన దొంగలు గుండెపోటు డ్రామా మొదలెట్టారు!**

**రూ.2వేల నోటు రద్దు చేయగానే ప్యాలెస్ షాక్**

**కర్నూలు ప్రజల నీటికష్టాలు కదిలించాయి!**

**ఆళ్లగడ్డలో లూటీ నాని లీలలు అన్నీ ఇన్నీ కావు**

**ఆళ్లగడ్డ బహిరంగసభలో నిప్పులుచెరిగిన లోకేష్**

బాబాయ్ ని లేపేసిన కేసులో దొంగబ్బాయిలు అడ్డంగా దొరికిపోయారు. కడప లో అన్ని ఆసుపత్రులు ఉంటే కర్నూలు కి తెచ్చి డ్రామా మొదలు పెట్టారు. దొరికిపోయిన దొంగలు గుండెపోటు డ్రామా మొదలు పెట్టారని టిడిపి యువనేత నారా లోకేష్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఆళ్లగడ్డలో నిర్వహించిన భారీ బహిరంగసభలో లోకేష్ మాట్లాడుతూ... అప్పుడు బాబాయ్ కి గుండెపోటు అన్నారు... ఇప్పుడు తల్లి కి గుండెపోటు అంటున్నారు. వీళ్ల స్వార్థ రాజకీయం కోసం ఆ తల్లిని ఏం చేస్తారో అని భయం వేస్తుంది. ఆ తల్లిని ఏదైనా చేసి ఆ నెపం నా పై నెడతారు. ఆ తల్లిని దేవుడు కాపాడాలని కోరుకుంటున్నాను. అవినాష్ స్టోరీ కి ఎండ్ కార్డ్ పడింది. త్వరలోనే బాబాయ్ మర్డర్ కేసులో మాస్టర్ మైండ్స్ కూడా జైలుకి పోవడం ఖాయం. లక్ష కోట్ల ప్రజాధనం దొబ్బి ఇప్పుడు ఏమి తెలియని అమాయకుడిలా నేను పేదవాడిని అంటున్నాడు. దొంగబ్బాయ్ జగన్ పేదవాడు కాదు...పేదల రక్తం తాగే రాక్షసుడు. లక్ష కోట్లు ఆస్తి ఉన్నవాడు పేదవాడా? లక్ష రూపాయల చెప్పులు వేసుకునే వాడు పేదవాడా? వెయ్యి రూపాయల వాటర్ బాటిల్ తాగేవాడు పేదవాడా? బెంగుళూరులో ప్యాలస్, హైదరాబాద్ లో ప్యాలస్, తాడేపల్లి లో ప్యాలస్, ఇడుపులపాయలో ప్యాలస్, ఇప్పుడు వైజాగ్ లో మరో ప్యాలస్ కడుతున్నాడు. ఇన్ని ప్యాలస్ లు ఉన్నవాడు పేదవాడా? సిమెంట్ కంపెనీలు, పవర్ ప్లాంట్లు, సొంత టివి, ఛానల్ ఉన్నవాడు పేదవాడా?

IXలో

## అవినాష్ వ్యవహారంపై గవర్నర్‌ను కలిసిన టిడిపి నేతలు

XIVలో



మన ఫ్యాన్ గుర్తు బదులు ఇదయితే జనానికి బాగా రీచ్ అవుతుందేమో!

# రాష్ట్రానికి దిశా, దశలను నిర్దేశించనున్న మహానాడు

**రాష్ట్రం పురోగమన దిశగా అడుగులు వేసేలా తీర్మానాలు**

**ఎన్నికల మ్యానిఫెస్టోను సూచనప్రాయంగా ప్రకటిస్తాం**

**26న రాజమహేంద్రవరంలో టీడీపీ పొలిట్‌బ్యూరో సమావేశం**

**తెలుగుజాతి ఆరాధ్యుడు ఎన్‌టిఆర్ శత జయంతి ఉత్సవంలో భాగస్వాములు కండి**

**ప్రతీ ఇంటి నుంచి ఒకరు హాజరు కావాలి**

**టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడు పిలుపు**

గత నాలుగేళ్ల పాలనలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం సంక్షోభంలోకి నెట్టబడిందని, అటువంటి రాష్ట్రాన్ని సంక్షేమం వైపు అడుగులు వేసేలా రాజమహేంద్రవరంలో జరుగుతున్న తెలుగుదేశం పార్టీ మహానాడు దిశా, దశలను నిర్దేశించనున్నదని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. రాజమండ్రి నగరంలోని శు భమస్తు కళ్యాణ మండపంలో మహానాడు నిర్వహణా కమిటీల సమావేశం మంగళవారం జరిగింది. ఈ సమావేశంలో శాసనమండలి ప్రతిపక్ష నాయకులు యనమల రామకృష్ణుడు, మాజీ మంత్రులు నిమ్మకాయల చినరాజప్ప, గోరంట్ల బుచ్చయ్య చౌదరి, పత్తిపాటి పుల్లారావు, సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి,



దేవినేని ఉమామహేశ్వరరావు, బండారు సత్యనారాయణ మూర్తి, గొల్లపల్లి సూర్యారావు, పితాని సత్యనారాయణ, కెఎస్ జవహార్, చిక్కాల రామచంద్రరావు, పీతల సుజాత, టీడీపీ జాతీయ ఉపాధ్యక్షులు కంభంపాటి రామ్మోహనరావు, తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయ కార్యదర్శి, ఎమ్మెల్సీ పరుచూరి అశోక్‌బాబు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్ని కృష్ణ, మండపేట, పాలకొల్లు, ఉండి ఎమ్మెల్యేలు వేగుళ్ల జోగేశ్వరరావు, డాక్టర్ నిమ్మల రామానాయుడు, మంతెన రామరాజు, మాజీ ఎమ్మెల్సీలు.

VIIIలో

ప్రత్యేకం

చైతన్యరథం

# ఆళ్లగడ్డలో హోరెత్తిన యువగళానికి జన ప్రభంజనం

- కడప జిల్లాలోకి ప్రవేశించిన యువగళం పాదయాత్ర
- ఉమ్మడి కర్నూలు జిల్లాలో 40 రోజులపాటు సాగిన యువగళం



ఉమ్మడి కర్నూలు జిల్లాలో 40రోజులపాటు అవిశ్రాంతంగా సాగిన యువగళం పాదయాత్ర మంగళవారం సాయంత్రం జమ్మలమడుగు నియోజకవర్గం సుద్దపల్లి వద్ద కడప జిల్లాలోకి ప్రవేశించింది. లోకేష్ కు జమ్మలమడుగు ఇన్చార్జి భూపేష్ రెడ్డి, కడప జిల్లా ముఖ్యనేతలు, కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. భారీ గజమాలతో లోకేష్ ను సత్కరించిన కార్యకర్తలు, బాణసంచా పేలుస్తూ ఆనందంతో కేరింతలు కొట్టారు. అడగడుగునా యువనేతకు మహిళలు హారతులతో నీరాజనాలు పడుతూ పూలవర్షం



కురిపించారు. కడప జిల్లా సరిహద్దుల్లో ఉమ్మడి కర్నూలు జిల్లా నాయకులు, కార్యకర్తలు యువనేతకు వీడ్కోలు పలికారు. తనను కుటుంబసభ్యుడి మాదిరిగా ఆదరించి ఆప్యాయత కనబర్చిన కర్నూలు ప్రజలకు లోకేష్ కృతజ్ఞతలు తెలిపారు. 40రోజుల పాదయాత్రలో 45మండలాలు, 281 గ్రామాల మీదుగా 507 కి.మీ మేర యువగళం కొనసాగింది. తాగు,సాగునీటి కోసం కర్నూలు జిల్లా ప్రజలు పడుతున్న కష్టాలు కళ్లారా చూసి చలించిపోయాను, అధికారంలోకి వచ్చాక పెండింగ్



ప్రాజెక్టులు పూర్తిచేసి రుణం తీర్చుకుంటానని లోకేష్ చెప్పారు. 108వరోజు యువగళం పాదయాత్ర ఆళ్లగడ్డ నియోజకవర్గంలో హోరెత్తింది. లోకేష్ ని చూసేందుకు ఆళ్లగడ్డ ప్రజలు భారీగా రోడ్లపైకి వచ్చారు. రోడ్డుకి ఇరువైపులా ఉన్న భవనాల పైకి ఎక్కి లోకేష్ కి అభివాదం చేశారు. అందరినీ ఆప్యాయంగా పలకరించి వారి సమస్యలు తెలుసుకున్నారు. ఆళ్లగడ్డ టౌన్ లో తాగునీటి సమస్య తో పాటు ఎదుర్కుంటున్న ఇతర సమస్యలను లోకేష్ దృష్టికి తెచ్చారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే సమస్యల పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఆళ్లగడ్డ పాతబస్టాండు సెంటర్ లో నిర్వహించిన బహిరంగసభకు పెద్దఎత్తున జనం హాజరయ్యారు. అనంతరం యువనేత లోకేష్ భూమా ఘాట్ ను సందర్శించారు. దివంగత నేతలు భూమా నాగిరెడ్డి, భూమా శోభా నాగిరెడ్డి స్మృతికి లోకేష్ నివాళు లర్పించారు. ఆళ్లగడ్డతోపాటు కర్నూలు జిల్లాకు భూమా దంపతులు చేసిన సేవలను కొనియాడారు. వారి ఆశయాలను భూమా అఖిలప్రియ, విఖ్యాత్ రెడ్డిలను కొనసాగిస్తున్నారని అన్నారు. ఆళ్లగడ్డ అభివృద్ధి కోసం భూమా దంపతులు కన్న కలలను నెరవేస్తున్నారని చెప్పారు. భూమా కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని యువనేత లోకేష్ భరోసా ఇచ్చారు.

**టిడ్కో ఇళ్లు...పేదలగూటిపై టిడిపి చిత్తశుద్ధికి ఆనవాళ్లు!**

ఆళ్లగడ్డలో టిడ్కో ఇళ్లను సందర్శించిన లోకేష్ ముఖ్యమంత్రి జగన్, వైసిపి నేతలనుద్దేశించి ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఇవి ఆళ్లగడ్డలో పేదలకోసం మేం నిర్మించిన టిడ్కో ఇళ్లు. పేదలగూడుపై తెలుగుదేశం చిత్తశుద్ధికి ఆనవాళ్లు. ఇళ్లు కాదు ఊళ్లు కడుతున్నామన్న జగన్ నాలుగేళ్లలో కట్టింది 5ఇళ్లు కాగా, ఒక్క ఆళగడ్డలోనే 3వేలు, రాష్ట్రవ్యాప్తంగా మూడేళ్లలో 3.13లక్షల టిడ్కో ఇళ్లు కట్టిన ఘనత చంద్రబాబు గారిది. ఎవడికో పుట్టిన బిడ్డలను తమబిడ్డలని చెప్పుకోవడం అలవాటుపడిన వైసిపినేతలు మేం కట్టిన ఇళ్లకు సిగ్గులేకుండా రంగులు మాత్రం వేసుకున్నారు. రాష్ట్రంలో ఎక్కడైనా ఇలాంటివి పట్టుమని పదిళ్లు కట్టామని చూపించే దమ్ముందా జగన్ రెడ్డీ అంటూ సూటిగా ప్రశ్నించారు.

**లోకేష్ ను కలిసిన ఆళ్లగడ్డ న్యాయవాదులు**

ఆళ్లగడ్డలో శివారు క్యాంప్ సైట్ లో న్యాయవాదులు యువనేత లోకేష్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. శ్రీబాగ్ ఒడంబడికను గౌరవిస్తూ కర్నూలులో హైకోర్టు బెంచి ఏర్పాటుచేయాలి. ఆళ్లగడ్డలో 5వ అడిషనల్ జిల్లాజడ్జి కోర్టు భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలి. ఆళ్లగడ్డలో ఉన్న జడ్జిల నివాస భవనాలకు నిధులు మంజూరు చేయాలి. ఆళ్లగడ్డ కోర్టు ఆవరణలో కక్షిదారులకు టాయ్ లెట్లు నిర్మాణం చేపట్టాలి. ఆళ్లగడ్డలో బార్ అసోసియేషన్ భవననిర్మాణానికి నిధులు మంజూరు చేయాలి. ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడిన న్యాయవాదులకు ఇళ్లస్థలాలు, ఇళ్లు మంజూరు చేయాలి. జూనియర్ న్యాయవాదుల వృత్తినైపుణ్యతకు శిక్షణా కేంద్రాలు, గ్రంథాలయం ఏర్పాటుచేయాలి. జూనియర్ న్యాయవాదులు వృత్తిలో స్థిరపడేవరకు ఆర్థికసాయం అందించాలి. న్యాయవాదులపై దాడుల నివారణకు ప్రత్యేక రక్షణ చట్టం రూపొందించాలి. న్యాయవాదుల సంక్షేమనిధి అర్హతల్లో 35సంవత్సరాల వయసు నిబంధనను సడలించి, న్యాయవాదులందరికీ ఉపకరించేలా చర్యలు తీసుకోవాలి. న్యాయవాదుల ఆరోగ్యభద్రతకు పరిమితిలేని హెల్త్ కార్డులు మంజూరు చేయాలి.

లినారా లోకేష్ స్పందిస్తూ...లి

తెలుగుదేశం పార్టీకి న్యాయవాదులు, న్యాయవ్యవస్థపై అపారమైన గౌరవమర్యాదలు ఉన్నాయి. జగన్మోహన్ రెడ్డి మాదిరి సుప్రీం కోర్టులో ఒకమాట, బయట మరొకమాట చెప్పం. కర్నూలులో హైకోర్టు బెంచి ఏర్పాటుచేసి తీరుతాం. తమకు వ్యతిరేకంగా తీర్పులిచ్చిన న్యాయమూర్తులపై ప్రభుత్వంలో కీలకస్థానాల్లో ఉన్నవారే సోషల్ మీడియాలో విషంచిమ్మడం దారుణం. రాష్ట్ర హైకోర్టులో కనీసం కప్పు కాఫీ దొరకడం లేదని ఒక న్యాయమూర్తి వ్యాఖ్యానించడం ప్రభుత్వానికి ఈ వ్యవస్థపై ఉన్న చిత్తశుద్ధి ఏపాటిదో అర్థమవుతోంది. న్యాయమూర్తులు, న్యాయవాదులపై అమర్యాదగా ప్రవర్తించిన వారిపై ఉక్కుపాదం మోపుతాం. టిడిపి అధికారంలోకి రావగానే అద్దెభవనాల్లో నడుస్తున్న కోర్టులన్నింటికీ సొంతభవనాల నిర్మాణం చేపడతాం. ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడిన న్యాయవాదులకు ఇళ్లస్థలాలు మంజూరు చేస్తాం. జూనియర్ న్యాయవాదులకు నైపుణ్య శిక్షణాకేంద్రాలు, గ్రంథాలయాలు ఏర్పాటుచేస్తాం.

5).

యువనేతను కలిసిన బుడగ/బేడ జంగాల ప్రతినిధులు

ఆళ్లగడ్డలోని భూమా బాలిరెడ్డి నగర్ లో ఏపి బుడగ/బేడ జంగాల హక్కుల పోరాట సమితి నాయకులు యువనేతను లోకేష్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. 2008 వరకు మాకు ఎస్సీ సర్టిఫికేట్లు ఇచ్చారు. బోగస్ సర్టిఫికేట్లు జారీ నెపంతో 144 జీవో తెచ్చి 2008లో సర్టిఫికేట్లు నిలిపేశారు. దీనిపై గతంలో చంద్రబాబుగారు జేసీ కమిషన్ ను ఏర్పాటు చేసి, వారు ఇచ్చిన నివేదికను కేబినెట్ లో ఆమోదించి కేంద్రానికి పంపారు. వైసిపి ప్రభుత్వం వచ్చాక మళ్లీ జెసి శర్మ కమిషన్ ను నియమిస్తూ జిఓ 104 విడుదల చేసింది. ఈ కమిటీ 2020లో రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక సమర్పించింది. కానీ అప్పటినుంచి ప్రస్తుత ప్రభుత్వం బహిర్గతం చేయకుండా అసెంబ్లీలో ఆమోదానికి పెట్టకుండా నిర్లక్ష్యం చేస్తూ వస్తోంది. టిడిపి అధికారంలోకి వచ్చాక మాకు న్యాయం చేయాలి.

లినారా లోకేష్ మాట్లాడుతూ...లి

జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి ఏ సామాజికవర్గం ప్రశాంతంగా జీవనం సాగించడం ఇష్టంలేదు. జెసి శర్మ కమిషన్ నివేదిక ఇచ్చి మూడేళ్లయినా ప్రభుత్వం ఎందుకు పట్టించుకోలేదు?అధికారంలోకి వచ్చాక బేడ/బుడగ జంగాలకు న్యాయం చేస్తాం. దామాషా ప్రకారం నిధులు కేటాయించి, మీ అభివృద్ధికి చేయూతనిస్తాం.

6).

యువనేత లోకేష్ ను కలిసిన వడ్రంగి వృత్తికారులు

ఆళ్లగడ్డ 4రోడ్ల సర్కిల్ లో శ్రీలక్ష్మీ నరసింహా వడ్రంగి చేతివృత్తుల సంఘం ప్రతినిధులు యువనేత లోకేష్ ను కలిసి సమస్యలను విన్నవించారు. ఆళ్లగడ్డ పట్టణంలో 600 కుటుంబాలు వండ్రంగి చేతివృత్తిపై ఆధారపడి జీవిస్తున్నాయి. కార్పెంటర్లకు ప్రత్యేక క్లస్టర్ ఏర్పాటు చేసే, అధునాతన యంత్రాల కొనుగోలుకు



చైతన్యరథం

# ఆళ్లగడ్డలో హెూరెత్తిన యువగళానికి జన ప్రభంజనం

( I వ పేజి తరువాయి)

సబ్సిడీ రుణాలు మంజూరు చేయాలి. కార్పెంటర్ ఏ వస్తువు కొన్నా వాటిపై వచ్చే సెస్ భవన నిర్మాణ బోర్డుకు వెళ్తోంది. కానీ సంక్షేమ బోర్డు నుంచి మాకు ఎటువంటి సహాయం అందడం లేదు. ఆ సెస్ ను కార్పెంటర్ కుటుంబాలకు మాత్రమే చెందేలా చేయాలి.

**నారా లోకేష్ మాట్లాడుతూ...**

భవన నిర్మాణరంగానికి సంబంధించిన అన్నివర్గాలకు ఉపయోగపడేలా టిడిపి ప్రభుత్వం భవన నిర్మాణ సంక్షేమ బోర్డును ఏర్పాటుచేసింది. జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక సంక్షేమ బోర్డులోని రూ.2వేల కోట్లరూపాయలను దారిమళ్లించారు. ఈ ప్రభుత్వం వచ్చాక కార్మికులకు ఒక్క క్లెయిమ్ కూడా మంజూరు చేయలేదు. టీడీపీ హయాంలో ఆదరణ ద్వారా చేతివృత్తుల వారికి రూ.964 కోట్ల విలువ చేసే పరికరాలు అందించాం. ఆదరణ-2 పథకంలో వృత్తిపనివారి కోసం కొనుగోలుచేసిన పరికరాలను కూడా ఈ ప్రభుత్వం గోడౌన్లలో పాడుబెడుతోంది. వడ్రంగి చేతి వృత్తుల వారికి కామన్ వర్క్ షెడ్లు నిర్మించి, సబ్సిడీపై పరికరాలు అందజేస్తాం. భవననిర్మాణ సంక్షేమ బోర్డు ద్వారా వడ్రంగులకు ఆర్థిక సాయం అందిస్తాం.

**లోకేష్ ను కలిసిన వాల్మీకి సామాజికవర్గీయులు**

ఆళ్లగడ్డ గవర్నమెంట్ కాలేజివద్ద వాల్మీకి సామాజికవర్గీయులు యువనేత లోకేష్ ను కలిసి వినపత్రం సమర్పించారు. వాల్మీకీలకు ఎలాంటి కుల వృత్తి లేదు. ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడిన వాల్మీకిలను ఎస్టీ జాబితాలో చేర్చాలి. టీడీపీ ప్రభుత్వంలో వాల్మీకీ కార్పొరేషన్ కు నిధులు కేటాయించి, మా అభివృద్ధికి పాటుపడింది. ప్రస్తుత ప్రభుత్వం కార్పొరేషన్ ను ఏర్పాటు చేసినా నిధులు కేటాయించలేదు. ఆళ్లగడ్డ నియోజకవర్గంలో 35 వేల మంది వాల్మీకి ఓటర్లు ఉన్నారు. మీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వాల్మీకీలకు కమ్యూనిటీ భవనానికి 30 సెంట్ల స్థలం కేటాయించి, నిధులు మంజూరు చేయాలి.

లినారా లోకేష్ మాట్లాడుతూ...లి

కుర్చీల్లేని కార్పొరేషన్లతో జగన్ బిసి ఉపకులాలకు తీరని అన్యాయం చేశారు. బిసిలకు చెందాల్సిన రూ.75,760 కోట్ల సబ్ ప్లాన్ నిధులను దారిమళ్లించిన బిసిల ద్రోహి జగన్ రెడ్డి. 56 కులాలకు కార్పొరేషన్ ఏర్పాటు చేశారు..కానీ ఒక్కరికైనా రుణం ఇచ్చారా.? కనీసం కార్పొరేషన్ ఛైర్మన్లకు కూడా జీతాలు ఇచ్చే స్థితిలో ఈ ప్రభుత్వం లేదు. టీడీపీ ప్రభుత్వం రాగానే దామాషా ప్రకారం నిధులు కేటాయించి ఖర్చు చేస్తాం. సత్యపాల్ కమిటీ నివేదిక ఆధారంగా వాల్మీకిలకు న్యాయం చేస్తాం. వాల్మీకిలు అధికంగా ఉన్న నియోజకవర్గాల్లో కమ్యూనిటీ హాళ్లు నిర్మిస్తాం.

**యువనేత లోకేష్ ను కలిసిన క్రిస్టియన్లు**

ఆళ్లగడ్డసీఎస్ఐ చర్చి వద్ద క్రిస్టియన్లు యువనేత లోకేష్ ను కలిసి సమస్యలను విన్నవిందారు. ఆళ్లగడ్డలో 2000 వేల క్రిస్టియన్ కుటుంబాలు, 24 చర్చిలు ఉన్నాయి. ఇక్కడ క్రైస్తవుల కోసం ఒక కమ్యూనిటీ హాలు నిర్మించాలి. క్రైస్తవులకు ప్రత్యేకంగా స్మశానవాటిక ఏర్పాటు చేయాలి. క్రైస్తవ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించి



ఉద్యోగాలు కల్పించాలి. క్రైస్తవుల్లో ఇళ్లు లేని వారికి ఇళ్లు నిర్మించి ఇవ్వాలి. గతంలో వృద్ధ దంపతులిద్దరికీ పెన్షన్ వచ్చేది..కానీ ఈ ప్రభుత్వంలో అందలేదు. క్రైస్తవులకు చట్టసభల్లో ప్రాధాన్యతనిచ్చి, నామినేటెడ్ పదవులు కేటాయించాలి.

**నారా లోకేష్ మాట్లాడుతూ...**

ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి క్రిస్టియన్ మైనారిటీ ఆస్తులపై ఉన్న శ్రద్ధ వారి సంక్షేమంపై లేదు. ఎయిడెడ్ విద్యాసంస్థల విలీనంపేరుతో వేలకోట్ల క్రైస్తవ మిషనరీ ఆస్తులను జగన్ అండ్ కో అన్యాక్రాంతం చేశారు. క్రైస్తవులను జగన్ రెడ్డి ఓటు బ్యాంకుగా వినియోగించుకుని మోసం చేశారు. ఆళ్లగడ్డలో క్రైస్తవ సోదరులకోసం కమ్యూనిటీ హాలు, వారి కోరిన విధంగా శ్మశానవాటిక ఏర్పాటుచేస్తాం. ఇళ్లు లేని క్రైస్తవులకు టీడీపీ వచ్చాక పక్కా ఇళ్లు నిర్మించి ఇస్తాం. అంబేద్కర్ విదేశీవిద్య పథకాన్ని పునరుద్ధరించి పేదవిద్యార్థులకు ఉన్నత విద్యకు అవకాశాలు కల్పిస్తాం.

**నారా లోకేష్ ను కలిసిన పాతకందుకూరు గ్రామస్తులు**

ఆళ్లగడ్డ నియోజకవర్గం పాతకందుకూరు గ్రామస్తులు యువనేత లోకేష్ ను కలిసి సమస్యలను విన్నవించారు. పాత కందుకూరులో గతంలో నిర్మించిన నీటి ట్యాంక్ మూడేళ్లక్రితం పాడైపోయింది. దీంతో తాగునీటికి ఇబ్బందిపడుతున్నాము... మీ ప్రభుత్వం వచ్చాక నీటి ట్యాంకులు నిర్మించి తాగునీరు అందించండి. ఇటీవల కురిసిన అకాల వర్షాలు, వడగండ్ల వల్ల మొక్కజొన్న, మినుము, నువ్వు పంటలు బాగా దెబ్బతిన్నాయి. కానీ ప్రభుత్వం రైతులకు పరిహారం ఇవ్వలేదు. గత ప్రభుత్వంలో ట్రాక్టర్లు, యంత్రాలను సబ్సిడీలో ఇచ్చింది. ఈ ప్రభుత్వం వచ్చాక రైతులకు యంత్రాల కొనుగోలు, కొరముట్లకు సబ్సిడీ అందించడం లేదు. మీరు మళ్లీ అధికారంలోకి వచ్చాక రైతాంగాన్ని ఆదుకోండి.

**నారా లోకేష్ మాట్లాడుతూ...**

ప్రజల తాగునీటి కష్టాలు తీర్చేందుకు కేంద్రం ఇచ్చే నిధులను కూడా వినియోగించుకోలేని దద్దమ్మ ముఖ్యమంత్రి జగన్ రెడ్డి. జల్ జీవన్ మిషన్ అమలులోనూ రాష్ట్రం 17వ స్థానంలో ఉన్నట్లు కేంద్రం చెప్పడమే ఇందుకు నిదర్శనం. టీడీపీ అధికారంలోకి రాగానే వాటర్ గ్రిడ్ ఏర్పాటుద్వారా ఇంటింటికీ తాగునీటి కుళాయి అందజేస్తాం. రూ.4 వేల కోట్లతో ప్రకృతి విపత్తుల నిధిని కేటాయించి, అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను ఆదుకుంటామని జగన్ పాదయాత్రలో ఇచ్చిన హామీ ఏమైంది? అకాలవర్షాల కారణంగా పంటలను పరిశీలించేందుకు ముఖ్యమంత్రిగానీ, అధికారులు కన్నెత్తి చూడలేదు.



అధికారంలోకి రాగానే గతంలో రైతుల సంక్షేమం కోసం అమలుచేసిన పథకాలన్నీ పునరుద్ధరిస్తాం.

**నారా లోకేష్ ను కలిసిన సుద్దపల్లి గ్రామప్రజలు**

జమ్మలమడుగు నియోజకవర్గం సుద్దపల్లికి చెందిన రైతులు, కార్మికులు యువనేత లోకేష్ ను కలిసి సమస్యలను విన్నవించారు. మా గ్రామంలో హిందు, ముస్లింలకు స్మశానవాటికలు లేక రోడ్ల వెంట శవాలు పూడ్చుకుంటున్నాము. మీరు అధికారంలోకి వచ్చాక స్మశానాలు ఏర్పాటు చేసి కాంపౌండ్ వాల్ నిర్మించాలి. క్రైస్తవుల స్మశాన వాటిక కబ్జాకు గురవుతోంది..కాబట్టి దానికి కూడా ప్రహరీ నిర్మించాలి. కుందూనది మా గ్రామానికి సమీపంలో ఉంది... లిఫ్ట్ ఏర్పాటు చేసి రైతులకు సాగునీరు ఇవ్వాలి. సుద్దపల్లి నుండి బోదనం వద్దనున్న ఎన్.హెచ్-18 వరకు తారు రోడ్డు వేయాలి. గ్రామంలో అప్పర్ ప్రైమరీ స్కూల్ విద్యార్థులకు ఆట స్థలం మంజూరు చేయాలి.

**నారా లోకేష్ మాట్లాడుతూ...**

జగన్ అధికారంలోకి వచ్చాక వైసీపీ కబ్జా కోరులు ప్రభుత్వ భూములతో పాటు శ్మశాలను కూడా వదలకుండా కబ్జాలకు పాల్పడుతున్నారు. సుద్ధపల్లి గ్రామంలో హిందూ, ముస్లింలకు శ్మశానాలకు స్థలాలు కేటాయిస్తాం. క్రైస్తవ స్మశానవాటిక ఆక్రమణలకు గురికాకుండా ప్రహరీగోడ నిర్మిస్తాం. టిడిపి ప్రభుత్వ హయాంలో గ్రామీణ ప్రాంతాల్లో 25వేల కి.మీ. సిసి రోడ్లు వేశాం. ఈ ప్రభుత్వం వచ్చాక రోడ్లపై తట్ట మట్టివేసిన పాపాన పోలేదు. జగన్ దివాలాకోరు ప్రభుత్వాన్ని చూసి రోడ్లు వేయడానికి కాంట్రాక్టర్లు ముందుకు రావడం లేదు. సుద్ధపల్లి నుండి బోదనం వద్దనున్న ఎన్.హెచ్-18 వరకు తారు రోడ్డు నిర్మిస్తాం.



# పేదరిక నిర్మూలన దిశగా 'చంద్రన్న' విజన్

(మొదటి పేజి తరువాయి)

యోచనగా వున్నది. సంక్షేమం అన్న పదానికి బీజం వేసిన తెలుగుదేశం పార్టీ, దాన్ని మరింత ముందుకు తీసుకెళ్ళే విధంగా ప్రణాళిక రూపొందిస్తున్నది. సంక్షేమం అనేది తాత్కాలిక ఉపశమనం గా కాకుండా దీర్ఘకాలిక ప్రయోజనం చేకూర్చేదిగా ఉండాలనేది చంద్రబాబు ఆకాంక్ష. దానికి భాగంగానే రాష్ట్రంలో ప్రస్తుతం అమలవుతున్న సంక్షేమ పథకాలను పారదర్శకంగా, అవినీతికి తావులేని విధంగా, రాజకీయాలకు అతీతంగా అర్హులు అందరికీ చేరే విధంగా విస్తృత స్థాయిలో అమలు చేయనున్నట్టు చంద్రబాబు ఇప్పటికే ప్రకటించారు. ఆ దృష్టితోనే దారిద్ర్యరేఖకు దిగువన వున్న వారికి అన్నిరకాల సంక్షేమ ఫలాలు అందిస్తూనే వారికి ఉపాధి అవకాశాలు పెంపొందించే దిశగా ప్రణాళిక రచిస్తున్నారు. తొలిదశలో దారిద్ర్య రేఖకు దిగువనున్న , మధ్య తరగతి ప్రజానీకం పై దృష్టి సారిస్తారు. వారందరినీ దారిద్ర్య రేఖకు ఎగువకు తీసుకు రావాలనేది చంద్రబాబు సంకల్పం గా వుంది. రెండవ దశలో పెరిగిన ఆయా వర్గాల ఆర్థికాభివృద్ధిని సుస్థిరం చేసి, ప్రతి ఏటా పెరిగే విధంగా చర్యలు చేపట్టనున్నారు. మూడవ దశలో తెలుగు ప్రజలను దేశంలోనే అత్యధిక తలసరి ఆదాయం కలిగిన వర్గాలుగా తీర్చిదిద్దుతారు. చంద్రబాబు చేపట్టిన ఈ ప్రయోగం ఇప్పటికే ప్రవాసులలో విజయవంతం అయింది. ప్రపంచంలోనే అగ్రరాజ్యంగా వెలుగొందుతున్న అమెరికా వంటి చోట్ల తెలుగు ప్రజల తలసరి ఆదాయం అక్కడి స్థానికులు కంటే ఎక్కువగా వుండటం విశేషం. అమెరికన్ ల సగటు తలసరి ఆదాయం 64 వేల డాలర్లు వుంటే, అక్కడి తెలుగు ప్రజల సగటు ఆదాయం 1.29 వేల డాలర్లు కు చేరుకుంది. మరో దశాబ్దకాలంలో ప్రపంచంలోనే అత్యధిక తలసరి ఆదాయం కలిగిన యూదులను మించి పోగలదని అంచనా. ఇదే విధంగా చంద్రబాబు రూపొందించిన విజన్ ఫలితంగా ఎన్నో దేశాలలో తెలుగు ప్రజలు ఉద్యోగాల కోసం వెళ్లి, అక్కడ వేలాదిమంది కి ఉపాధి కల్పించే స్థాయికి ఎదిగారు. దీనికంతటికీ చంద్రబాబు దార్శనికతే కారణం అనటంలో సందేహం లేదు. అదే క్రమంలో భారత దేశంలో నివసిస్తున్న తెలుగు ప్రజానీకాన్ని పైకి తీసుకు రావాలనే చంద్రబాబు యోచన గా వుంది. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు శతజయంతిని పురస్కరించుకొని చంద్రబాబు ఒక బృహత్ సంకల్పంతో ముందుకు సాగుతున్నారు.

# ఉమ్మడి కర్నూలు జిల్లాలో దుమ్మురేపిన యువగళం!

- 14 అసెంబ్లీ నియోజకవర్గాలు, 40రోజులు, 507 కిలోమీటర్లు
- కష్టాల్లో ఉన్న ప్రజలకు భరోసా, కార్యకర్తల్లో మనోధైర్యం నింపిన పాదయాత్ర



నాలుగేళ్ల జగన్మోహన్ రెడ్డి అరాచకపాలనలో తీవ్ర నిరాశ,నిస్పృహలకు లోనైన ప్రజలు, యువతకు భరోసా కల్పిస్తూ 5కోట్లమంది ఆశీస్సులతో ప్రభంజనంలా సాగుతున్న యువనేత నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర ఉమ్మడి కర్నూలు జిల్లాలో జన సునామీని సృష్టించింది. అలుపెరగని అడుగులు పల్లెలు, పట్టణాలు దాటుకుంటూ లక్ష్యం దిశగా ముందుకు సాగాయి. ఉమ్మడి కర్నూలు జిల్లాలో ఏప్రిల్ 13వతేదీన డోన్ అసెంబ్లీ నియోజకవర్గంతో ప్రారంభమైన యువగళం పాదయాత్ర మే 23న ఆళ్లగడ్డలో పూర్తయ్యేవరకు 40రోజులపాటు దుమ్మురేపింది. ఉమ్మడిజిల్లాలోని 14 అసెంబ్లీ నియోజకవర్గాలు 45మండలాలు, 281 గ్రామాల మీదుగా 507 కి.మీ. పొడవున యువగళం పాదయాత్ర కొనసాగింది. పాదయాత్ర దారిలో అన్నివర్గాల ప్రజలను కలుసుకొని, వారి కష్టాలను తెలుసుకుంటూ యువనేత ముందుకు సాగుతున్నారు. ఉమ్మడి కర్నూలు జిల్లాలో 40రోజుల పాదయాత్రలో యువనేతకు వివిధవర్గాలు, ప్రజలనుంచి రాతపూర్వకంగా 868 వినతిపత్రాలు అందాయి. కర్నూలులో మినహా మిగిలిన 13 నియోజకవర్గాల్లో బహిరంగసభల్లో పాల్గొన్న లోకేష్, 25 ముఖాముఖి సమావేశాలు నిర్వహించి ఆయా వర్గాల సమస్యలు తెలుసుకున్నారు. దారిడిపొడవునా జనం యువనేతకు మహిళలు, యువకులు, వృద్ధులు నీరాజనాలు పడుతూ కుటుంబసభ్యుడి ఆదరిస్తూ తాము ఎదుర్కొంటున్న సమస్యలను చెప్పుకుంటున్నారు. అధికార పార్టీ అడుగడుగునా సృష్టించిన ఆటంకాలు, అడ్డంకులను అధిగమిస్తూ జనగళమే యువగళమైన అప్రతిహతంగా సాగుతోన్న యువగళం పాదయాత్ర ఉమ్మడి కర్నూలు జిల్లాలోని తెలుగుదేశం పార్టీ కేడర్ లో నూతనోత్తేజం నింపింది. యువగళం పాదయాత్ర 15-5-2023న 100 రోజులు పూర్తయిన సందర్భంగా శ్రీశైలం నియోజకవర్గం మోతుకూరులో తల్లి భువనేశ్వరితో కలిసి యువనేత లోకేష్ పైలాన్ ను ఆవిష్కరించారు. ఆరోజు యువనేతతో కలిసి తల్లి భువనేశ్వరి, నందమూరి కుటుంబసభ్యులు పాదయాత్రలో పాల్గొనడం యువగళానికే హైలైట్ గా నిలచింది. ఏప్రిల్ 21వతేదీన ఆదోనిలో యువగళం పాదయాత్ర 1000 కి.మీ మైలురాయి చేరుకుంది. రాష్ట్రంలో సాగుతున్న దోపిడీ, అరాచకాలను ప్రజాక్షేత్రంలో ఎండగట్టడంలో యువనేత లోకేష్ విజయం సాధించారు. 45 డిగ్రీల మండుటెండలతోపాటు, అప్పుడప్పుడు కురిసిన అకాలవర్షంలో సైతం యువనేత లోకేష్ పాదయాత్ర కొనసాగించారు. జనవరి 27వతేదీన కుప్పంలో ప్రారంభమైన యువగళం పాదయాత్ర తారకరత్న మరణం, ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్, ఉగాది పండుగ సందర్భంగా మినహా ఎటువంటి విరామం లేకుండా 108రోజులుగా కొనసాగుతోంది. రోజురోజుకు యువగళం పాదయాత్రకు ప్రజలనుంచి వస్తున్న అనూహ్య స్పందన అధికారపార్టీలో ప్రకంపనలు రేపుతోంది.

**స్పెషల్ ఎట్రాక్షన్ గా నిలచిన ప్రత్యేక కార్యక్రమాలు**

ఏప్రిల్ 24వ పంచాయితీరాజ్ దినోత్సవం సందర్భంగా ఆదోని నియోజకవర్గం తుంబళం క్రాస్ వద్ద పల్లెప్రగతి కోసం మీ లోకేష్ పేరుతో నిర్వహించిన కార్యక్రమానికి రాష్ట్రం నలుమూలల నుంచి పార్టీరహితంగా సర్పంచులు తరలివచ్చారు. టిడిపి అధికారంలోకి రాగానే పంచాయితీలకు నిధులు, విధులు కల్పిస్తామని, వాటర్ గ్రిడ్ ఏర్పాటుతో గ్రామాల్లో 24/7 సురక్షితమైన తాగునీరు అందిస్తామని, సర్పంచ్ లకు గౌరవవేతనంతోపాటు గౌరవం పెంచేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. సచివాలయ వ్యవస్థను పంచాయితీలకు అనుసంధానిస్తామని తెలిపారు. మే 7వతేదీన కర్నూలులో ముస్లిం మైనారిటీలతో నిర్వహించిన లోకేష్ తో గుప్తగు కార్యక్రమానికి రాష్ట్రం నలుమూలల నుంచి ముస్లిం సోదరులు తరలివచ్చి వైసిపి ప్రభుత్వం వచ్చాక తాము పడుతున్న కష్టాలు చెప్పుకున్నారు. జగన్ ప్రభుత్వ అసమర్థత వల్లే మైనారిటీలపై దాడులు పెరిగాయని, టిడిపి అధికారంలోకి వచ్చాక ముస్లింలకు రక్షణ కల్పిస్తామని యువనేత భరోసా ఇచ్చారు. కర్నూలులో ఉర్దూ యూనివర్సిటీ ఏర్పాటుచేస్తామని, మైనారిటీల ఆస్తుల పరిరక్షణకు వక్ఫ్ బోర్డుకు జ్యుడీషియల్ అధికారాలు కల్పిస్తామని చెప్పారు.

100 కి.మీ.లకు ఒక అభివృద్ధి కార్యక్రమానికి హామీ పాదయాత్ర చేపట్టే సమయంలో ప్రతి వంద కిలోమీటర్లకు ఒక అభివృద్ధి కార్యక్రమానికి శిలాఫలకాన్ని ఆవిష్కరించి సరికొత్త సాంప్రదాయానికి శ్రీకారం చుట్టారు. తాము అధికారంలోకి వచ్చాక ఆయా అభివృద్ధి కార్యక్రమాలను పూర్తిచేస్తామని యువనేత హామీ ఇచ్చారు. కర్నూలు జిల్లాలో 5 శిలాఫలకాలను లోకేష్ ఆవిష్కరించారు.

**ఉమ్మడి కర్నూలుజిల్లా**

- యువగళం పాదయాత్ర 70వరోజు డోన్ నియోజకవర్గం ప్యాపిలిలో ఈరోజు 900 కి.మీ. మైలురాయి చేరుకుంది. ఈ సందర్భంగా ఆలూరు, పత్తికొండ, డోన్, బనగానపల్లె నియోజకవర్గాల ప్రజలకు తాగు, సాగు నీరందించే గుండాల ప్రాజెక్టు నిర్మాణానికి శిలాఫలకం ఆవిష్కరించారు.
- ఆదోని సిరిగుప్ప క్రాస్ వద్ద 77వరోజు యువగళం పాదయాత్ర చారిత్రాత్మక 1000 కి.మీ. మైలురాయి చేరుకుంది. ఈ సందర్భంగా ఆదోని టౌన్ వార్డ్ 21 ని దత్తత తీసుకోవాలని నిర్ణయించుకున్నారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే 21వ వార్డులో త్రాగునీరు, డ్రైనేజ్, మరుగుదొడ్లు, ఇతర మౌలిక సదుపాయాలు కల్పిస్తామని హామీ ఇస్తూ శిలాఫలకం ఆవిష్కరించారు.
- ఎమ్మిగనూరు నియోజకవర్గం గోనెగుడ్లలో 86వరోజు యువగళం పాదయాత్ర 1100 కి.మీ. మైలురాయికి చేరుకుంది. ఈ సందర్భంగా ఎమ్మిగనూరు నియోజకవర్గంలో 10వేలమందికి ఉపాధి కల్పించే టెక్స్ టైల్ పార్కు ఏర్పాటుచేస్తామని హామీ ఇస్తూ, శిలాఫలకాన్ని ఆవిష్కరించారు.
- జనగళమే యువగళమై మహోజ్వలంగా సాగుతున్న యువగళం పాదయాత్ర 10-5-2023న నందికొట్కూరు నియోజకవర్గం అల్లూరులో 1200 కి.మీ మైలురాయిని చేరుకుంది. ఈ సందర్భంగా హంద్రీనీవా నుంచి మిడుతూరు ఎత్తిపోతల పథకానికి హామీ ఇచ్చి, శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ ఎత్తిపోతల పథకం ద్వారా మిడుతూరు, కలమండలపాడు, మాదిగుండం, పారమంచాల చెరువులకు నీరు చేరుతుంది. తద్వారా 22వేల ఎకరాల్లో సాగునీరు, మిడుతూరు, జూపాడుబంగ్లా మండలాల్లో 60వేలమంది ప్రజలకు సాగునీరు అందుతుంది.
- పాదయాత్ర 1300 కి.మీ. మైలురాయి చేరుకున్న సందర్భంగా 18-5-2023న నంద్యాల యాతం ఫంక్షన్ హాలు వద్ద శిలాఫలకం ఆవిష్కరించారు. నంద్యాల రూరల్ కానాలలో టిడిపి అధికారంలోకి వచ్చాక పసుపు మార్కెట్, కోల్డ్ స్టోరేజి ఏర్పాటుకు హామీ ఇచ్చారు.

**కుంభకోణాల బట్టబయలుతో ఎమ్మెల్యేల ఉక్కిరి బిక్కిరి!**

పాదయాత్ర సందర్భంగా ప్రతి నియోజకవర్గంలో లోకేష్ నిర్వహిస్తున్న బహిరంగసభల్లో ఆయా నియోజకవర్గ ఎమ్మెల్యేలు చేస్తున్న అవినీతిని ఆధారాలతో సహా బట్టబయలు చేయడంతో అధికారపార్టీ నేతలకు ముచ్చెమటలు పట్టాయి. డోన్ నియోజకవర్గంలో మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్, ఆలూరు నియోజకవర్గంలో మరో మంత్రి గుమ్మనూరు జయరాం, ఆదోనిలో సాయిప్రసాద్ రెడ్డి, మంత్రాలయంలో బాలనాగిరెడ్డి, శ్రీశైలం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి వంటి నాయకుల అవినీతిని ప్రజాక్షేత్రంలో తూర్పారబట్టారు. అవినీతి ఎమ్మెల్యేలకు ఆయా నియోజకవర్గాల ప్రజలు పెట్టిన నిక్ నేమ్ లను ఉచ్చరిస్తూ లోకేష్ చేస్తున్న ప్రసంగాలు అందరినీ ఆకట్టుకున్నాయి. లోకేష్ ఆధారాలతో సహా వెల్లడించిన అక్రమాలను తట్టుకోలేని కొందరు ఎమ్మెల్యేలు సమాధానం చెప్పలేక తిట్ల దండకం అందుకుంటే, మరికొందరు వ్యక్తిగత విమర్శలతో ఎదురుదాడికి దిగారు. కర్నూలు ఎమ్మెల్యే హఫీజ్ ఖాన్ అవినీతిని లోకేష్ బట్టబయలు చేయడంతో ఆయన ఏకంగా యువనేత పాదయాత్రలో చొరబడి అడ్డుకునే ప్రయత్నం చేశారు. అయితే అదేరోజు యువనేత లోకేష్ డాక్యుమెంట్లతో సహా హఫీజ్ ఖాన్ చేసిన అక్రమాలను మీడియాకు విడుదల చేశారు.

**ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన సెల్ఫీ చాలెంజ్ లు**

ఉమ్మడి కర్నూలు జిల్లాలో యువనేత పాదయాత్ర సందర్భంగా విసిరిన పలు సెల్ఫీ చాలెంజ్ లు ప్రత్యేక ఆకర్షణగా నిలచాయి. సెల్ఫీ చాలెంజ్ ద్వారా యువనేత లోకేష్ అధికారపార్టీని ఇరకాటంలో పెట్టడమేగాక, టిడిపి ప్రభుత్వ హయాంలో చేసిన అభివృద్ధిని కళ్లకు కడుతూ ప్రజలను ఆలోచింపజేస్తున్నారు. వెలుగోడులో ఈనెల 14వతేదీన తెలుగుగంగ ప్రాజెక్టు వద్ద సెల్ఫీ దిగిన లోకేష్ రాయలసీమ ప్రజలకు సాగునీరు, చెన్నయ్ వాసుకు తాగునీరు అందించాలన్న విశాల దృక్పథంతో మా తాత ఎన్టీఆర్ కట్టిన తెలుగుగంగ ప్రాజెక్టు (వెలుగోడు బ్యాలన్సింగ్ రిజర్వాయర్) ఇది. దీనిద్వారా రాయలసీమలోని 1.75లక్షల ఎకరాలకు సాగునీరు అందడమేగాక చెన్నయ్ వాసుల దాహార్తి తీరుతోంది. అధికారంలోకి వచ్చినప్పటినుంచి దోచుకోవడం, దాచుకోవడమే తప్ప రాయలసీమ ప్రజలకోసం ఒక్క పిల్లకాల్వ అయినా నిర్మించావా జగన్మోహన్ రెడ్డీ అంటూ సవాల్ విసిరారు. అదేవిధంగా మంత్రాలయం నియోజకవర్గంలో పాదయాత్ర సందర్భంగా ఏప్రిల్ 24న గురురాఘవేంద్ర బసలదొడ్డి ఎత్తిపోతల పథకాన్ని పరిశీలించిన యువనేత లోకేష్ ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అసమర్థత, చేతగానితనానికి నిలువెత్తు నిదర్శనంగా నిలుస్తున్నాయి కర్నూలు జిల్లాలో పాడుబడ్డ ఎత్తిపోతల పథకాలు. తుంగభద్ర ఎల్ఎల్ సి ద్వారా సాగునీరు సరిగా అందని 51వేల ఎకరాల ఆయకట్టు రైతులకోసం గురు రాఘవేంద్ర ప్రాజెక్టు పరిధిలో 9 లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలను తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో నిర్మించాం. ఈ పథకాలకు సంబంధించి విద్యుత్, నిర్వహణ బిల్లులు రూ.134 కోట్లను చెల్లించకలేక పాడుబెట్టింది వైసిపి ప్రభుత్వం. ఫలితంగా ప్రాజెక్టు పరిధిలోని వేలాది రైతులు సాగునీరు అందక నానా అవస్థలు పడుతున్నారు. కరెంటు బిల్లులు కట్టలేని చేతగాని దద్దమ్మ జగన్ ప్రాజెక్టులు కడతానంటే ఎలా నమ్మాలని లోకేష్

IVలో

# ఉమ్మడి కర్నూలు జిల్లాలో దుమ్మురేపిన యువగళం!

( III వ పేజి తరువాయి)

**ఉమ్మడి కర్నూలు జిల్లాకు ఇచ్చిన ప్రధాన హామీలు**

● కర్నూలులో హైకోర్టు బెంచి ఏర్పాటుచేస్తాం.

● కర్నూలు జిల్లా పశ్చిమ ప్రాంతంలో వలసలు ఆపాలని ఆర్డీఎస్ కుడి కాలువ ప్రాజెక్టు రూ.1986 కోట్లతో చేపడితే... పనులు ఆపేశారు. టీడీపీ అధికారంలోకి రాగానే ఆర్డీఎస్ కుడికాల్వ పనులు పూర్తిచేస్తాం.

● ఆలూరు, ఆదోని నియోజకవర్గాలకు వేదవతి ప్రాజెక్టు రూ.1,947 కోట్లతో చేపడితే... నిధులు ఇవ్వలేక పనులు ఆపేశారు. టిడిపి అధికారంలోకి వచ్చాక పూర్తిచేస్తాం.

● గుండ్రేవుల రిజర్వాయర్ నిర్మాణం కోసం రూ.2,400 కోట్లు మంజూరు చేసి జీవో ఇస్తే.. జగన్ వచ్చాక ఊసే లేదు. లక్షన్నర ఎకరాలకు సాగునీరు అందించే గుండ్రేవుల రిజర్వాయర్ నిర్మాణం పూర్తిచేస్తాం.

● డోన్, పత్తికొండ నియోజకవర్గాల్లో 68 చెరువులకు హంద్రీనీవా నీళ్లు ఇవ్వాలని రూ.244 కోట్లతో ఎత్తిపోతల పనులు చేపట్టి 70 శాతం పూర్తి చేస్తే.. ఆర్థిక మంత్రి బుగ్గన మిగిలిన 30 శాతం పూర్తి చేయలేదు. టీడిపి అధికారంలోకి రాగానే పూర్తిచేస్తాం.

● హంద్రీనీవా కాలువ విస్తరణ పనులు రూ.1,000 చేపడితే.. జగన్ వచ్చాక ఆపేశారు. టిడిపి అధికారంలోకి రాగానే పూర్తిచేస్తాం.

● తుంగభద్ర ఎల్ఎల్ సి కాల్వల ఆధునీకరణ పనులు పూర్తిచేస్తాం. జగన్ ప్రభుత్వం మూలనబెట్టిన గురురాఘవేంద్ర ప్రాజెక్టు పరిధిలోని ఎత్తిపోతల పథకాలన్నీ తిరిగి వినియోగంలోకి తెస్తాం.

● ఆదోనిలో మిర్చియార్డు, కోల్డ్ స్టోరేజిలు ఏర్పాటు చేస్తాం.

● ఎమ్మిగనూరులో 30వేల మందికి ఉపాధి కల్పించే టెక్స్ పార్కు నిర్మిస్తాం.

● కుందూనదిపై జోలదొరసి, రాజోలు రిజర్వాయర్ల నిర్మాణాన్ని పూర్తిచేస్తాం.

● గాలేరు- నగరి పరిధిలోని అవుకు రెండో టన్నెల్ నిర్మాణాన్ని పూర్తిచేస్తాం.

● మిడుతూరు ఎత్తిపోతల పథకం ద్వారా మిడుతూరు, కలమండలపాడు, మాదిగుండం, పారమంచాల చెరువులకు నీరు చేరుతుంది. తద్వారా 22వేల ఎకరాల్లో సాగునీరు, మిడుతూరు, జూపాడుబంగ్లా మండలాల్లో 60వేలమంది ప్రజలకు సాగునీరు అందుతుంది. అధికారంలోకి వచ్చాక నిర్మిస్తాం.

నియోజకవర్గాల వారీగా గుర్తించిన సమస్యలు, ఇచ్చిన హామీలు:

**1). డోన్ అసెంబ్లీ నియోజకవర్గం**

● నల్లమేకలపల్లి  చెరువుకుంట శిథిలావస్థకు చేరుకుంది.

● మామిడి బోర్డు, స్టోరేజ్ గోడౌన్ ఏర్పాటు చేయాలి.

● హనుమంతురాయునిపల్లిలో చెరువు ఏర్పాటు చేయాలి.

● ఉద్యాన రైతులకు సబ్సిడీపై ప్యాక్ హౌస్ లు నిర్మించాలి.

● విఆర్ఎలకు కనీస వేతనంగా రూ.26వేలు ఇవ్వాలి. నామినీలుగా పనిచేస్తున్న వారిని విఆర్ఎలుగా నియమించాలి.

డోన్ నియోజకవర్గానికి హామీలు:

● టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే డోన్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తాం.

● అధికారంలోకి వచ్చిన వెంటనే హంద్రీనీవా జలాలు తీసుకొచ్చి, ఇక్కడ చెరువులు నింపుతాం.

నియోజకవర్గంలో సాగు, తాగునీటి సమస్యను పరిష్కరిస్తాం.

● డోన్ నియోజకవర్గంలో మామిడి, అరటి రైతుల కష్టాలు నాకు తెలుసు. సబ్సిడీ తో డ్రిప్, ప్యాక్ హౌస్ కోసం గతంలో ఇచ్చినట్టు 2 లక్షల ఆర్థిక సాయం అందిస్తాం.

● మైనింగ్, కలర్ స్టోన్ పాలిష్ ఫ్యాక్టరీల యజమానులు పడుతున్న ఇబ్బందులు నాకు తెలుసు. అధికారంలోకి వచ్చిన వెంటనే అన్ని పన్నులు తగ్గించి ఎక్కువ మందికి ఉపాధి అవకాశాలు వచ్చేలా చేస్తాం.

● ప్యాపిలి మండలంలో 4 లైన్ రోడ్డు పనులు మొదలు పెట్టి ఆపేసారు ఆ పనులు మేము పూర్తి చేస్తాం.

● డోన్ లో పాలిటెక్నిక్ కళాశాల, ప్యాపిలి లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటుపై సానుకూల నిర్ణయం



తీసుకుంటాం.

● నియోజకవర్గానికి పరిశ్రమలు తీసుకొచ్చి, పెద్ద ఎత్తున ఉపాధి కల్పిస్తాం.

**2).పత్తికొండ అసెంబ్లీ నియోజకవర్గం**

● శభాష్ పురంలో ఓవర్ హెడ్ ట్యాంక్, పైప్ లైన్, కుళాయిలు లేకపోవడంతో కిలోమీటరు దూరంలో ఉన్న పొలాల బోర్ల వద్దకువెళ్లి తాగునీరు తెచ్చుకోవాల్సి వస్తోంది.

● రాంపల్లిలో వాటర్ ట్యాంకు పాడైపోయి శిథిలావస్థకు చేరుకున్నా ఎవరూ పట్టించుకోవడం లేదు.

● పెండేకల్ ఆర్.ఎస్.గ్రామం హైస్కూల్ బాలికలకు వసతిగృహం ఏర్పాటు చేయాలి.

● పత్తికొండలో స్పోర్ట్స్ అకాడమీ ఏర్పాటు చేయాలి.

● వేదవతి ప్రాజెక్టు సామర్థ్యాన్ని 8 టీఎంసీలకే ఉంచాలి.

● నగరడోన ప్రాజెక్టును త్వరగా పూర్తి చేయాలి.

● నకిలీ విత్తనాలతో రైతులు దారుణంగా నష్టపోయారు..విత్తనాలు సరఫరా చేసిన వాలిపై చర్యలు తీసుకోవాలి.

● హంద్రీనీవా కాలువ నుంచి కృష్ణా జలాలు ఇవ్వాలని రూ.253 కోట్లతో 68 చెరువులు లిఫ్ట్ స్కీమ్ కు శ్రీకారం చుట్టి 65 శాతం పనులు పూర్తయ్యాయి. కానీ 35 శాతం పనులు నిలిచిపోయాయి.

● హంద్రీనీవా ప్రాజెక్టు పందికోన (పత్తికొండ) రిజర్వాయర్ కుడి, ఎడమ కాలువల కింద పత్తికొండ, ఆలూరు నియోజకవర్గాల్లో 80 వేల ఎకరాలకు సాగునీరు ఇవ్వాలి. ప్రస్తుతం 15-20 వేల ఎకరాలకు కూడా ఇవ్వడం లేదు. పెండింగ్ పనులు పూర్తి చేస్తే.. 80 వేల ఎకరాలకు సాగునీరు, పలు గ్రామాలకు తాగునీరు ఇవ్వొచ్చు.

● పత్తికొండ పట్టణం సహా 85 శాతం గ్రామాల్లో తీవ్ర తాగునీటి సమస్య ఉంది. టౌన్ పెరుగుతుండడంతో సమస్య తీవ్రం అవుతుంది.

పత్తికొండ నియోజకవర్గానికి హామీలు:

● పత్తికొండ, డోన్ నియోజకవర్గాల్లో కరువు పల్లెలకు తాగు, సాగునీరు అందించాలని టీడీపీ ప్రభుత్వంలో నాటి సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం కేఈ కృష్ణమూర్తిలు 68 చెరువులకు హంద్రీనీవా కాలువ నుంచి కృష్ణా జలాలు ఇవ్వాలని  రూ.253 కోట్లతో 68 చెరువులు లిఫ్ట్ స్కీమ్ కు శ్రీకారం చుట్టారు. అప్పట్లోనే 65 శాతం పనులు పూర్తి చేశారు. టీడీపీ అధికారంలోకి వచ్చాక పూర్తిచేస్తాం.

● హంద్రీనీవా ప్రాజెక్టు పందికోన (పత్తికొండ) రిజర్వాయర్ కుడి, ఎడమ కాలువల కింద పత్తికొండ, ఆలూరు నియోజకవర్గాల్లో 80 వేల ఎకరాలకు సాగునీరు ఇవ్వాలి. ప్రస్తుతం 15-20 వేల ఎకరాలకు కూడా ఇవ్వడం లేదు. పెండింగ్ పనులు పూర్తి చేస్తే. 80 వేల ఎకరాలకు సాగునీరు, పలు గ్రామాలకు తాగునీరు ఇవ్వవచ్చు..మేము పూర్తి చేస్తాం.

● వర్షాకాలంలో ఖరీఫ్ పంటలు అయిపోగానే ఊళ్లకు ఊళ్లు బెంగళూరు, హైదరాబాదు, గుంటూరు ప్రాంతాలకు వలసలు వెళ్తున్నారు. వలసల నివారణకు ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేసి స్థానికంగా ఉపాధి దొరికేలా చర్యలు తీసుకుంటాం.

● నియోజకవర్గంలో తాగునీటి సమస్య అధికంగా ఉంది. వాటర్ గ్రిడ్ ఏర్పాటుద్వారా తాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తాం.

**3).ఆలూరు అసెంబ్లీ నియోజకవర్గం**

● దేవనకొండలో ఎస్సీ, బీసీ హాస్టళ్లులేక విద్యార్థులు చదువుకు దూరమవుతున్నారు. ఎస్సీ బాలికలకు హాస్టల్ ఏర్పాటుచేయాలి.

● దేవనకొండలో మోడల్ స్కూలు ఏర్పాటుచేయాలి.

● డిఎస్ టి హాస్టల్ ను పునరుద్ధరించి చదువుకునే అవకాశం కల్పన

● వెంగలాయదొడ్డి చెరువు నింపడానికి లిఫ్ట్ ఇరిగేషన్ ఏర్పాటు చేయాలి.

● కారుమంచి గ్రామంలో సుమారు 200 ఇళ్లకు నీటి కుళాయిలులేక ఇబ్బందులు

● కైరుప్పల గ్రామంలో వెంగలాయ దొడ్డి  చెరువు ఉంది. ఈ చెరువు కింద ప్రత్యక్షంగా నాలుగు గ్రామాలు, పరోక్షంగా మూడు గ్రామాల్లో వ్యవసాయం సాగవుతోంది. వెంగలాయదొడ్డి చెరువు నిండకపోవడం వల్ల పొలాలు బీడు భూములుగా మారుతున్నాయి.

● నకిలీ విత్తనాల బెడద ఎక్కువగా ఉంది.

ఆలూరు నియోజకవర్గానికి ఇచ్చిన హామీలు:

● వేదవతి  ఎత్తిపోతల పథకం ద్వారా ఆలూరు, ఆదోని నియోజకవర్గాల్లో 80 వేల ఎకరాలకు సాగునీరు, 196 గ్రామాలకు తాగునీరు ఇవ్వాలని గత టీడీపీ ప్రభుత్వంలో ఆనాటి సీఎం చంద్రబాబు రూ.1,942.38 కోట్లు మంజూరు చేసి పనులు మొదలు పెట్టారు. జగన్ వచ్చిన తరువాత ఆ ప్రాజెక్టును అటక ఎక్కించారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ ప్రాజెక్టును యుద్ధప్రాతిపదికన పూర్తిచేస్తాం.

● టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతిఇంటికి నీటి కుళాయి ద్వారా సురక్షిత తాగు నీరు అందిస్తాం.

● రోడ్లు అయితే ఘోరంగా ఉన్నాయి. కొత్త రోడ్లు మేము వేస్తాం.

● టమాటో, ఉల్లి, పత్తి, మిరప, బెంగాల్ గ్రామ్ రైతుల కష్టాలు నాకు తెలుసు. పెట్టుబడి ఖర్చు తగ్గించి, గిట్టుబాటు ధర కల్పిస్తాం.

● వైసిపి ప్రభుత్వం ఆపేసిన పత్తికొండ రిజర్వాయర్, నగరడోన రిజర్వాయర్ లను పూర్తిచేస్తాం.

● ఆలూరులో ప్రభుత్వ డిగ్రీ, ఐటీఐ కాలేజ్, ప్రభుత్వ ఆసుపత్రులకు సొంత భవనాలు లేవు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే సొంత భవనాలు ఏర్పాటు చేస్తాం.

● టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే ఇక్కడ పరిశ్రమలు ఏర్పాటు చేస్తాం వలసలు ఆపుతాం.

**4).ఆదోని అసెంబ్లీ నియోజకవర్గం**

● పులికనుమ ప్రాజెక్టును 5 టిఎంసిల సామర్థ్యానికి పెంచాలి.

● ఆదోని టౌన్ లో ట్రాఫిక్ సమస్య ఎక్కువగా ఉంది రోడ్లు వెడల్పు చేసి టౌన్ ని అభివృద్ధి చేయాలి

● టౌన్ లో ఉన్న అన్ని వార్డుల్లో సమస్యలు ఉన్నాయి, రోడ్లు, తాగునీటి సమస్య, డ్రైనేజ్ వ్యవస్థ బాలేదు.

● టిడిపి హయాంలో ఆదోనికి  ప్రభుత్వ డిగ్రీ కాలేజ్, పాలిటెక్నిక్ కాలేజ్, మైనారిటీ ఐ.టి.ఐ, మైనారిటీ బాలికల రెసిడెన్షియల్ హైస్కూల్, ఇంటర్ ఉర్దూ కాలేజ్, సద్భావన భవన్ నిర్మాణాలను టిడిపి హయాంలో ప్రారంభించి 90 శాతం పనులు పూర్తి చేసాం. ఈ చేతగాని వైసిపి ప్రభుత్వం మిగిలిన 10 శాతం పనులు పూర్తిచెయ్యలేదు.

● జిన్నింగ్ మిల్లులు, ఆయిల్ మిల్స్ మూతపడ్డాయి. కార్మికులు అంతా ఇతర ప్రాంతాలకు వలస వెళ్లారు.

● 8 వేల టిడ్కో ఇళ్లు మంజూరుకాగా 6,307 ఇళ్ల నిర్మాణం 90 శాతం పూర్తైనా లబ్ధదారులకు ఇవ్వలేదు.

Vలో

చైతన్యరథం

# ఉమ్మడి కర్నూలు జిల్లాలో దుమ్మురేపిన యువగళం!

(IV వ పేజి తరువాయి)

**ఆదోని నియోజకవర్గానికి ఇచ్చిన హామీలు**

● వాటర్ గ్రిడ్ ద్వారా ఇంటింటికీ 24 గంటల పాటు ఉచితంగా తాగునీరు.

● అధికారంలోకి వచ్చిన వెంటనే ఆదోనిలో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేస్తాం.

● ఆదోని బైపాస్ నిర్మాణం పూర్తి చేస్తాం.

● టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే యుద్ధప్రాతిపదికన ఆదోని టౌన్ ని అభివృద్ధి చేస్తాం. మోడల్ టౌన్ గా ఆదోని ని మారుస్తాం.

● పాలిటెక్నిక్ కాలేజీ, మైనారిటీ ఐ.టి.ఐ. మైనారిటీ బాలికల రెసిడెన్షియల్ హైస్కూల్, ఇంటర్ ఉర్దూ కాలేజీ, సద్భావన భవన్ నిర్మాణాలను పూర్తి చేస్తాం.

● ఆదోనికి పెద్ద ఎత్తున పరిశ్రమలు తీసుకొచ్చి ఇక్కడే ఉపాధి అవకాశాలు కల్పిస్తాం.

● ఆదోనిలో మిర్చి యార్డ్ ఏర్పాటు చెయ్యడంతో పాటు గిట్టుబాటు ధర వచ్చేలా చర్యలు తీసుకుంటాం.

● ఇక్కడ ఉన్న ఇఎస్ఐ ఆసుపత్రి భవనం శిథిలావస్థకు చేరుకుంది. కొత్త భవనం నిర్మాణం కోసం చర్యలు తీసుకుంటాం.

● ఎల్ఎల్సి ని ఆధునీకరించి 24 టిఎంసి నీళ్లు తీసుకొచ్చేందుకు ప్రయత్నం చేస్తాం.

● వేదవతి ప్రాజెక్ట్ పూర్తి చేసి సాగునీరు అందిస్తాం.

● నిబంధనలకు లోబడి ఏర్పాటుచేసుకునే ఫ్లెక్సీ ప్రింటింగ్ యూనిట్లకు సహకారం అందిస్తాం. టీడీపి అధికారంలోకి వచ్చాక ఫ్లెక్సీలను నిషేధిస్తూ జగన్ ప్రభుత్వం జారీచేసిన జీఓలను రద్దుచేస్తాం.

● మోటారు సైకిల్ మెకానిక్ లు షెడ్లు ఏర్పాటుచేసుకునేందుకు సబ్సిడీ రుణాలు అందజేస్తాం.

**5).మంత్రాలయం అసెంబ్లీ నియోజకవర్గం**

● గురురాఘవేంద్ర ప్రాజెక్టు పరిధిలోని 9 లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులకు సంబంధించి విద్యుత్ బిల్లులు, నిర్వహణ లేకపోవడంతో తుంగభద్ర నుండి నీటి సరఫరా నిలిచిపోయింది.

● పనులు ఎక్కువగా లేకపోవడం వల్ల గుంటూరు, ఇతర రాష్ట్రాలకు వలసలు ఎక్కువయ్యాయి.

● అన్ని గ్రామాల్లో తాగునీటి సమస్య అధికంగా ఉంది.

● మిర్చి రైతులు ఎక్కువగా నష్టపోతున్నారు.

మంత్రాలయానికి ఇచ్చిన హామీలు:

● మంత్రాలయం, ఎమ్మిగనూరు, కోడుమూరు నియోజకవర్గాల్లో 40 వేల ఎకరాలకు సాగునీరు అందించాలని టీడీపీ ప్రభుత్వంలో రూ.1,986 కోట్లు మంజూరు చేసి ఆర్డీఎస్ కుడి కాలువ పనులు చేపట్టాం. వైసీపీ ప్రభుత్వం వచ్చాక పనులు ఆపేశారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే ఆ పనులు పూర్తి చేస్తాం.

● కోసిగి లో సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ ఏర్పాటు చేస్తాం.

● టీడీపీ ప్రభుత్వంలో రూ.3కోట్లు మంజూరు చేస్తే... వైసీపీ ప్రభుత్వం వచ్చాక నిధులు ఆపేసింది. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే ఇండోర్ స్టేడియం పనులు పూర్తి చేస్తాం.

● కోసిగి లో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేస్తాం.

● గురురాఘవేంద్ర ప్రాజెక్టు ఎత్తిపోతల పథకాల నిర్వహణకు రూ.15 కోట్లు ఇవ్వకపోవడంతో ఒక్క టీఎంసీల కూడా లిఫ్ట్ చేయలేదు. ఒక్క ఎకరాకు నీళ్లు ఇవ్వలేదు. ఆ పనులు పూర్తి చేసి సాగునీరు అందిస్తాం.

● మంత్రాలయం మండలం సూగూరు, వగరూరు, బూదూరు, తిమ్మాపురం, చెట్నహల్లె, కలుదేవకుంట, చిలకలడోన గ్రామాలకు తుంగభద్ర నది నుంచి తాగునీరు అందించేందుకు టీడీపీ ప్రభుత్వంలో రూ.11 కోట్లతో పనులు మొదలు అయ్యింది. వైసీపీ ప్రభుత్వం వచ్చాక నాలుగేళ్లు పట్టించుకోలేదు. ఆ పనులు పూర్తి చేసి తాగునీరు అందిస్తాం.

● అధికారంలోకి రాగానే ఫ్లడ్ వాల్ నిర్మాణం చేపడతాం.

● కోసిగి లో ఇంజనీరింగ్, డిగ్రీ కాలేజ ఏర్పాటు చేస్తాం

**6). ఎమ్మిగనూరు అసెంబ్లీ నియోజకవర్గం**

● టెక్స్ టైల్ పార్క్ ను ప్రభుత్వం నిలిపేసింది.

● టిడ్కో ఇళ్లను లబ్ధిదారులకు ఇవ్వడం లేదు.

● చేనేత క్లస్టర్ ఏర్పాటు చేయాలి.

ఎమ్మిగనూరు నియోజకర్గానికి హామీలు

● టిడిపి హయాంలో ఎమ్మిగనూరు టౌన్ లో 3వేల టిడ్కో ఇళ్లు నిర్మించాం. అధికారంలోకి వచ్చిన వెంటనే మిగిలిన





పనులు పూర్తి చేసి పేదలకు ఇళ్లు కేటాయిస్తాం.

● టిడిపి హయాంలో బనవాసి దగ్గర టెక్స్ టైల్ పార్క్ ఏర్పాటు చేయడానికి 96 ఎకరాలు కేటాయించాం. వైసిపి ప్రభుత్వం ఆపేసింది.. అధికారంలోకి వచ్చిన వెంటనే టెక్స్ టైల్ పార్క్ ఏర్పాటు చేస్తాం.

● అధికారంలోకి వచ్చిన వెంటనే చేనేత క్లస్టర్ ఏర్పాటు చేస్తాం.

● చేనేతలకు యార్న్,కలర్, కెమికల్స్ సబ్సిడీలను పునరుద్ధరిస్తాం.

● టిడిపి హయాంలో ఎమ్మిగనూరు టౌన్ లో తాగునీటి సమస్య శాశ్వత పరిష్కారం కోసం గుడికల్ గ్రామంలో 95 ఎకరాల్లో ఎస్ఎస్ ట్యాంక్ నిర్మాణ పనులు ప్రారంభించాం. ఆ పనులు ఆపేయడమే కాకుండా ఆ భూముల్ని కబ్జా చేసి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నాడు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే ఆ భూములు స్వాధీనం చేసుకొని ఎస్ఎస్ ట్యాంక్ నిర్మాణం చేసి ఎమ్మిగనూరు తాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తాం.

● ఎమ్మిగనూరు టౌన్ లో వాల్మీకి భవనం నిర్మాణం చేస్తాం.

● టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే అంబేద్కర్ భవన్ నిర్మాణం చేస్తాం.

● జామియా మసీదు నిర్మాణం చేపడతాం.

● వాటర్ గ్రిడ్ పథకం పూర్తి చేసి ప్రతి ఇంటికి కుళాయి ద్వారా నీరు అందిస్తాం.

● ఎమ్మిగనూరు నియోజకవర్గంలో అవసరమైన మిర్చి, టమోటా రైతుల కోసం అవసరమైన చోట కోల్డ్ స్టోరేజ్ లు, ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేస్తాం.

**7). కోడుమూరు అసెంబ్లీ నియోజకర్గం**

● కోడుమూరు, గోరంట్ల నుంచి కొత్తపల్లి గ్రామాలు కలుపుతూ హంద్రీ నదిపై వంతెన నిర్మాణం లేకపోవడం వల్ల రాకపోకలకు ఇబ్బందులు.

● కోడుమూరు మండలం గోరంట్ల - కొత్తపల్లి మధ్య హంద్రీ నదిపై వంతెన నిర్మాణం చేస్తే కోడుమూరు, కృష్ణగిరి మండలాల్లో 35 గ్రామాలకు రవాణాకు ఇబ్బంది పడుతున్నారు.

● గుండ్రేవుల జలాశయం నిర్మాణం పూర్తి కాలేదు..ఇది పూర్తైతే లక్షన్నర ఎకరాలకు సాగునీరు అందించవచ్చు.

● ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ , పాలిటెక్నికల్, ఐటిఐ కాలేజ్ లేవు.

● గూడూరు నగర పంచాయితీలో 200 పడకల ప్రభుత్వ ఆసుపత్రి లేక రోగులు ఇబ్బందులు.

● గాజులదిన్నె జలాశయం నుంచి ప్రత్యేక పైపులైన్ తాగునీరు ఇవ్వాలన్నది ప్రజల కోరిక

● రూ.70 కోట్లతో వాటర్ గ్రిడ్ పథకానికి టీడీపీ రూపకల్పన చేస్తే ప్రస్తుతం దాన్ని గాలికొదిలేశారు.

కోడుమూరు నియోజకవర్గానికి హామీలు

● కోడుమూరు - గూడూరు పట్టణాలను కలుపుతూ వయా చనుగొండ్ల మీదుగా 10 కి. మీలు ప్రధాన రోడ్డు అధ్వానంగా మారింది. నియోజకవర్గంలో మెజార్టీ గ్రామాల రోడ్లు పరిస్థితి ఇలాగే ఉంది. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే రోడ్లు వేస్తాం.

● కోడుమూరు మండలం గోరంట్ల - కొత్తపల్లి మధ్య హంద్రీ నదిపై వంతెన నిర్మాణం చేస్తే కోడుమూరు, కృష్ణగిరి మండలాల్లో 35 గ్రామాలకు రవాణాకు సాగుతుంది.. శంకుస్థాపన చేసి వదిలేశారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే వంతెన నిర్మాణం చేపడతాం.

● గురురాఘవేంద్ర ప్రాజెక్టులో భాగంగా కృష్ణదొడ్డి, సంగాల, కంబదహాల్, చింతమాన్ పల్లె, రేమట ఎత్తిపోతల పథకాలకు జగన్ నిర్వాహణ నిధులు కూడా ఇవ్వలేదు. రైతులే చందాలు వేసుకొని మరమ్మతులు చేసుకోవాల్సిన పరిస్థితి. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే అన్ని ప్రాజెక్టుల మరమత్తులు పూర్తి చేస్తాం.

● కర్నూలు నుంచి సుంకేసుల వయా మునగాలపాడు రోడ్డు ఆధునీకరణకు టీడీపీ ప్రభుత్వం రూ.25 కోట్లతో పనులు ప్రారంభిస్తే వైసీపీ ప్రభుత్వం వచ్చాక పనులు ఆపేసింది. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే ఆ పనులు పూర్తిచేస్తాం.

**8). పాణ్యం అసెంబ్లీ నియోజకవర్గం**

● ఓర్వకల్లు మండలంలో మల్లికార్జున రిజర్వాయిర్ టీడీపీ ప్రభుత్వంలోనే మంజూరు చేసాం. నాలుగేళ్లుగా సర్వే పేరుతో కాలయాపన చేస్తున్నారు.

● వెలగమాను ఫీడర్ ఛానల్ నిర్మిస్తానని ఎన్నికల ముందు ఎమ్మెల్యే హామీ ఇచ్చి గాలికొదిలేశారు.

● నెరవాడ నుంచి కర్నూలు వెళ్లాలంటే ఇబ్బందిగా ఉంది. చిన్న వర్షానికే వక్కెరవాగు పొంగి రాకపోకలు నిలిచిపోతున్నాయి. ఉపాధికోసం వాగుదాటే క్రమంలో కొందరు ప్రాణాలు కోల్పోతున్నారు.

పాణ్యం అసెంబ్లి నియోజకవర్గానికి హామీలు

● పాణ్యం నియోజకవర్గం పిన్నాపురం వద్ద భారీ పంప్డ్ స్టోరేజ్ పవర్ ప్లాంట్ తీసుకొచ్చాం. ఇది పూర్తి అయితే 3వేల మందికి ఉద్యోగాలు వస్తాయి...దాన్ని పూర్తి చేయలేదు. టిడిపి వచ్చాక పూర్తిచేస్తాం.

● ఓర్వకల్లు మండలంలో మల్లికార్జున రిజర్వాయిర్ టీడీపీ ప్రభుత్వంలోనే మంజూరు చేసాం. నాలుగేళ్లుగా సర్వే పేరుతో కాలయాపన చేస్తున్నారు..మేమొచ్చాక పూర్తి చేస్తాం.

● టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే వెలగమాను ఫీడర్ ఛానల్ పూర్తి చేసి 14 వేల ఎకరాలకు సాగునీరు అందిస్తాం.

● టిడిపి అధికారంలోకి వచ్చాక జాడికంబడి వృత్తిదారులకు రాయితీపై లోన్లు, పరికరాలు అందజేస్తాం. సల్కాపురంలో శిథిలావస్థకు చేరిన షెడ్డుకు మరమ్మతులు చేయిస్తాం.

● అధికారంలోకి వచ్చాక వక్కెరవాడగుపై పటిష్టమైన బ్రిడ్జిని నిర్మించి నెరవాడ గ్రామస్తుల సమస్య పరిష్కరిస్తాం. నెరవాడ నుంచి కర్నూలు వెళ్లే రహదారిని నిర్మించి, రాకపోకల సమస్య పరిష్కరిస్తాం.

VIలో

# ఉమ్మడి కర్నూలు జిల్లాలో దుమ్మురేపిన యువగళం!

( V వ పేజీ తరువాయి)

9). కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గం

● కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేయాలి.

● బుధవారపు పేటలో గత 40సంవత్సరాలుగా జయశ్రీ పెట్రోలు బంకు వెనుకవైపు దాదాపు 86 కుటుంబాలు ఇళ్లు కట్టుకొని ఉన్న వాళ్లకు పట్టాలు లేక ఇబ్బంది పడుతున్నారు.

● 13వార్డులో ఉండే నీలిషికారి తెగవారిని ఎస్టీ జాబితాలో చేర్చాలి.

● వీరశైవ లింగాయత్ ల ఓబిసిల్లో చేర్చేలా కేంద్రంపై ఒత్తిడి తేవాలి. వీరశైవులకు అర్చకత్వం, పాలకమండళ్లలో సముచిత స్థానం కల్పించాలి.

● 50వ డివిజన్ లో 1,200 మందికి గత ప్రభుత్వంలో టిడ్కో ఇళ్లకోసం రూ.లక్ష చొప్పున చెల్లించినా...ఇంతవరకు ఇళ్లను పూర్తిచేసి ఇవ్వలేదు.

కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గానికి హామీలు

● నగరంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం ప్రతిపాదనకే పరిమితం అయ్యింది. టిడిపి అధికారంలోకి వచ్చిన తరువాత కర్నూలు నగరంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం చేపడతాం.

● తుంగభద్ర, హంద్రీ నదులకు వరద వస్తే పలు కాలనీలు ముంపుకు గురౌతున్నాయి. ఫ్లడ్ వాల్ నిర్మించాలన ప్రజలు డిమాండ్ ఉంది. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే నిర్మాణం చేపడతాం.

● కర్నూలు నగర జనాభా 7 లక్షలకు చేరింది. ఏటేటా జనాభా, నగరం విస్తరిస్తుంది. తాగునీటి సమస్యతో శివారు కాలనీ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. గాజులదిన్నె జలాశయం నుంచి పైపులైన్ ఏర్పాటు చేసి సమస్య శాశ్వతంగా పరిష్కరిస్తాం.

● నగరం ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి లింగ్ రోడ్డు నిర్మాణం చేస్తాం.

● రూ. 11 కోట్లతో జోహరపురం హంద్రీ బ్రిడ్జ్ నిర్మాణం. ఆనంద్ థియేటర్ దగ్గర ఉన్న రోడ్డు %ం% బ్రిడ్జ్ నిర్మాణం చేపడతాం.

10). నందికొట్కూరు అసెంబ్లీ నియోజకర్గం

● తంగడంచ గ్రామం వద్ద 1,800 ఎకరాల్లో మెగా సీడ్ పార్క్ ఏర్పాటు చేసి.. 30 వేల మందికి ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించాలి అని రూ.100 కోట్లు బడ్జెట్ కేటాయించి టిడిపి ప్రభుత్వంలో పనులు మొదలు పెడితే... జగన్ వచ్చాక సీడ్ పార్క్ రద్దు చేశారు

● జైన్ ఇరిగేషన్ ప్రాజెక్టుకు తంగడంచ దగ్గర భూములు కేటాయించి టిడిపి ప్రభుత్వంలో పనులు మొదలు పెడితే... జగన్ వచ్చాక పనులు ఆగిపోయాయి.

● టిడిపి హయాంలో రూ.1,030 కోట్లతో హంద్రీనీవా కాలువ విస్తరణ పనులు చేపట్టి.. రూ.280 కోట్లు ఖర్చు చేశారు. వైసీపీ వచ్చాక పనులు ఆపేశారు.

● అలగనూరు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నుండి నందికొట్కూరు మునిసిపాలిటీకి త్రాగునీటి పథకం కోసం పైప్ లైన్ ఏర్పాటుకు టిడిపి హయాంలో రూ.110 కోట్లు కేటాయించాం. ఆ పనులు వైసిపి ప్రభుత్వం ఆపేసింది. వైసీపీ ప్రభుత్వం వచ్చి నాలుగేళ్లు అయినా అలగనూరు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ మరమ్మతులు చేపట్టలేదు.

నందికొట్కూరు నియోజకవర్గానికి హామీలు:

● టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే మిడ్తూరు లిఫ్ట్ ఇరిగేషన్ పూర్తి చేస్తాం.

● పెండింగ్ ప్రాజెక్టులు అన్ని పూర్తి చేసి ప్రతి ఇంటికి కుళాయి ద్వారా తాగునీరు అందిస్తాం. నియోజకవర్గంలో తాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తాం.

● శ్రీశైలం ప్రాజెక్టు ముంపు బాధితులు జీవో నంబరు - 98 మేరకు ఇంకా 674 మంది ఉద్యోగాల కోసం ఆందోళన చేస్తున్నారు. టిడిపి అధికారంలోకి వచ్చిన తరువాత మీకు న్యాయం చేస్తాం.

● నందికొట్కూరు పట్టణంలో కేజీ రోడ్డు విస్తరణలో ఇళ్లు, భవనాలు, దుకాణాలు కోల్పోయే బాధితులకు నష్టపరిహారం అందిస్తాం.

● మొక్కజొన్న రైతుల్ని ఆదుకుంటాం. అవసరమైన కొనుగోలు కేంద్రాలు, గౌడౌన్స్ ఏర్పాటు చేసి గిట్టుబాటు ధర కల్పిస్తాం.

● నియోజకవర్గంలో 1400 ఎకరాల ఏపిఐఐసి భూమి ఉంది. ఇక్కడ పరిశ్రమలు ఏర్పాటు చేసి స్థానికంగా ఉద్యోగాలు కల్పిస్తాం.



11). నంద్యాల అసెంబ్లీ నియోజకవర్గం

● అండర్ గ్రౌండ్ డ్రైనేజ్, రోడ్లు సరిగ్గా లేక నగర వాసులు ఇబ్బందిపడుతున్నారు.

● టిడిపి హయాంలో 10 వేల టిడ్కో ఇళ్లు నిర్మిస్తే వాటిని ప్రజలకు ఇవ్వలేదు.

● రోడ్లు విస్తరణ, ట్రాఫిక్ సమస్య తీవ్రంగా ఉంది.

● నంద్యాల టౌన్ ప్రజల తాగునీటి సమస్య శాశ్వత పరిష్కారానికి వెలుగోడు జలాశయం నుంచి తాగునీటి సరఫరా కోసం పైపులైను పనులు మొదలు పెట్టాం. 80 శాతం పనులు పూర్తి చేసాం. మిగిలిన 20 శాతం పనులు పూర్తిచేయలేక వైసిపి ప్రభుత్వం చేతులెత్తేసింది.

● నంద్యాల జిల్లా ప్రభుత్వం ఆస్పత్రిలో వైద్యులు, మందుల కోరత ఉంది..

● నంద్యాల నుంచి భీమవరం వెళ్లాలంటే మద్దిలేరు వాగు దాటాలి. టీడీపీ ప్రభుత్వంలో వంతెన నిర్మాణం కోసం టెండర్లు కూడా పిలిచాం. కానీ కమీషన్ల కక్కుర్తితో పనులు ఆపేసారు.

● నంద్యాల పట్టణం డ్రైనేజీని కుందూనదిలో కలపకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలి.

● కుందూనదిపై దొరాశి, రాజోలిబండ ప్రాజెక్టులను పూర్తిచేసి రైతులను ఆదుకోవాలి.

● నంద్యాల పట్టణం డ్రైనేజీని కుందూనదిలో కలపకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలి.

● ఎస్పీవై రెడ్డి ఆగ్రోస్, ఇతర పరిశ్రమల కలుషిత వ్యర్థాలను నదిలో కలుస్తున్నాయి.

● గోస్పాడ గ్రామంలో 2015లో రూ.5.20కోట్లతో ఎత్తిపోతల పథకాన్ని నిర్మించారు. ఈ పథకం గత రెండేళ్లుగా నిరుపయోగంగా ఉంది. ఎత్తిపోతల పథకం కింద 600ఎకరాల పొలం సాగుబడిలో ఉంది. కానీ నేడు ఈ భూములు బీడుగా మారాయి.

నంద్యాల అసెంబ్లీ నియోజకవర్గానికి ఇచ్చిన హామీలు:

● నంద్యాలలో మెయిన్ సెంటర్లలో నిత్యం వందల మందికి కడుపు నింపిన అన్న క్యాంటీన్ ను తిరిగి ప్రారంభిస్తాం.

● విజయ డైరీలో జరుగుతున్న అక్రమాలు, అవినీతి, కార్మికుల తొలగింపుపై అధికారంలోకి వచ్చిన తరువాత విచారణ చేసి కఠిన చర్యలు తీసుకుంటాం.

● టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే నంద్యాల టౌన్ లో ఉన్న సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక ప్రణాళిక అమలు చేస్తాం. నంద్యాల ను మోడల్ టౌన్ గా అభివృద్ధి చేస్తాం.

● విజయ డైరీ భూములు అమూల్ కి అప్పజెప్పి రైతులకు తీరని అన్యాయం చెయ్యాలని చూస్తున్నారు. రైతులకు అండగా టిడిపి ఉంటుంది. విజయ డైరీ భూములు కాపాడతాం.

● నంద్యాల జిల్లా ఏర్పడిన తరువాత చాబోలు, అయ్యలూరు, కొండాపురం, సాంబవరం గ్రామాల్లో 3,500 ఎకరాలను ఇండస్ట్రియల్ జోన్ గా ప్రకటించారు. రైతుల భూములు ఇండస్ట్రియల్ జోన్ లో ఉన్నాయి.. ఎమ్మెల్యే కుటుంబం భూములు మాత్రం గ్రీన్ జోన్ లో ఉంటాయి. అక్కడ మార్కెట్ ధర ఎక్కువ ఉంది ఇండస్ట్రియల్ జోన్ కారణంగా నష్టపోతున్నాం అని రైతులు ఆందోళన చేస్తున్నారు. టిడిపి రైతులకు అండగా ఉంటుంది మీరు నష్టపోకుండా చూసే బాధ్యత మాది.

● ఎంపీ బ్రహ్మానందరెడ్డి భూములు, సండే ఎమ్మెల్యే వెంచర్ పక్కనే నంద్యాల-జమ్మలమడుగు నేషనల్ హైవే రోడ్డు- 167 వెళ్లేలా అలైన్మెంట్ అష్ట వంకర్లు తిప్పారు. రైతులకు నష్టం జరిగేలా మూడు సార్లు అలైన్మెంట్ మార్చారు. రైతుల పోరాటానికి టిడిపి అండగా ఉంటుంది. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే అక్రమాలకు పాల్పడిన వారి పై చర్యలు తీసుకోని రైతులకు న్యాయం చేస్తాం.

● టిడిపి గెలిచిన వెంటనే ప్రతి ఇంటికి కుళాయి ద్వారా తాగునీరు అందిస్తాం.

● టిడిపి అధికారంలోకి వచ్చినవెంటనే కుందూ నది విస్తరణ, జలశుద్ధి కార్యక్రమాన్ని చేపడతాం.

● పరిశ్రమల వ్యర్థాలు, మురుగునీరు నదిలో కలవకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తాం.

● టిడిపి అధికారంలోకి వచ్చాక నిరుపయోగంగా ఉన్న గోస్పాడు ఎత్తిపోతల పథకాన్ని అందుబాటులోకి తెస్తాం.

12). శ్రీశైలం అసెంబ్లీ నియోజకవర్గం

● ఆత్మకూరులో తాగునీటి సమస్య తీర్చడానికి రూ.116 కోట్లతో ప్రారంభించిన తాగునీటి పథకం నిలిచిపోయాయి.

● టిడిపి హయాంలో సిద్ధాపురం లిఫ్ట్ ఇరిగేషన్ పథకానికి రూ.116 కోట్లు ఖర్చు చేసి పూర్తి చేస్తే..జగన్ ప్రభుత్వం కరెంట్ బిల్లులు, నిర్వహణ కు నిధులు ఇవ్వకపోవడంతో సాగునీరు అందడం లేదు.

● వెలుగోడు రిజర్వాయర్ రిపేర్ వర్క్స్ పనులు జరగడం లేదు.

● వడ్లరామాపురం రోడ్డులో రస్తాగుండా కాలువ తీసి దాదాపు 600ఎకరాల మధ్య ఉన్న చిన్నవాగు, పెద్దవాగుకు అనుసంధానం చేయాలి.

● నేతుపల్లి దావాలో పెద్దవాగు మీద బ్రిడ్జి నిర్మించాలి రస్తాలు ఏర్పాటు చేయాలి.

● ఇందిరేశ్వరం పాత రస్తా వాగు మీద బ్రిడ్జి కట్టి రస్తా ఏర్పాటు చేయాలి.

● ఆత్మకూరులో అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టును ఏర్పాటు చేయాలి. కోర్టు నిర్మించి 35ఏళ్లు అయినందున బిల్డింగు శిథిలావస్తకు చేరుకుంది. కొత్త భవనం నిర్మించాలి.

● జడ్జిల నివాస భవనాలు శిథిలావస్థ దశలో ఉన్నందున వాటి స్థానంలో కొత్తవి నిర్మించాలి.

శ్రీశైలం నియోజకవర్గానికి హామీలు

● ఆత్మకూరులో తాగునీటి సమస్య తీర్చడానికి రూ.116 కోట్లతో తాగునీటి పథకం పనులు ప్రారంభిస్తే ఆ పనులు వైసిపి ప్రభుత్వం ఆపేసింది. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే పూర్తిచేసి, ప్రతి ఇంటికి కుళాయి ద్వారా తాగునీరు అందిస్తాం.

● టిడిపి హయాంలో సిద్ధాపురం లిఫ్ట్ ఇరిగేషన్ పథకానికి రూ.116 కోట్లు ఖర్చు చేసి పూర్తి చేసాం. జగన్ ప్రభుత్వం కరెంట్ బిల్లులు, నిర్వహణ కు నిధులు ఇవ్వకపోవడంతో సాగునీరు అందని దుస్థితి. టిడిపి వచ్చాక నిధులిచ్చి సిద్ధాపురం లిఫ్ట్ ఇరిగేషన్ ను వినియోగంలోకి తెస్తాం.

● నియోజకవర్గంలో రోడ్లు అధ్వానంగా ఉన్నాయి. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే రోడ్లు వేస్తాం.

● అరటి, పసుపు రైతులు పడుతున్న ఇబ్బందులు నాకు తెలుసు. పెట్టుబడి తగ్గించి గిట్టుబాటు ధర కల్పించే బాధ్యత నాది.

● వెలుగోడు రిజర్వాయర్ రిపేర్ వర్క్స్ కి జగన్ ప్రభుత్వంలో దిక్కులేదు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే మరమ్మత్తులు చెయ్యడానికి నిధులు కేటాయిస్తాం.

VII

# ఉమ్మడి కర్నూలు జిల్లాలో దుమ్మురేపిన యువగళం!

(VI వ పేజీ తరువాయి)

● శ్రీశై లం నియోజకవర్గంలో టెంపుల్ టూరిజం అభివృద్ధి చేస్తాం.

● శ్రీశైలం టైగర్ రిజర్వ్ సంరక్షణ కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటాం.

● విద్యకు దూరమైన చెంచులకు మళ్లీ నాణ్యమైన విద్యను అందిస్తాం. చెంచులకు భూమి అందించి వ్యవసాయంలో ప్రోత్సహిస్తాం.

● ఆర్డీటీతో ఒప్పందం చేసుకుని చెంచుల చేసే వృత్తులను ప్రోత్సహిస్తాం.

13).బనగానపల్లె అసెంబ్లీ నియోజకవర్గం

● మైనింగ్ ఫ్యాక్టరీల యజమానులు ఇబ్బందులు పడుతున్నారు. రాయల్టీ మూడు రెట్లు పెంచారు. కరెంట్ బిల్లు నాలుగు రెట్లు పెరిగింది.

● గాలేరు-నగరి ప్రాజెక్టులో భాగంగా అవుకు ట్విన్ టన్నెల్ నిర్మాణం పూర్తి కాలేదు. చంద్రబాబు సీఎం అయిన తరువాత ఒక టన్నెల్ పూర్తి చేసి కడపకు నీళ్ళ ఇచ్చారు. అవుకు రిజర్వాయర్ లో నీళ్ల ఉండటం వలన. పెద్ద ఎత్తున భూగర్భ జలాలు పెరిగి కొలిమిగుండ్ల మండలంలో నీటి సమస్య తీరింది.

● జగన్ వచ్చి నాలుగేళ్లు అయినా రెండో టన్నెల్ లో మిగిలిన 250 మీటర్ల బాలన్స్ పనులు పూర్తి చెయ్యలేకపోయాడు.

● కొచ్చెరువు ఎత్తిపోతల పథకం పూర్తికాకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు.

● ఇంకా కొన్ని గ్రామాల్లో సీసీ రోడ్లు, తాగునీరు లేక ఇబ్బందులు పడుతున్నారు.

● డిగ్రీ చదవడానికి కొలిమిగుండ్ల నుండి 50 కిలోమీటర్లు ప్రయాణం చెయ్యాల్సి వస్తుంది

● అవుకు జలాశయం నుంచి కోవెలకుంట్లకు తాగునీరు ఇచ్చేందుకు రూ.18 కోట్లతో పనులు ప్రారంభిస్తే ఆ పనులు మధ్యలో ఆగిపోయాయి.

● బనగానపల్లె లో ట్రాఫిక్ సమస్య తీవ్రంగా ఉంది. టీడీపీ హయాంలో బిసి జనార్ధన్ రెడ్డి గారు 13 కి.మీ లింగ్ రోడ్డు ఏర్పాటు కు రూ.52 కోట్లతో పనులు ప్రారంభించారు. ఇప్పుడు ఆ పనులు నిలిపేసింది ఈ వైసిపి ప్రభుత్వం.

● ఎస్ఆర్బిసి ప్రధాన కాలువ కింద పంట కాలువలు లేక సాగునీరు అందడం లేదు.

● జగన్ సీఎం అయిన తరువాత రూ.312 కోట్లతో జొలదరాశి జలాశయం నిర్మాణానికి శంకుస్థాపన చేసారు. నాలుగేళ్లు అయ్యింది అక్కడ ఒక్క ఇటుక వెయ్యలేదు.

● టీడీపీ హయాంలో దద్దనాల లిఫ్ట్ రూ.23 కోట్లతో పూర్తి చేస్తే కనీసం జగన్ ప్రభుత్వం కరెంట్ బిల్లు కట్టక మూతపడింది.

● టీడీపీ హయాంలో బనగానపల్లె ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి, కొత్త భవనాల నిర్మాణం చేపడితే ఈ ప్రభుత్వం వచ్చాక పనులు నిలిచిపోయాయి.

● బనగానపల్లె టౌన్ లో టీడీపీ హయాంలో మొదలుపెట్టిన షాదీఖానాని వైసిపి ప్రభుత్వం ఆపేసింది.

● కుందూనదిపై రెండుచోట్ల జొలదొరసి 0.8టిఎంసి, రాజోలు 3 టిఎంసిలతో బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ల నిర్మాణానికి గతంలో శంకుస్థాపన చేసినా, రైతుల నుండి సేకరించిన భూములకు పరిహారం ఇవ్వడం లేదు. సేకరించిన పొలాలను రెడ్ జోన్ లో పెట్టడంతో రైతులు భూములు అమ్ముకునే అవకాశం లేదు.

● కంపమల్ల గ్రామానికి పక్కనే కుందూనది ఉన్నా..ఈ గ్రామానికి చెందిన 1200 ఎకరాలకు నీరందడం లేదు. లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా మా పొలాలకు నీరందించాలి.

● కంపమల్ల గ్రామానికి నుండి భీమునిపాడు గ్రామానికి వెళ్లే రస్తాలో కుందరవాగు ప్రవహిస్తోంది. అవతల ఉన్న పొలాలకు వంతెన లేక ఇబ్బందులు.

● అకాల వర్షాలతో వరి, మొక్కజొన్న రైతులు దెబ్బతింటే కనీసం పంట నష్టాన్ని అంచనా వెయ్యలేదు.

బనగానపల్లె నియోజకవర్గానికి ఇచ్చిన హామీలు:

● టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే పెద్ద ఎత్తున పరిశ్రమలు తీసుకొచ్చి స్థానికంగా యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తాం.

● గాలేరు-నగరి ప్రాజెక్టులో భాగంగా అవుకు ట్విన్ టన్నెల్ నిర్మాణం పూర్తి చెయ్యకుండా ఆనాటి వైఎస్సార్ ప్రభుత్వం వదిలేసింది. అవుకు టన్నెల్ నిర్మాణం



పూర్తిచేస్తాం.

● డిగ్రీ చదవడానికి కొలిమిగుండ్ల నుండి 50 కిలోమీటర్లు ప్రయాణం చెయ్యాల్సి వస్తుంది. దీంతో ఎంతో మంది అమ్మాయిలు ఇంటర్ తోనే చదువు ఆపేస్తున్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే బనగానపల్లిలో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేస్తాం.

● అవుకు రిజర్వాయర్ నుండి కొలిమిగుండ్ల తో పాటు 20 గ్రామాలకు తాగునీరు అందించే ప్రాజెక్టు నిర్వహణకు నిధులు ఇవ్వలేదు. టీడీపీ ప్రభుత్వం వచ్చిన వెంటనే మరమ్మత్తులకు నిధులు కేటాయించి అన్ని గ్రామాలకు తాగునీరు అందిస్తాం.

● అవుకు జలాశయం నుంచి కోవెలకుంట్లకు తాగునీరు ఇచ్చేందుకు రూ.18 కోట్లతో పనులు ప్రారంభిస్తే ఆ పనులు మధ్యలో ఆగిపోయాయి. టీడీపీ ప్రభుత్వం వచ్చిన వెంటనే ఆ పనులు పూర్తి చేస్తాం.

● ఎస్ఆర్బిసి ప్రధాన కాలువ కింద పంట కాలువలు లేక సాగునీరు అందడం లేదు. కొద్దిపాటి నిధులు ఖర్చు చేస్తే సాగునీరు ఇవ్వొచ్చని అధికారులు ప్రతిపాదనలు పంపినా జగన్ ప్రభుత్వం ఒక్క రూపాయి ఇవ్వలేదు. టీడీపీ ప్రభుత్వం వచ్చిన వెంటనే పంట కాలువలు ఏర్పాటు చేసి సాగునీరు అందిస్తాం.

● కోవెలకుంట్ల మండలం పెద్దకొప్పెర్ల ఎత్తిపోతల పథకం అసంతృప్తిగా ఆగిపోయింది. ఇది పూర్తి చేస్తే 500 ఎకరాల వరకు సాగునీరు ఇవ్వవచ్చు..టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే పూర్తి చేస్తాం.

● టీడీపీ హయాంలో బనగానపల్లె ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి, కొత్త భవనాల నిర్మాణం కోసం బిసి జనార్ధన్ రెడ్డి రూ.22 కోట్లు మంజూరు చేయించుకున్నారు. వైసిపి ప్రభుత్వం వచ్చిన తరువాత ఆ పనులు నిలిచిపోయాయి. టీడీపీ అధికారంలోకి వచ్చిన తరువాత ప్రభుత్వ ఆసుపత్రి లో మెరుగైన వసతులు కల్పిస్తాం.

● బనగానపల్లె టౌన్ లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ఏర్పాటు కోసం పనులు ప్రారంభిస్తే ఆ పనులు ఆపేసింది జగన్ ప్రభుత్వం. ఆపేసిన పనులు అన్ని పూర్తి చేస్తాం.

● బనగానపల్లిలో కొత్త బస్టాండ్ నుంచి జీఎం టాకీస్ వరకు రోడ్డు విస్తరణకు టీడీపీ ప్రభుత్వం రూ.8 కోట్లు మంజూరు చేసింది. నాలుగేళ్లు అయినా ఆ పనులు పూర్తి కాలేదు. టీడీపీ ప్రభుత్వం వచ్చిన వెంటనే పూర్తి చేస్తాం.

● టీడీపీ అధికారంలోకి వచ్చాక కుందూనదిపై చెక్ డ్యామ్ లను నిర్మిస్తాం. నీటి నిల్వకు చర్యలు తీసుకుంటాం.

● జొలదొరసి, రాజోలు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ల నిర్మాణం పూర్తిచేస్తాం.

● కుందూ పరీవాహక ప్రజల సాగు,తాగునీటి కష్టాలు తీరుస్తాం.

● రిజర్వాయర్ల నిర్మాణంలో భూములు కోల్పోయిన నిర్వాసిత రైతులకు నిబంధనలకు లోబడి పరిహారం, ఆర్ అండ్ ఆర్ ప్యాకేజి అందజేస్తాం.

● కంపమల్ల రైతులకు సాగునీరు అందించే ఏర్పాట్లు చేస్తాం. రైతులు పొలాలకు వెళ్లేందుకు వీలుగా కుందరవాగుపై బ్రిడ్జి నిర్మిస్తాం.

14). ఆళ్లగడ్డ అసెంబ్లీ నియోజకవర్గం

● రామచంద్రపురం గ్రామంలో కర్నూలు-కడప కెనాల్ నుంచి నీరు వినియోగిస్తున్నారు. కాల్వ చివర ఉండటంతో నీరు అందక పంటలు ఎండిపోతున్నాయి. కుందూనది నుంచి కలుగొట్ల వద్ద కెసి కెనాల్ కు అనుసంధానం చేస్తే 30 గ్రామాల రైతుల నీటి సమస్య తీరుతుంది.

● ఆళ్లగడ్డ మున్సిపాలిటీలో విలీనం చేసిన గ్రామాల్లో ఉపాధి హామీ పథకం అమలు చేయడం లేదు.

● కేసి కెనాల్, తెలుగుగంగ నుండి చివరి ఆయకట్టు వరకూ రైతులకు నీరు అందించాల్సి ఉంది.

● నియోజకవర్గంలో రోడ్లు లేక ప్రజలు నరకయాతన పడుతున్నారు.

● ఆళ్లగడ్డ టౌన్ లో టీడీపీ హయాంలో నిర్మించిన టిడ్కో ఇళ్లు నాలుగేళ్లు అయినా లబ్దిదారులకు పంపిణీ చెయ్యలేదు.

● కడప జిల్లా దువ్వూరు వద్ద రాజోలి జలాశయం నిర్మాణం కోసం జగన్ శంకుస్థాపన చేసారు. దీని వలన ఆళ్లగడ్డ నియోజకవర్గం చాగలమర్రి మండలం రాజోలి, గుట్లూరు గ్రామాల్లో 600 ఎకరాలు ముంపుకు గురి అవుతున్నాయి. పరిహారం అందించాల్సి ఉంది.

● కుందూ విస్తరణ పనులు నిధులు లేక బిల్లులు ఇవ్వకపోవడంతో మధ్యలోనే వదిలేశారు. ఇప్పటికే తవ్విన మట్టిని వైసీపీ నాయకులు అక్రమంగా తరలించి సొమ్ము చేసుకున్నారు.

● తొల్లవాగు రిజర్వాయరు నుంచి ఆళ్లగడ్డ పట్టణ సహా ఆళ్లగడ్డ, రుద్రవరం మండలాల్లో 41 గ్రామాలకు తాగునీరు అందించే రక్షిత మంచినీటి పథకానికి నిర్వహణ నిధులు లేక ఆళ్లగడ్డకు తప్పా ఒక్క గ్రామానికి తాగునీరు ఇవ్వడం లేదు.

● సిరువెళ్లలో టీడీపీ హయాంలో రూ.2 కోట్లతో ప్రభుత్వ ఉర్దూ ఉన్నత పాఠశాల పక్కా భవనాల నిర్మాణం ప్రారంభిస్తే వైసీపీ వచ్చాక నాలుగేళ్లు అయినా పూర్తి చేయలేదు.

● ఆళ్లగడ్డ నియోజకవర్గం ప్రధాన నీటి వనరు కేసీ కాలువ. సీసీ లైనింగ్ పనులు చేయకపోవడంతో చివరి ఆయకట్టుకు సాగునీరు అందడం లేదు.

● అళ్లగడ్డలో శిల్పకళ మ్యూజియం రూ.2.13 కోట్లతో టీడీపీ ప్రభుత్వంలో చేపడితే ఈ ప్రభుత్వం ఆపేసింది. ఇండోర్ స్టేడియం నిర్మాణం రూ.1.25 కోట్లతో చేపడితే ఆపేశారు. అర్జునాపురం రోడ్డు కోసం రూ.1.25 కోట్లు టీడీపీ ప్రభుత్వం మంజూరు ఈ ప్రభుత్వం చేపట్టలేదు.

● టీడీపీ హయాంలో 112 కోట్లతో ప్రతి ఇంటికి తాగునీటి కుళాయి ఏర్పాటు చెయ్యాలి అనే ఉద్దేశంతో పనులు ప్రారంభిస్తే వైసిపి ఆపేసింది.

ఆళ్లగడ్డకు హామీలు

● టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే కలుగొట్ల వద్ద కుందూనది నీటిని కెసి కెనాల్ కు అనుసంధానించి సాగునీటి సమస్య పరిష్కరిస్తాం.

● విలీన గ్రామాల ప్రజలకు ఉపాధి హామీ పథకం అమలుపై కేంద్రానికి లేఖరాస్తాం.

● ఆళ్లగడ్డ మున్సిపాలిటీ ని అభివృద్ధి చెయ్యడం తో పాటు ఆసుపత్రిని అభివృద్ధి చేస్తాం.

● అళ్లగడ్డలో శిల్పకళ మ్యూజియం, ఇండోర్ స్టేడియం నిర్మాణం, అర్జునాపురం రోడ్డు నిర్మాణాలను పూర్తిచేస్తాం.

● టీడీపీ వచ్చిన వెంటనే ప్రతి ఇంటికి తాగునీటి కుళాయి ఏర్పాటు చేస్తాం.

● కెసి కాలువ సిసి లైనింగ్ పనులు పూర్తిచేసి కాల్వ చివరి భూములకు నీరిస్తాం.

● టీడీపీ అధికారంలోకి రాగానే టిడ్కో ఇళ్లు పూర్తిచేసి లబ్ధిదారులకు అందిస్తాం.

● గత ప్రభుత్వంలో ప్రారంభించిన నిలిపివేసిన పనులన్నింటినీ పూర్తిచేస్తాం.

చైతన్యరథం

# రాష్ట్రానికి దిశా, దశలను నిర్ధేశించనున్న మహానాడు

(మొదటి పేజీ తరువాయి)

మాజీ ఎమ్మెల్యేలు, మహానాడు నిర్వహణ కమిటీల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అచ్చెన్నాయుడు మాట్లాడుతూ రాజమహేంద్రవరంలో జరుగుతున్న మహానాడు చారిత్రాత్మకమైనదని అన్నారు. కనీవినీ ఎరుగని రీతిలో ఈ నెల 27, 28 తేదీల్లో మహానాడు జరగనున్నదని అన్నారు. మహానాడు తొలిరోజైన 27వ తేదీన జాతీయ అధ్యక్షుల నుంచి క్లస్టర్ ఇన్‌ఛార్జులతో మహానాడు ప్రారంభం అవుతుందని, ఈ సమావేశంలో దాదాపు 15 తీర్మానాలను ప్రవేశపెట్టడం జరుగుతుందని వెల్లడించారు. గత నాలుగేళ్లుగా జరుగుతున్న అనాగరిక పాలనతో కునారిల్లుపోతున్న రాష్ట్రాన్ని ఏవిధంగా అభివృద్ధి పథంలోకి తీసుకురావాలనే దానిపై ఈ సమావేశం దిశా, దశను నిర్ధేశిస్తుందన్నారు. రాష్ట్ర పురోభివృద్ధికి దోహదం చేసే తీర్మానాలతో పాటు, రాబోయే ఎన్నికల్లో ప్రజలకు తెలుగుదేశం పార్టీ ఇచ్చే మ్యానిఫెస్టోను సూచనప్రాయంగా ప్రకటించడం జరుగుతుందని తెలిపారు. విజయదశమి రోజున పూర్తి స్థాయిలో ఎన్నికల మ్యానిఫెస్టోను ప్రకటించడం జరుగుతుందని వివరించారు. 28వ తేదీ సాయంత్రం నాలుగు గంటలకు సుమారు 15 లక్షల మందికి తక్కువ కాకుండా తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, తెలుగు ప్రజల ఆరాధ్యదైవం నందమూరి తారకరామారావు శతజయంతి ఉత్సవ బహిరంగ సభ జరుగుతుందని, ఇప్పటి వరకూ ఉభయ తెలుగు రాష్ట్రాలే కాకుండా దేశవ్యాప్తంగానూ, ప్రపంచవ్యాప్తంగానూ 99 బహిరంగ సభలు పూర్తి కానున్నాయని, 28వతేదీన జరిగే బహిరంగ సభ ఎన్‌టిఆర్ వందేళ్ల జయంతికి నాంది కాబోతుందని తెలిపారు. తెలుగు జాతి ఆరాధ్యుడు ఎన్‌టిఆర్ వందో పుట్టిన రోజును తెలుగు జాతి పండుగగా భావించి ఉభయ తెలుగు రాష్ట్రాల నుంచి ప్రతీ ఇంటి నుంచి ఒక్కరు చొప్పున ఈ వేడుకల్లో పాల్గొని అన్న ఎన్‌టిఆర్‌కు ఘనంగా నివాళులర్పించాలని ఆయన పిలుపునిచ్చారు. మహానాడులో ప్రవేశపెట్టే తీర్మానాలను ఆమోదించేందుకు ఈ నెల 26వ తేదీ మధ్యాహ్నం మూడు గంటలకు తెలుగుదేశం పార్టీ పొలిట్‌బ్యూరో సమావేశాన్ని రాజమహేంద్రవరంలోనే నిర్వహించనున్నట్లు అచ్చెన్నాయుడు ప్రకటించారు. ఈ సమావేశంలో తీర్మానాలపై చర్చతోపాటు, ఇతర అంశాలను చర్చించి ఆమోదించడం జరుగుతుందని తెలిపారు.

శాసనమండలి ప్రతిపక్ష నాయకులు, మహానాడు తీర్మానాల కమిటీ కన్వీనర్ యనమల రామకృష్ణుడు మాట్లాడుతూ రెండు తెలుగు రాష్ట్రాల్లోనే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా అన్న ఎన్‌టిఆర్ శతజయంతి ఉత్సవాలు ఎంతో ఘనంగా జరుగుతున్నాయని అన్నారు. ఎన్నికల సమయంలో తూర్పు సెంటుమెంటుగా మహానాడును రాజమహేంద్రవరంలో నిర్వహించుకోవడం, అధికారంలోకి రావడం అనేది జరుగుతుందని, ప్రస్తుతం రాజమహేంద్రవరంలో జరుగుతున్న మహానాడు రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తీసుకొస్తుందని అన్నారు. మహానాడును విజయవంతం చేసేందుకు 15 కమిటీలను ఏర్పాటు చేయడం జరిగిందని, ఆయా కమిటీలు మహానాడును విజయవంతం చేయడంలో కీలకపాత్ర పోషించాలన్నారు. గత నాలుగేళ్లుగా రాష్ట్రంలో జరుగుతున్న అకృత్యాలు, అవినీతి, ప్రజావ్యతిరేక విధానాలు, ప్రజాస్వామ్య వ్యతిరేక పద్ధతులు, రాజ్యాంగ




ఉల్లంఘనలు, అభివృద్ధి కుంటుపడటం వంటి అంశాలపై ఈ మహానాడు చర్చించడం జరుగుతుందన్నారు. ఈ మహానాడుకు ప్రత్యేకత ఉందని, ఇప్పటికే రాష్ట్రంలోని అన్ని వర్గాలకు చెందిన ప్రజలు 'జగన్ పాలన పోవాలి... తెలుగుదేశం పార్టీ పాలన రావాలి..' అని కోరుకుంటున్నారని, ఆయా వర్గాల అభిప్రాయాలకు అనుగుణంగా మహానాడు నిర్ణయం తీసుకుంటుందని తెలిపారు. ఇప్పటికే వైసీపీకి ఓటమి తప్పదని ఆ పార్టీలోని నేతలు గుసగుసలాడుకుంటున్నారని, రాబోయే రోజుల్లో ప్రజలే వైసీపీని తరిమికొట్టే పరిస్థితి రానుందన్నారు. రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని, ప్రజలు కూడా అందుకు సిద్ధపడి ఉన్నారని, అయితే అధోగతిపాలైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం ఏవిధంగా పైకి తీసుకొస్తుంది? మహానాడులో ఇందుకు సంబంధించి ఏవిధమైన నిర్ణయాలు చేస్తుంది? అని ప్రజలు ఎదురు చూస్తున్నారని తెలిపారు. వైసీపీ ప్రభుత్వం చేసిన తప్పులను సరిదిద్దుకుంటూ రాష్ట్రంలోని అందరి భవిష్యత్‌ను తీర్చిదిద్దాల్సిన బాధ్యత రానున్న తెలుగుదేశం ప్రభుత్వంపై ఉందని, అందుకు అనుగుణంగానే 15 తీర్మానాలను మహానాడులో సూచనప్రాయంగానే చెబుతామని. ఎందుకంటే మన తీర్మానాలను కాపీ కొట్టే పరిస్థితి నేడు ఉందన్నారు. ముఖ్యంగా యువతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరాన్ని గుర్తిస్తూ రాబోయే ఎన్నికల్లో యువతకు 40 శాతం సీట్లు కేటాయింపులు చేయడం. ప్రస్తుత ప్రభుత్వంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలు, ఈబీసీలకు జరిగిన అన్యాయాన్ని రూపుమాపి, వారి భవిష్యత్‌కు అవసరమైన ఆర్థిక విధానాలను అమలు చేయడం, రెండు రకాలు రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాల్సిన అవసరానికి సంబంధించి రాష్ట్రంలో ప్రస్తుతం నెలకున్న ఆర్థిక అసమానతల నుంచి ప్రజలను బయటకులాగడం, పేదరికం తగ్గింపు దిశగా అడుగులు వేయడం.. సంక్షోభంలో ఉన్న రాష్ట్రాన్ని సంక్షేమం వైపు అడుగులు వేసేలా తీర్మానాలను ప్రవేశపెట్టనున్నట్లు ఆయన ప్రకటించారు. మహానాడు విజయవంతం కావాలంటే జనసమీకరణ అత్యంత ఆవశ్యకమని, కావున జనసమీకరణపై నిర్వాహణ కమిటీ ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన పిలుపునిచ్చారు.

టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి మాట్లాడుతూ మహానాడు ఏర్పాట్లు చురుగ్గా సాగుతున్నాయని, మొదటి రోజు జరిగే ప్రతినిధుల సభకు సంబంధించి తొమ్మిది ఎకరాల్లో ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. సుమారు 20 వేల మంది ప్రతినిధులకు అవసరమైన ఏర్పాట్లు చేయడం జరుగుతుందని వివరించారు. మొదటి రోజున సుమారు 50 వేల మందికి భోజన సదుపాయాన్ని కల్పిస్తున్నట్లు చెప్పారు. రెండో రోజున జరిగే ఎన్‌టిఆర్ శతజయంతి ఉత్సవ సభా ప్రాంగణాన్ని 55 ఎకరాల్లో ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. అలాగే వంద ఎకరాల్లో ఎ, బి పార్కింగులను ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. ప్రధాన వేదికకు కిలోమీటరు, అర కిలోమీటరు దూరంలోనే పార్కింగ్ స్థలాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. కమిటీల్లో పేర్లు వేయించుకోవడం కాదని, ప్రతీ ఒక్క సభ్యుడు తమ బాధ్యతను పూర్తి స్థాయిలో నెరవేర్చడం ద్వారానే మహానాడును విజయవంతం చేయగలుగుతామని తెలిపారు. డెలిగేట్ పాస్ ఉన్న వారికి మాత్రమే మొదటి రోజు వేదికకు అనుమత ఉంటుందని చెప్పారు. ఈ నెల 26, 27 తేదీల్లో వివాహాలు అధికంగా ఉండటంతో మహానాడుకు వచ్చే వారికి వసతి సౌకర్యం ఇబ్బందికరంగానే ఉందని, అందుకే గోదావరి జిల్లాల్లో గ్రామాలన్నింటినీ అతిథి గృహాలుగా మార్చుకోమని పిలుపునివ్వడం జరిగిందని, ప్రతీ ఇంటిలో ముగ్గురు, లేదా నలుగురికి ఆతిథ్యం ఇచ్చేలా ప్రతీ కార్యకర్త సన్నద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం మహానాడు నిర్వాహణ కమిటీలతో నేతలు ఇప్పటి వరకూ చేసిన పనులు, రాబోయే కాలంలో చేయాల్సిన పనులపై విడివిడిగా చర్చించే కార్యక్రమాన్ని పార్టీ నాయకత్వం చేపట్టింది. ఈ సమావేశంలో ఉభయ తెలుగు రాష్ట్రాలకు చెందిన పార్టీ సీనియర్లు, నిర్వహణ కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.







చైతన్యరథం

# పేదల రక్తం తాగే రాక్షసుడు జగన్మోహన్‌రెడ్డి

(మొదటి పేజీ తరువాయి)





**అంధకారాంధ్రప్రదేశ్ చేశారు!**

యువగళం...మనగళం...ప్రజాబలం. లోకేష్ ది యువదళం...జగన్ ది సైకో సైన్యం. టీడీపీ ఘన చరిత్ర ఉన్న పార్టీ... వైసిపి గజ దొంగల పార్టీ. మన బాబు గారు పరిగెత్తే యువకుడు. జగన్ కొబ్బరికాయ కొట్టడానికి వంగలేని ముసలోడు. బాబు గారిది ప్రజా బలం... జగన్ ది ధన బలం. చంద్రబాబు గారికి ప్రజల పై నమ్మకం...జగన్ కి రూ.2 వేల నోటు పై నమ్మకం. రూ.2 వేల నోటు కేంద్రం రద్దు చెయ్యగానే తాడేపల్లి ప్యాలస్ షేక్ అయ్యింది. చంద్రబాబు గారిది స్వర్ణాంధ్రప్రదేశ్... జగన్ ది అంధకారప్రదేశ్. 24 గంటలు విద్యుత్ ఇవ్వలేని చెత్త ప్రభుత్వం జగన్ ది. పాదయాత్ర మొదలు పెట్టిన మొదటి రోజే చెప్పా సాగనిస్తే పాదయాత్ర..అడ్డుకుంటే దండయాత్ర. అంబేద్కర్ గారి రాజ్యాంగం చేతిలో పట్టుకొని నేను పాదయాత్ర చేసాను. జగన్ రాజారెడ్డి రాజ్యాంగంతో అడ్డుకోవాలని ప్రయత్నించాడు. నన్ను అడ్డుకోవడం చేతగాక జిఓ.1 తీసుకొచ్చాడు. నేను ఆ రోజే చెప్పా ఏ1 జిఓ.1 మడిచి ఎక్కడ పెట్టుకుంటావో పెట్టుకో అని. జిఓ.1 పోయింది. ఇప్పుడు ఎం పీకుతావ్ జగన్? పీకేది ఏమి లేక నన్ను అడ్డుకోమని పిల్ల సైకోలను పంపుతున్నాడు. పిల్ల సైకోలకు స్వీట్ వార్నింగ్ ఇస్తున్నా. పిల్ల సైకోస్ బి కేర్ ఫుల్. మీ కాళ్ళు విరిగితే మీ వాడు పరామర్శకు కూడా రాడు.

**కర్నూలు ప్రజల తాగునీటి కష్టాలు కదిలించాయి!**

. ఉమ్మడి కర్నూలు జిల్లాలో 40 రోజులు పాదయాత్ర చేశాను. 507 కి.మీ నడిచాను. ఇక్కడ వలసలు, ఇబ్బందులతో తాగునీటి కోసం పడుతున్న కష్టాలు నన్ను కదిలించాయి. 2014 లో ఉమ్మడి కర్నూలు జిల్లాలో టిడిపి కేవలం మూడు ఎమ్మెల్యే సీట్లు మాత్రమే గెలిచింది అయినా విమానాశ్రయం, మెగా సీడ్ పార్క్, మెగా సోలార్ పార్క్, సిమెంట్ కంపెనీలు, మూడు వేల కోట్లతో సాగునీటి ప్రాజెక్టులు నిర్మించాం. 2024 లో అన్ని సీట్లలో టిడిపి ని గెలిపించండి అభివృద్ధి లో ఉమ్మడి కర్నూలు ని నంబర్1 చేస్తాం. అహోబిలం లక్ష్మీ నరసింహ స్వామి. నవ నర్సింహులు కొలువైన ఆధ్యాత్మిక కేంద్రం ఆళ్లగడ్డ. బ్రిటీషు వారికి వ్యతిరేకంగా పోరాడిన మొట్టమొదటి సమరయోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి. కరువుతో ప్రజలు ఇబ్బంది పడుతున్నప్పుడు అందరికి అన్నం పెట్టిన దానకర్ణుడు బుడ్డా వెంగళరెడ్డి. ఆళ్లగడ్డ శిల్పకళకు ప్రపంచం మొత్తం డిమాండ్ ఉంది. ఆళ్లగడ్డను అమ్మలా భావించి అభివృద్ధి చేసారు శోభా నాగిరెడ్డి. భూమా నాగిరెడ్డి. ఆళ్లగడ్డ ఆడపులి అఖిల ప్రియ మీ తరపున పోరాడుతుంది. ఎంతో చరిత్ర ఉన్న ఆళ్లగడ్డలో పాదయాత్ర చెయ్యడం నా అదృష్టం.

**ఇప్పటివరకు ఎన్ని ఇళ్లు కట్టారో చెప్పే దమ్ముందా?**

జగన్ చేసేవి అన్ని దొంగ పనులే. అందుకే దొంగబ్బాయ్ జగన్ అని ముద్దు పేరు పెట్టా. దొంగబ్బాయ్ జగన్ చెప్పే కబుర్లు విని కరుడు కట్టిన దొంగలు కూడా షాక్ కి గురవుతున్నారు. సెంటు స్థలాల గురించి గొప్పలు చెబుతున్నాడు దొంగబ్బాయ్ జగన్. సెంటు స్థలాల పేరుతో 7 వేల కోట్ల ప్రజాధనం లూటీ చేసిన గజ దొంగలు మీరు. సెంటు స్థలాలు సంసారానికి పనికి రావు అని వైసిపి ఎమ్మెల్యే నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి అన్నప్పుడు దొంగబ్బాయ్ జగన్ ఎక్కడ పడుకున్నాడు. ఎన్నికల ముందు ఫ్రీ గా ఇళ్లు కట్టిస్తాం అని చెప్పి మోసం చేసాడు దొంగబ్బాయ్ జగన్. మొన్న ఒక మహిళ ధర్మవరం ఎమ్మెల్యే కేటుగాడుని నిలదీసింది. ఎన్నికల ముందు ఇళ్లు మీరే కట్టి ఇస్తాను అన్నారు. ఇప్పుడు మీరే కట్టుకోండి అంటే ఎలా? అప్పు తీర్చడానికి మా జీవితం సరిపోదు అంది ఆ మహిళ. కేటుగాడికి కోపం వచ్చింది. కడితే అప్పు చేసి ఇళ్లు కట్టు లేకపోతే పట్టా వెనక్కి తీసుకుంటాం అని ఆ మహిళని తిట్టాడు. నేను దొంగబ్బాయ్ జగన్ కి ఛాలెంజ్ చేస్తున్నా నువ్వు ఇప్పటి వరకూ కట్టిన ఇళ్లు ఎన్నో చెప్పే దమ్ముందా? సెంటు స్థలాల కోసం భూముల తీసుకున్న బీసీ,ఎస్సి,ఎస్టీ రైతులకు రూ.800 బకాయిలు పెట్టాడు.

**జగన్ కు రిబ్బన్ కటింగ్ పిచ్చి పట్టుకుంది!**

దొంగబ్బాయ్ జగన్ కి రిబ్బన్ కట్టింగ్ పిచ్చి పట్టింది. బందరు కి మళ్లీ లడ్డు పట్టుకెళ్ళాడు. ఎన్నికల ముందు అప్పులు తెచ్చుకోవడానికి మరోసారి బందరు పోర్టుకి శంకుస్థాపన చేసాడు. చంద్రబాబు గారి హయాంలో ఒక కంపెనీకి పనులు అప్పజెప్పారు. అధికారంలోకి వచ్చిన వెంటనే వాళ్ళని తరిమేసాడు. నాలుగేళ్లు ప్యాలస్ లో నిద్రపోయి ఇప్పుడు బందరు పోర్టు కల నెరవేరింది అంటూ బిల్డప్ ఇస్తున్నాడు. కడప స్టీల్ ఫ్యాక్టరీకి రెండు సార్లు శంకుస్థాపన చేసాడు. అదానీ డేటా సెంటర్ కి రెండోసారి శంకుస్థాపన చేసాడు. భోగాపురం విమానాశ్రయం కి మళ్లీ శంకుస్థాపన చేసాడు.కర్నూలు విమానాశ్రయం నిర్మించి బాబు గారు ప్రారంభిస్తే జగన్ వెళ్లి మళ్లీ ప్రారంభించి నేనే కట్టాను అంటున్నాడు.

**కటింగ్ ఫిటింగ్ మాస్టర్ జగన్!**

దొంగబ్బాయ్ జగన్ కట్టింగ్ అండ్ ఫిట్టింగ్ మాస్టర్. ఫిట్టింగ్ ఎలా ఉంటుందో చెబుతా. దొంగబ్బాయ్ జగన్ కి రెండు బటన్స్ ఉంటాయి. ఒకటి బ్లూ బటన్. రెండోవది రెడ్ బటన్. బ్లూ బటన్ నొక్కగానే మీ అకౌంట్ లో 10 రూపాయలు పడుతుంది. రెడ్ బటన్ నొక్కగానే మీ అకౌంట్ నుండి 100 రూపాయలు పోతుంది. అది ఎలాగో మీకు చెబుతా. విద్యుత్ ఛార్జీలు 8 సార్లు బాదుడే బాదుడు. ఆర్టీసీ బస్ ఛార్జీలు 3 సార్లు బాదుడే బాదుడు. ఇంటి పన్ను బాదుడే బాదుడు. చెత్త పన్ను బాదుడే బాదుడు. పెట్రోల్, డీజిల్ ధరలు బాదుడే బాదుడు. నిత్యావసర సరుకుల ధరలు బాదుడే బాదుడు. మీకు ఇంకో ప్రమాదం కూడా ఉంది త్వరలోనే వాలంటీర్ వాసు మీ ఇంటికి వస్తాడు. మీరు పీల్చే గాలిపై కూడా పన్నేస్తాడు. దొంగబ్బాయ్ జగన్ కి దమ్ముంటే ఇంటికి స్టిక్కర్ కాదు కరెంట్ బిల్లుకి. బస్సు టికెట్ మీద. పెట్రోల్. డీజిల్ బిల్లు మీద. చెత్త పన్ను మీద. ఇంటి పన్ను మీదా స్టిక్కర్ వెయ్యాలి. దొంగబ్బాయ్ జగన్ కట్టింగ్ మాస్టర్. అది ఎలాగో చెబుతాను. అన్న క్యాంటిన్ కట్. పండుగ కానుక కట్. పెళ్లి కానుక కట్. చంద్రన్న భీమా కట్. బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ కట్. ఫీజు రీయింబర్స్మెంట్ కట్. 6 లక్షల పెన్షన్లు కట్. డ్రిప్ ఇరిగేషన్ కట్. 100 సంక్షేమ కార్యక్రమాలు రద్దు చేసిన మొదటి సీఎం ఈ దొంగబ్బాయ్ జగన్.

**తొలిఏడాదిలోనే జాబ్ నోటిఫికేషన్ ఇస్తాం**

దొంగబ్బాయ్ జగన్ యువత ఎప్పటికీ పేదరికంలో ఉండాలని కోరుకుంటున్నాడు. జాబ్ క్యాలెండర్ ఇవ్వలేదు. 2.30 లక్షల ఉద్యోగాలు ఇవ్వలేదు. ప్రతి ఏటా 6,500 పోలీసు ఉద్యోగాలు ఇవ్వలేదు. గ్రూప్2 లేదు. డీఎస్సీ లేదు. ఉన్న అంబేద్కర్ స్టడీ సర్కిల్స్, బీసీ స్టడీ సర్కిల్స్ మూసేసాడు. జిఓ77 తీసుకొచ్చి ఉన్నత విద్య చదువుతున్న వారికీ ఫీజు రీయింబర్స్మెంట్ పథకం రద్దు చేసాడు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతి ఏడాది నోటిఫికేషన్ ఇస్తాం. అన్ని జిల్లాల్లో స్టడీ సర్కిల్స్ ఏర్పాటు చేస్తాం. దొంగబ్బాయ్ జగన్ మహిళల పసుపు, కుంకుమ చెరిపేస్తున్నాడు. సంపూర్ణ మద్యపాన నిషేధం హామీ ఎం అయ్యింది? సొంత జే బ్రాండ్లు అమ్ముకొని వేల కోట్లు సంపాదిస్తున్నాడు. 45 ఏళ్లకే బీసీ, ఎస్సి, ఎస్టీ మహిళలకు పెన్షన్ అన్నాడు. పెన్షన్ దేవుడెరుగు పాపం మహిళలు దాచుకున్న అభయహస్తం డబ్బులు 2500 కోట్లు కొట్టేసాడు. ఎంత మంది పిల్లలు ఉంటే అంతమందికి అమ్మ ఒడి ఇస్తా అని మోసం చేసాడు. అధికారంలోకి వచ్చాకా పన్నుల భారం తగ్గిస్తాం. నిత్యావసర సరుకుల ధరలు తగ్గిస్తాం.

**రైతుల్లేని రాజ్యంగా మారుస్తున్నాడు!**

దొంగబ్బాయ్ జగన్ రైతులు లేని రాజ్యం తెస్తున్నాడు. దొంగబ్బాయ్ జగన్ పరిపాలనలో పురుగుల మందులు పనిచేయవు. జగన్ బ్రాండ్లు ప్రెసిడెంట్ మెడల్, గోల్డ్ మెడల్, ఆంధ్రా గోల్డ్ కొడితే మాత్రం పురుగులు చస్తాయి. రైతుల్ని ఆదుకోకపోగా ఇప్పుడు మీటర్లు పెడుతున్నాడు. రాయలసీమ లో 1000 అడుగుల వరకూ బోర్లు వేస్తే కానీ నీళ్లు రావు...,మరి కరెంట్ బిల్లు ఎంత వస్తుందో ఆలోచించండి. మీటర్లు రాయలసీమ రైతులకు ఉరితాళ్లు. దొంగబ్బాయ్ జగన్ ఉద్యోగస్తులను కూడా వేధించాడు. వారంలో సీపీఎస్ రద్దు చేస్తా అని 200 వారాలు దాటినా సీపీఎస్ రద్దు చెయ్యలేదు. పోలీసులకు 4 సరెండర్స్, 8 టిఎ, డీఏలు పెండింగ్ పెట్టాడు. ఆఖరికి జిపిఎఫ్ డబ్బులు కూడా లేపేశారు. మెడికల్ బిల్లులు కూడా ఇవ్వడం లేదు. పోలీసులు దాచుకున్న జిపిఎఫ్ డబ్బు సైతం కొట్టేసాడు. నేను ప్రతి రోజూ మాట్లాడుతుంటే భయపడి కొంత బకాయి తీర్చాడు. ఇంకా రావాల్సింది చాలా ఉంది.ఆఖరికి పెన్షనర్లకు పెన్షన్ ఇవ్వలేని చెత్త ప్రభుత్వం ఇది.

**మైనారిటీలను వేధించి చంపుతున్నారు!**

మైనారిటీలను మోసం చేసాడు దొంగబ్బాయ్ జగన్. దుల్హన్, రంజాన్ తోఫా వంటి పథకాలు రద్దు చేశాడు. మసీదు, ఈద్గా, ఖబర్ స్తాన్ ల అభివృద్ధి కోసం ఒక్క రూపాయి కేటాయించలేదు. ఆత్మహత్య చేసుకోవడం మైనార్టీలు మహా పాపంగా భావిస్తారు. దొంగబ్బాయ్ జగన్ సీఎం అయ్యాక నంద్యాలలో అబ్దుల్ సలాం కుటుంబం ఆత్మహత్య చేసుకుంది. కేవలం వైసీపీ నాయకుల వేధింపుల వల్లే వాళ్లు ఆత్మహత్య చేసుకున్నారు. ఇప్పటి వరకూ దోషులకు శిక్షపడలేదు. నంద్యాల లో ఆర్టీఓ వేధింపులు తట్టుకోలేక కరిముల్లా ఆత్మహత్య చేసుకొని చనిపోయాడు.ముగ్గురు పిల్లలతో కరిముల్లా భార్య పడుతున్న బాధలు జగన్ కి కనపడవు. ఇప్పటి వరకూ దోషులకు శిక్ష పడలేదు. ఇబ్రహీం అనే ముస్లిం నేతను నరసరావుపేటలో దారుణంగా నరికి చంపేశారు. పలమనేరులో మిస్బా అనే పదో తరగతి చెల్లిని వైసీపీ నాయకుడు సునీల్ టీసీ ఇప్పించి, బలవంతంగా వేధించడంతో, చదువుకు దూరం చేయడంతో ఆత్మహత్య చేసుకుంది. కర్నూలు లో హాజీరాని అత్యాచారం చేసి చంపేశారు. ఆమె తల్లి బేగంబి కి కనీసం పోస్టుమార్టం రిపోర్ట్ ఇవ్వకుండా ప్రభుత్వం వేధించింది. ఇప్పటికీ ఆ తల్లికి న్యాయం జరగలేదు. ఈ కుటుంబాలకు న్యాయం చెయ్యాలి అని పోరాటం చేసింది టీడీపీ. టీడీపీ హయాంలో అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసాం. హజ్ యాత్రకు సహాయం చేసాం. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే మైనార్టీల సంక్షేమం కోసం ఇస్లామిక్ బ్యాంక్ ఏర్పాటు చేస్తాం.

చైతన్యరథం

# పేదల రక్తం తాగే రాక్షసుడు జగన్మోహన్‌రెడ్డి

(IX వ పేజి తరువాయి)

**ప్రశ్నించిన దళితులను పొట్టనబెట్టుకున్నారు!**

దొంగబ్బాయ్ జగన్ దళిత ద్రోహి. డాక్టర్ సుధాకర్ దగ్గర మొదలైంది. ఇప్పుడు డాక్టర్ అచ్చెన్న వరకూ వచ్చింది. ఇసుక అక్రమాలను ప్రశ్నించినందుకు వరప్రసాద్ కి గుండు కొట్టించారు. మాస్క్ పెట్టుకోలేదని కిరణ్ ని కొట్టి చంపారు. జగన్ లిక్కర్ స్కామ్ పై పోరాడినందుకు ఓం ప్రతాప్ కి చంపేసారు. పెద్దిరెడ్డి అవినీతి పై పోరాడినందుకు జడ్జ్ రామకృష్ణ ని హింసించారు. ఒక్క కేసులో అయినా దళితుల పై దాడి చేసిన వారికీ శిక్ష పడిందా? సుబ్రహ్మణ్యం అనే దళిత యువకుడిని చంపేసిన ఎమ్మెల్సీ అనంతబాబు కి సన్మానం చేసి ఉరేగించారు. వైసిపి పాలనలో దళితులను చంపడానికి జగన్ స్పెషల్ లైసెన్స్ ఇచ్చారు. దళితులకు ఇవ్వాల్సిన 27 సంక్షేమ కార్యక్రమాలను రద్దు చేసాడు జగన్. టిడిపి గెలిచిన వెంటనే దళితుల 27 సంక్షేమ కార్యక్రమాలు తిరిగి ప్రారంభిస్తాం.

**బిసిలకు రక్షణకు ప్రత్యేక చట్టం తెస్తాం!**

బీసీలకు బ్యాక్ బోన్ విరిచాడు దొంగబ్బాయ్ జగన్. పేరుకే బీసీ కార్పొరేషన్లు ఏర్పాటు చేసారు. నిధులు కేటాయించలేదు. స్థానిక సంస్థల ఎన్నికల్లో 10 శాతం రిజర్వేషన్ కట్ చేసి 16,500 మందిని పదవులకు దూరం చేసాడు. బీసీలను అక్రమ కేసులు పెట్టి వేధిస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 26 వేల అక్రమ కేసులు బీసీల పై పెట్టాడు. అందుకే బీసీల భద్రత కోసం ప్రత్యేక బీసీ రక్షణ చట్టం తీసుకొస్తాం. బీసీలకు శాశ్వత కుల ధృవ పత్రాలు అందిస్తాం. బీసీలమని ఆరు నెలలకోసారి కుల ధృవపత్రాలు తీసుకోవాల్సిన దుస్థితి లేకుండా చేస్తాం. మొబైల్ లో ఒక్క బటన్ నొక్కగానే ఇంటికి బిసి కుల ధృవ పత్రాలు వచ్చే ఎర్పాటు చేస్తాం. అవి శాశ్వత కుల ధృవ పత్రాలు గా ఉపయోగపడేలా చట్టం లో మార్పులు తీసుకొస్తాం. దామాషా ప్రకారం బీసీ ఉపకులాలకు నిధులు, రుణాలు ఇస్తాం. రెడ్డి సోదరులు కూడా ఆలోచించండి. మీరు కోట్లు ఖర్చు చేసి జగన్ ని గెలిపించుకున్నారు. మీకు ఇప్పుడు వైసిపి లో కనీస గౌరవం దక్కుతుందా. ఒక్క టిడిపి లోనే అందరికి గౌరవం దక్కుతుంది.

**ఆళ్లగడ్డలో లూటీ నాని లీలలు**

ఆళ్లగడ్డను అద్భుతంగా అభివృద్ధి చేస్తాడని మీరు 2019 ఎన్నికల్లో గంగుల బ్రిజేంద్ర రెడ్డి అలియాస్ గంగుల నాని ని మీరు భారీ మెజారిటీ తో గెలిపించారు. అతనో చేతగాని ఎమ్మెల్యే. ఆళ్లగడ్డను అడ్డంగా దోచుకోవడం తప్ప చేసింది ఏమైనా ఉందా? అందుకే ఆయన పేరు మార్చాను. ఆయన గంగుల నాని కాదు లూటీ నాని. లూటీ నాని గారి స్వయంగా ఇంటినే సెటిల్మెంట్ డెన్ గా మార్చేసుకున్నాడు. ఆళ్లగడ్డ లో ఐ ట్యాక్స్ అంటే అందరికి బాగా తెలుసు. మహిళల్ని మనం గౌరవించాలని పేరు చెప్పడం లేదు. కానీ ఐ ట్యాక్స్ తో మీరు పడుతున్న ఇబ్బందులు అన్ని నాకు తెలుసు. ఇసుక, ఎర్రమట్టి, కాంట్రాక్టులు, లిక్కర్ దందా, అక్రమ బియ్యం రవాణా...ఇలా ప్రతి దాంట్లో లూటీ చేస్తూ లూటీ నాని దాదాపు 200 ఎకరాలు కొన్నాడని వైసిపి నాయకులు, కార్యకర్తలే మాట్లాడుకుంటున్నారు. లూటీ నాని అనుచరుడు రాఘవేంద్రారెడ్డి రామతీర్థం కొండలను తవ్వేసి ఎర్రమట్టి అక్రమ రవాణా చేస్తున్నాడు. ఆళ్లగడ్డలో ఇసుక డిపో పెట్టారు. 8 వేల టన్నుల ఇసుకను దోచేసారు. లూటీ నాని అనుచరులు ఎర్రచందనం అక్రమ రవాణా చేస్తున్నారు. సిరువెళ్ల మండలంలో లూటీ నాని, ఆయన అనుచరులు భూకబ్జాలు, ల్యాండ్ సెటిల్మెంట్స్ కి పాల్పడుతున్నారు. ఇటీవల రైతులు పురుగుమందు డబ్బాలతో ఆందోళనకు దిగారు. బోయలకుంట్ల గ్రామంలో ఓ బ్రాహ్మణుడి భూమిని ని లాక్కొని రైతు భరోసా కేంద్రం కట్టారు. లూటీ నాని, అనుచరులు కలిసి ఆళ్లగడ్డను అక్రమ బియ్యం రవాణాకు అడ్డాగా మార్చేసారు. లూటీ నాని, అనుచరులు కలిసి మున్సిపాలిటీ సెస్ పేరుతో ప్రజల్ని దోపిడీ చేస్తున్నారు.

**దేవుడ్ని కూడా వదలని నాని**

ఆఖరికి దేవుడ్ని కూడా వదలలేదు లూటీ నాని అహోబిలం లక్ష్మి నరసింహ స్వామి ఆలయం దందా చేస్తున్నారు. అహోబిలం లక్ష్మి నరసింహ స్వామి ఆలయంలో పెత్తనం చెయ్యాలని వైసిపి ప్రభుత్వం



ప్రయత్నిస్తే సుప్రీం కోర్టు మొట్టికాయలు వేసింది. సిరువెళ్లలో పేరుకే దళిత సర్పంచి.. అక్కడ పెత్తనం అంతా ఎమ్మెల్యే అనుచరులదే. వారి వేధింపులకు ప్రజలు భయపడిపోతున్నారు. లూటీ నాని అభివృద్ధి చెయ్యడు వేరే వాళ్ళు చేసినవి ఉంచడు. ఆళ్లగడ్డలో దివంగత భూమా నాగిరెడ్డి ప్రయాణికుల కోసం బస్ షెల్టర్ కడితే.. ఆయనకు పేరు వస్తుందని డ్రైనేజీ నిర్మాణం పేరుతో బస్ షెల్టర్ కూల్చారు. జగన్ పాలనలో నిధులు లేక అభివృద్ధి చేయలేకపోతున్నాం అని మున్సిపల్ ఛైర్మెన్ ప్రతి సమావేశంలో అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఆళ్లగడ్డను లూటీ చెయ్యడంలో ఉన్న శ్రద్ధ నిధులు తేవడం పట్ల పెట్టలేదు లూటీ నాని.



**జగన్ ఇచ్చిన హామీలు ఏమయ్యాయి?**

జగన్ పాదయాత్రలో భాగంగా ఆళ్లగడ్డకు వచ్చినప్పుడు అనేక హామీలు ఇచ్చాడు. నియోజకవర్గంలో తాగునీటి సమస్య లేకుండా చేస్తానని హామీ ఇచ్చాడు. కేసి కెనాల్, తెలుగుగంగ నుండి చివరి ఆయకట్టు వరకూ రైతులకు నీరుఅందిస్తాం అని హామీ ఇచ్చాడు. ఇచ్చిన ఏ ఒక్క హామీ నిలబెట్టుకోలేదు. ఆళ్లగడ్డను అభివృద్ధి చేసింది టిడిపి. నియోజకవర్గాన్ని 2వేల కోట్లతో అభివృద్ధి చేసాం. సాగు, తాగునీటి ప్రాజెక్టులు, పేదలకు టిడ్కో ఇళ్లు, రోడ్ల విస్తరణ, గ్రామాల్లో సిసి రోడ్లు, స్కూల్ భవనాలు కట్టించింది టిడిపి. నియోజకవర్గంలో రోడ్లు లేక ప్రజలు నరకయాతన పడుతున్నారు. ఆఖరికి రోడ్డు బాగుచెయ్యాలి అని రుద్రవరం మండలంలో రైతులు కోర్టులో కేసు వేసారంటే ఎంత దారుణమో అర్థం చేసుకోండి. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే నియోజకవర్గంలో రోడ్లు వేస్తాం. ఆళ్లగడ్డ టౌన్ లో టిడిపి హయాంలో నిర్మించిన టిడ్కో ఇళ్లు నాలుగేళ్లు అయినా లబ్దిదారులకు పంపిణీ చెయ్యలేదు.

**రాజోలి నిర్వాసితులకు పరిహారం ఏమైంది?**

కడప జిల్లా దువ్వూరు వద్ద రాజోలి జలాశయం నిర్మాణం కోసం జగన్ శంకుస్థాపన చేసారు. దీని వలన ఆళ్లగడ్డ నియోజకవర్గం చాగలమర్రి మండలం రాజోలి, గుట్లూరు గ్రామాల్లో 600 ఎకరాలు ముంపుకు గురి అవుతున్నాయి. ఒక్క పైసా పరిహారం ఇవ్వలేదు. పనులు ప్రారంభించలేదు. కుందూ విస్తరణ పనులు నిధులు లేక బిల్లులు ఇవ్వకపోవడంతో మధ్యలోనే వదిలేశారు. ఇప్పటికే తవ్విన మట్టిని వైసీపీ నాయకులు అక్రమంగా తరలించి సొమ్ము చేసుకున్నారు. తొల్లవాగు రిజర్వాయరు నుంచి ఆళ్లగడ్డ పట్టణ సహా ఆళ్లగడ్డ, రుద్రవరం మండలాల్లో 41 గ్రామాలకు తాగునీరు అందించే రక్షిత మంచినీటి పథకానికి నిర్వహణ నిధులు లేక ఆళ్లగడ్డకు తప్పా ఒక్క గ్రామానికి తాగునీరు ఇవ్వడం లేదు. సిరువెళ్లలో టీడీపీ హయాంలో రూ.2 కోట్లతో ప్రభుత్వ ఉర్దూ ఉన్నత పాఠశాల పక్కా భవనాల నిర్మాణం ప్రారంభిస్తే వైసీపీ వచ్చాక నాలుగేళ్లు అయినా పూర్తి చేయలేదు.

**అధికారంలోకి వచ్చిన వెంటనే కెసి కెనాల్ లైనింగ్ పనులు**

ఆళ్లగడ్డ నియోజకవర్గం ప్రధాన నీటి వనరు కేసీ కాలువ. సీసీ లైనింగ్ పనులు చేయకపోవడంతో చివరి ఆయకట్టుకు సాగునీరు అందడం లేదు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే పూర్తి చేస్తాం. ఆళ్లగడ్డలో శిల్పకళ మ్యూజియం రూ.2.13 కోట్లతో టీడీపీ ప్రభుత్వంలో చేపడితే ఈ ప్రభుత్వం ఆపేసింది. ఇండోర్ స్టేడియం నిర్మాణం రూ.1.25 కోట్లతో చేపడితే ఆపేశారు. అర్జునాపురం రోడ్డు కోసం రూ.1.25 కోట్లు టీడీపీ ప్రభుత్వం మంజూరు ఈ ప్రభుత్వం చేపట్టలేదు. వైసిపి ప్రభుత్వం ఆపేసిన అన్ని పనులు పూర్తి చేస్తాం. టిడిపి హయాంలో 112 కోట్లతో ప్రతి ఇంటికి తాగునీటి కుళాయి ఏర్పాటు చెయ్యాలి అనే ఉద్దేశంతో పనులు ప్రారంభిస్తే వైసిపి ఆపేసింది. టిడిపి వచ్చిన వెంటనే ప్రతి ఇంటికి తాగునీటి కుళాయి ఏర్పాటు చేస్తాం. ఆళ్లగడ్డ మున్సిపాలిటీ ని అభివృద్ధి చెయ్యడం తో పాటు ప్రభుత్వం ఆసుపత్రిని అభివృద్ధి చేస్తాం. ఆళ్లగడ్డ నియోజకవర్గం లో పేదల కోసం టిడిపి హయాంలో 3 వేల ఇళ్లు కడితే వాటిని లబ్దిదారులకు ఇవ్వకుండా వేధించింది జగన్ ప్రభుత్వం. ఇప్పుడు సిగ్గులేకుండా టిడిపి హయాంలో నిర్మించిన ఇళ్లకి వైసిపి రంగులు వేసుకుంటున్నారు.

**టిడిపి కేడర్ ను వేధించే వాళ్లను వదలం**

ఆళ్లగడ్డను అభివృద్ధి చేసిన భూమా కుటుంబాన్ని జగన్ వేధిస్తున్నాడు. తల్లి, తండ్రి లేని పిల్లల్ని జగన్ ఇబ్బంది పెడుతున్నాడు. త్వరలోనే మన ఆడపులి బయటకు వస్తుంది. ఎన్ని ఇబ్బందులు పెట్టినా అఖిల ప్రియ మీ కోసం పోరాడుతూనే ఉంటుంది. మీ తరపున పోరాడుతున్న విఖ్యాత్ రెడ్డి మీద కేసులు పెట్టి వేధించారు. టిడిపి నాయకుల్ని, కార్యకర్తల్ని వేధించిన ఏ ఒక్కరిని వదలం. అందరికి వడ్డీతో సహా చెల్లిస్తాం. ఆళ్లగడ్డ లో ఉన్నా అమెరికాలో ఉన్నా తీసుకొచ్చి లోపలేస్తాం. 2019 లో ఉమ్మడి కర్నూలు ప్రజలు 14 ఎమ్మెల్యే సీట్లు, రెండు ఎంపీ సీట్లు వైసిపి కి ఇచ్చారు. కనీసం ఒక్క అభివృద్ధి కార్యక్రమం అయినా చేసారా? టిడిపి చేసిన దాంట్లో 10 శాతం కూడా చెయ్యలేదు. కర్నూలు కి టిడిపి చేసింది ఏంటో? వైసిపి నాయకులు చేసింది ఏంటో చర్చకు సిద్ధం అని సవాల్ చేస్తే వైసిపి వాళ్లు పారిపోయారు.



# జర్మనీలో ఘనంగా ఎన్టీఆర్ శతజయంతి వేడుకలు

## టీడీపీ నేతలు ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్, చింతమనేని ప్రభాకర్

జర్మనీలోని వివిధ ప్రాంతాలలో స్థిరపడ్డ తెలుగు ప్రవాస భారతీయులు ఫ్రాంక్ఫర్ట్ నగరంలో ఎన్నారై టీడీపీ జర్మనీ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ శతజయంతి వేడుకలు ఈ నెల 20వ తేదిన మినీ మహానాడు 2023 వేదికగా జయప్రదంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళలు, పిల్లలు పెద్ద సంఖ్యలో పాల్గొని సందడి చేశారు. ఈ వేడుక ద్వారా ఎన్టీఆర్ గొప్పదనాన్ని మరియు తెలుగు ప్రజలకు ఆయన చేసిన సేవలను గుర్తుచేసుకున్నారు. తెలుగు సినీ మరియు రాజకీయ రంగాలలో అయన సాధించిన గొప్ప విజయాలను వక్తలు ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. ఈ వేడుకలకు టీడీపీ మాజీ శాసనసభ్యులు ధూళిపాళ్ల నరేంద్ర, చింతమనేని ప్రభాకర్ జూమ్ మీటింగ్ ద్వారా హాజరయ్యి తమ సందేశాన్ని అందించారు. స్వర్గీయ నందమూరి తారక రామరావు తెలుగు ఆత్మగౌరవానికి ప్రతీక అని వారు కొనియాడారు. తెలుగుదేశం జర్మనీ అధ్యక్షుడు పవన్ కుర్రా చొరవతో ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ విగ్రహ ఆవిష్కరణ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అనంతరం మహానాడు కమిటీ సభ్యులు మాట్లాడుతూ గత ఏడాది ఎన్నారై టీడీపీ జర్మనీ విభాగం చేసిన సేవా కార్యక్రమాలను వివరించారు. వారికి అనుబంధంగా విద్యార్థి విభాగం మరియు మహిళా విభాగంలను ఏర్పాటు చేసుకోవాలని ఈ సందర్భంగా తీర్మానం చేశారు. వచ్చే







ఎన్నికల్లో టీడీపీ అధికారంలోకి తీసుకురావడానికి తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని ఈ వేడుకకు హాజరైన ఆహ్వానితులచే ప్రతిజ్ఞ చేయించారు. వేడుకకు హాజరైన తెలుగు వారి చక్కటి తెలుగు భోజనం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కూచిపూడి కళాకారిణి శ్రీమతి హరిప్రియ చేసిన నృత్యం, చిన్నారులు శాన్వి, అనన్య పాడిన తెలుగు పాటలు, చిన్నారి నిఖిత చేసిన నృత్యం అందరిని అలరించాయి. ఈ వేడుకను విజయవంతంగా నిర్వహించిన మహానాడు కమిటీ సభ్యులైన పవన్, శివ, సుమంత్, నరేష్, వెంకట్, టిట్టు, అనిల్, వంశీ దాసరి, నీలిమ, అఖిల్, సాయి గోపాల్, రాంబాబు, వంశీ ఉండవల్లి, వంశీ నర్రా, మనోజ్, శ్రీ గణేష్‌లను అతిథులు ప్రత్యేకంగా అభినందించారు.

---

# అమెరికా బే ఏరియాలో ఘనంగా ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలు







అమెరికాలోని బే ఏరియాలో ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలను అక్కడి ఎన్ఆర్ఐ టీడీపీ నేతలు ఘనంగా నిర్వహించారు. మిల్పిటాస్ నగరంలోని ఇండియా కమ్యూనిటీ సెంటర్‌లో నిర్వహించిన ఈ వేడుకలకు ముఖ్య అతిథి మిల్పిటాస్ నగర డిప్యూటీ మేయర్ శ్రీమతి ఎవెలిన్ చూవా పాల్గొన్నారు. కార్యక్రమం మొదటిగా కౌన్సిల్ జనరల్ ఆఫ్ ఇండియా ప్రతినిధి డాక్టర్ నాగేంద్ర ప్రసాద్, ముఖ్య అతిధులు తెలంగాణ రాష్ట్ర హైకోర్టు జస్టిస్ వేణు గోపాల్, కోమటి జయరామ్, వెంకట్ కోగంటి తదితరులు జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం మిల్పిటాస్ నగర డిప్యూటీ మేయర్ శ్రీమతి ఎవెలిన్ చూవా మాట్లాడుతూ... మే 28వ తేదిన ఎన్టీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకుని మిల్పిటాస్ నగరంలో ప్రత్యేకంగా వేడుకలు నిర్వహిస్తామని తెలిపారు. అందుకు సంబంధించిన అనుమతి పత్రాలను జయరామ్ కోమటి, వెంకట్ కోగంటిలకు అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ నాగేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ... తెలుగువారి ఆత్మ గౌరవం, ఆత్మాభిమానం ప్రపంచానికి తెలియజేసిన గొప్ప వ్యక్తి ఎన్టీఆర్ అని, ఆయన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. సినీ, రాజకీయాల్లో తనదైన ముద్ర వేసిన ఎన్టీఆర్... ముఖ్యమంత్రిగా ఎన్నో ప్రజా సేవ కార్యక్రమాలు చేపట్టారని తెలిపారు. ఈ ఉత్సవాలకు ప్రత్యే అతిథిగా హాజరైన తెలంగాణ రాష్ట్ర హైకోర్టు జస్టిస్ వేణుగోపాల్ మాట్లాడుతూ... ఎన్టీఆర్‌ను రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ ప్రేమిస్తారని, ఆయన ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు ఈనాటి ప్రభుత్వాలు సైతం కొనసాగిస్తున్నాయని తెలిపారు. ఎన్టీఆర్ అంటే ఒక శక్తి అని... ఆయన వేసిన బాటలు నేటి తరానికి ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. జయరామ్ కోమటి మాట్లాడుతూ.... ఎన్టీఆర్ శత జయంతి వేడుకలు గత సంవత్సరం మే 28 నుంచి అమెరికాలో 12 నగరాలలో చేపట్టడం జరిగిందన్నారు. ఈ సంవత్సరం మే నెలలో 20, 21, 27, 28 తేదీలలో ప్రపంచ వ్యాప్తంగా 100 నగరాలలో అన్నగారి పుట్టిన రోజు వేడుకలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బహుశా ప్రపంచ చరిత్రలో ఇదో మైలురాయిలా మిగిలిపోతుందని వ్యాఖ్యానించారు. వెంకట్ కోగంటి మాట్లాడుతూ... అట్టడుగు వర్గాలకు సైతం రాజకీయ ప్రయోజనాలు కల్పించిన మహోన్నతుడు ఎన్టీఆర్ అని... పటేల్ పట్వారి వ్యవస్థను రద్దు, బీసీలకు చట్టసభల్లో అవకాశాలు, స్త్రీలకు ఆస్తి హక్కు, రూ.2లకే కిలో బియ్యం, సింగిల్ విండో విధానం వంటి పథకాలు, సంస్కరణలు చేపట్టిన గొప్ప నాయకుడు ఎన్టీఆర్ అని కొనియాడారు. పేదవారికి కనీస అవసరాలైన కూడు, గూడు, గుడ్డ అందించి పేదలపాలిట ఆపద్బాంధవుడిగా నిలిచారని అన్నారు. శ్రీకాకుళం ఎంపీ రామ్మోహన్ నాయుడు జూమ్ కాల్ ద్వారా ఈ వేడుకలకు హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలుగు రాష్ట్రాలలో ఎన్టీఆర్ ఫోటోలను దేముడి ఫోటోలుగా ఇళ్లలో పెట్టుకుని పూజిస్తారని. అలాంటి గొప్ప నాయకుడు స్థాపించిన పార్టీలో తాను ఎంపీగా గెలవడం సంతోషంగా ఉందన్నారు. సినీ, రాజకీయాల్లో ధృవ తారగా వెలుగొందిన ఎన్టీఆర్... సామాజిక బాధ్యతను ఎప్పుడూ మర్చిపోలేదన్నారు. ప్రజలకు ఏ సమస్య వచ్చినా సహాయక చర్యలు చేపట్టి అందరి మన్ననలు పొందారని అన్నారు. తెలుగుదేశం పార్టీ అంటే నాయకుల్ని తయారు చేసే పార్టీ అని... పేదవాడికి ఏ అవసరమొచ్చిన ముందుండి స్పందించే ఏకైక పార్టీ తెలుగుదేశం అని అన్నారు. ఎన్టీఆర్ గొప్పతనాన్ని భవిష్యత్తు తరాలకు తెలియజేసేలా ఇప్పటి తరం పనిచేయాలని సూచించారు. 2024లో పార్టీ గెలుపే లక్ష్యం ఎన్ఆర్ఐలు తమవంతు బాధ్యత నిర్వర్తించాలని కోరారు. ఈ వేడుకల్లో భాగంగా నిర్వహించిన పలు సంస్కృతిక కార్యక్రమాలు అతిథుల్ని విశేషంగా ఆకట్టుకున్నాయి. ముఖ్యంగా శ్రీ ప్రసాద్ మంగిన ఆధ్వర్యంలో నిర్వహించిన సంగీత విభావరిలో గాయని గాయకులు ఆనాటి ఎన్టీఆర్ సినీ పాటలు పాడి అలరించారు. విద్యార్థి కార్తిక్ దానవీరశూరకర్ణలోని దుర్యోధన పాత్ర ధరించి నటించిన తీరు ఆహుతుల్ని కట్టిపడేసింది. శ్రీ వేణు ఆసూరి అనే ఎన్టీఆర్ వీరాభిమాని ఎన్టీఆర్ చాయా చిత్రాలను ప్రదర్శించి వాటి వైవిధ్యాన్ని వివరించారు.

# అమెరికా వాషింగ్టన్ డీసీలో ఘనంగా ఎన్టీఆర్ శతజయంతి వేడుకలు








తెలుగుదేశం పార్టీని తిరిగి అధికారంలోకి తీసుకురావడమే ఎన్టీఆర్‌కు నిజమైన నివాళి అని శ్రీకాకుళం టీడీపీ ఎంపీ కింజరాపు రామ్మోహన్‌నాయుడు అన్నారు. అమెరికాలోని వాషింగ్టన్ డీసీలో ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి తానా పూర్వాధ్యక్షులు సతీష్ వేమన అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా ఎంపీ కింజరాపు రామ్మోహన్ నాయుడు, ఎన్ఆర్ఐ టీడీపీ యూఎస్ఏ కోఆర్డినేటర్ జయరాం కోమటి, గుంటూరు మిర్చియార్డ్ మాజీ ఛైర్మన్ మన్నవ సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు. జ్యోతి ప్రజ్వలన చేసిన అనంతరం ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అంతకుముందు ఊరేగింపుగా ఎన్టీఆర్ విగ్రహాన్ని తీసుకొచ్చి సభలో కొలువుతీర్చారు. మహిళలు పసుపుపచ్చ చీరలు ధరించి, ర్యాలీగా తరలివచ్చి హారతులు ఇచ్చారు. ఈ వేడుకకు పరిమితికి మించి ఎన్టీఆర్ అభిమానులు వేలాదిగా తరలిరావడంతో పోలీసులు రంగప్రవేశం చేసి పరిస్థితిని చక్కదిద్దారు. ఉదయం 10 గంటలకే అభిమానులు పోటెత్తారు. కొన్ని మైళ్ళ వరకూ ట్రాఫిక్ లో ఇరుక్కున్నా చిన్నారులు సైతం సభాస్థలికి నడిచి చేరుకున్నారు. ఈ సందర్భంగా టీడీపీ ఎంపీ రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ.. చంద్రబాబు ముఖ్యమంత్రి కావాల్సిన చారిత్రక అవసరం ఎంతైనా ఉందన్నారు. ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలు ప్రపంచ వ్యాప్తంగా అంగరంగ వైభగంగా జరుగుతుం డటం మనందరికీ గర్వకారణం. బడుగు, బలహీనవర్గాలకు రాజ్యాధికారం కల్పించిన ఘనత ఆయనకే దక్కుతుంది. ఎన్టీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలే నేడు అందరికీ ఆదర్శం అయ్యాయన్నారు. ఎన్టీఆర్‌కు భారతరత్న ఇవ్వాలని యావత్ తెలుగుజాతి కోరుకుంటోందన్నారు. ఈ దిశగా కేంద్రం అడుగులు వేయాలన్నారు.

**జయరాం కోమటి మాట్లాడుతూ..** తెలుగువారున్న ప్రతిచోట, ప్రతినోట ఎన్టీఆర్ పేరే వినిపిస్తోంది. అమెరికాలోని 50 నగరాల్లో ఈ వేడుకలు ఘనంగా నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమాలన్నింటిని పుస్తకరూపంలో తీసుకువచ్చాం. దానిని 28వ తేదీన మహానాడు వేదికగా చంద్రబాబునాయుడు ఆవిష్కరిస్తారన్నారు.

**సతీష్ వేమన మాట్లాడుతూ..** ఎన్టీఆర్ మహా నాయకుడిగానే కాదు.. ఒక మహానటుడిగా తెలుగు ప్రజల నీరాజనాలు అందుకున్నారు. తెలుగుజాతి ఉన్నంతకాలం చరిత్ర పుటల్లో, జన హృదయాల్లో ఎన్టీఆర్ చిరస్మరణీయులే అని కొనియాడారు. ఎన్టీఆర్ స్వతహాగా భోజన ప్రియుడు కావడంతో 100 రకాల వంటకాలతో విందు భోజనాలు ఏర్పాటుచేశామన్నారు.

**మన్నవ సుబ్బారావు మాట్లాడుతూ...** సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్లంటూ నినదించిన వ్యక్తి ఎన్టీఆర్. సినీ, రాజకీయ రంగాల్లో అందనంత ఎత్తుకు ఎదిగి చరిత్ర సృష్టించారన్నారు. ప్రజల అభిమానమే ఊపిరిగా శ్వాసించిన రూపం. పోరాడే విప్లవ గీతమై, జనం గుండెచప్పుడైన ఆ మహనీయునికి ఘనంగా నివాళులు అర్పిస్తున్నామన్నారు.

**డా.నరేన్ కొడాలి మాట్లాడుతూ..** కృషి, పట్టుదలతో నేటి యువత కూడా ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. ఎన్టీఆర్ గొప్ప సంస్కరణ వాది అని, ఆయన సమయ పాలన, ఆత్మ గౌరవ నినాదం నేటికీ స్ఫూర్తిదాయకమన్నారు. ఆయన జాతీయ భావాలూ గల ప్రాంతీయ నాయకుడని కొనియాడారు.

**అధ్యక్షుడు సుధీర్ కొమ్మి మాట్లాడుతూ..** అన్నగారి స్ఫూర్తిని కొనసాగిస్తూ తెలుగు వారంతా ఒకరికి ఒకరం అని, అన్ని రంగాలలో సమిష్టిగా ముందుకు సాగుతామని తెలిపారు. పార్టీ ఉపాధ్యక్షుడు భాను మాగులూరి ఈ కార్యక్రమాన్ని సమన్వయపరిచారు. ఈ కార్యక్రమంలో వెంకటరావు మూల్పూరి, అనిల్ ఉప్పలపాటి, రవి అడుసుమల్లి, కార్తీక్ కోమటి, సుశాంత్ మన్నె, సాయి బొల్లినేని, యాష్ బొద్దులూరి, సుధా పాలడుగు, రామ్ చౌదరి ఉప్పుటూరి, యలమంచిలి చౌదరి, త్రిలోక్ కంతేటి, సత్య సూరపనేని, కిషోర్ కంచర్ల, నరేష్, చంద్ర మలావతు, రమేష్ గుత్త, మురళీ తదితరులు పాల్గొన్నారు. గతేడాది నుంచి అమెరికాలో ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాలు జరిగాయి. ఈ కార్యక్రమాల సమారాన్ని పుస్తకరూపంలో తీసుకురావడం జరిగింది. మన్నవ సుబ్బారావు రూపొందించిన ఈ సావనీర్‌ను ఆవిష్క రించారు. ఈ కార్యక్రమం విజయవంతంలో కీలకపాత్ర పోషించిన సతీష్ వేమనను అక్కడి టీడీపీ అభిమానులు సత్కరిందారు. ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలను పుర స్కరించుకుని కేక్ ను కట్ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

# డెలావేర్‌లో ఎన్టీఆర్ శతాధిక అభిమాన నీరాజన వెల్లువ

## స్వహస్తాలతో షడ్రుచుల వంటకాలు... ఆట పాటలతో సంబరాలు







తెలుగువారి ఆరాధ్య దైవం స్వర్గీయ శ్రీ నందమూరి తారకరామారావు శత జయంతి ఉత్సవాలను డెలావేర్ రాష్ట్రంలో ప్రవాస తెలుగువారు ఘనంగా జరుపుకున్నారు. ఉత్తర అమెరికాలోని 50 నగరాల్లో జరుగుతున్న అన్న ఎన్టీఆర్ శతవసంతాల సంబరాల్లో భాగంగా డెలావేర్ ఎన్నారై టీడీపీ కమిటీ అధ్వర్యంలో నిర్వహించిన సభకి శతాధిక అభిమాన కుటుంబాలు (100మందికి పైగా) షడ్రుచుల వంటకాలను తమ స్వహస్తాలతో తయారు చేసుకొచ్చి మరీ సభలో పాల్గొని సంబరాలు జరుపుకున్నారు. ముందుగా జ్యోతిప్రజ్వలన చేసి ప్రాంభోపన్యాసం చేశారు. డాక్టర్ వెలువోలు శ్యామ్ బాబు దంపతులతో మొదలైన కార్యక్రమం... సంధ్య వేళా వరకు అన్నగారి పౌరాణిక పద్యాలతో, సినిమా డైలాగులతో, ఆటపాటలతో పలు సాంస్కృతిక కార్యక్రమాలతో ఆసాంతం ఆనందంగా సాగింది. ఈ సందర్భంగా ఎన్టీఆర్ సేవలను నెమరువేసుకుంటూ, భారత ప్రభుత్వం తక్షణమే ఎన్టీఆర్‌కు భారతరత్న ప్రకటించాలని తీర్మానించారు. శంకరంబాడి సుందరాచారి రచించిన మా తెలుగుతల్లి పాటని భావయుక్తంగా ఆలపించిన కుమారి యశస్వి పొన్నగంటి బృందాని నిర్వాహకులు అభినందించారు. అదేవిధంగా ఎన్టీఆర్ చిత్రలేఖనలో ఉత్సాహంగా పాల్గొన్న బాలలు రిత్విక్ ఆలూరు, శ్రీరాజ్ పంచుమర్తి, తపస్వి గంట మరియు సమన్యు యెర్నేనిలకు బహుమతులు అందజేశారు.

అన్నగారి పాటలు, పద్యాలు, డైలాగులతో ఆహుతుల్ని అలరించిన శ్రీని మాలెంపాటి, శ్రీని చెన్నూరి, జ్యోతిష్ నాయుడు, లోకేశ్వరి దంపతులకీ, శ్రీ గురు మరియు శ్రీధర్, శ్రీలక్ష్మి దంపతులకి అభినందనలు తెలిపారు. కార్యక్రమం విజయవంతం కావడానికి సహాయ సహకారాలు అందించిన సురేష్ పాములపాటి, హరి తూబాటి, వెంకీ ధనియాల, హిమతేజ ఘంటా, కిషోర్ కుకలకుంట్ల, శ్రీకాంత్ గూడూరు, ఆర్ శ్రీకాంత్, రావు పంచుమర్తి, హేమంత్ యెర్నేని, అజిత్, వ్యాఖ్యాత సత్యా అట్లూరి,

వేడుకకు హాజరైన ప్రతి ఒక్కరికి నిర్వాహకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డెలావేర్ ఎన్నారై టీడీపీ కార్యాచరణ కమిటీ సభ్యులు సత్య పొన్నగంటి, శ్రీధర్ ఆలూరు, శివ నెల్లూరి, సుధాకర్ తురగ, చంద్ర ఆరె, విశ్వనాథ్ కోగంటి తదితరులు పాల్గున్నారు.

చైతన్యరథం

# అమెరికాలో జరగనున్న నాట్స్ మహాసభలకు రాజేంద్రప్రసాద్‌కు ఆహ్వానం

మే 26,27,28తేదీలలో అమెరికాలో న్యూ జెర్సీ నగరంలో "ఉత్తర అమెరికా తెలుగు సొసైటీ" (ఎన్ఏటీఎస్) అమెరికాలోని ప్రముఖ తెలుగు స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో జరగనున్న "అమెరికా జాతీయ తెలుగు సంబరాలు - 2023 - ఎన్ఏటీఎస్ జాతీయ మహాసభలకు" అతిథులుగా ఏపి పంచాయతీరాజ్ ఛాంబర్ రాష్ట్ర అధ్యక్షులు వై.వి.బి. రాజేంద్రప్రసాద్ ను మరియు ఇతర పంచాయతీరాజ్ ఛాంబర్ నాయకులను అమెరికా తెలుగు సంబరాలు - 2023 కన్వీనర్ అయిన శ్రీధర్ అప్ప సాని ఈ నాట్స్ మహాసభల కాన్ఫరెన్స్ అతిథులుగా పాల్గొనవలసిందిగా ఆహ్వానించినారు. ఈ సందర్భంగా ఆ జాతీయ కాన్ఫరెన్స్ "మన గ్రామం - మన బాధ్యత" అనే అంశం పైన ప్రత్యేకమైన సదస్సును ఏర్పాటు చేస్తున్నామని, ఆ సదస్సులో మీరు పాల్గొని గ్రామాల అభివృద్ధి గురించి, ఎన్ఆర్ఐ ల సహకారం గురించి పంచాయతీరాజ్ ఛాంబర్ నాయకులుగా మీరు ప్రసంగించి తమ, తమ స్వంత గ్రామాలలో అభివృద్ధి కార్యక్రమాలు చేయడానికి తమ నాట్స్ సంస్థ సభ్యులైన అమెరికన్ ఎన్ఆర్ఐలను ప్రోత్సహించి, గ్రామాల అభివృద్ధి కోసం ఈ నాట్స్ కన్వెన్షన్‌ను సద్వినియోగ పర్చుకోవాల్సిందిగా శ్రీధర్ అప్పసాని వ్రాసిన ఆహ్వాన లేఖలో రాజేంద్రప్రసాద్‌కి విజ్ఞప్తి చేసినారు.గ్రామాల అభివృద్ధి కోసం నాట్స్ కన్వీనర్ శ్రీధర్ ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగపర్చుకోవడానికి కృషి చేస్తామని, ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాలకు చెందిన మా పంచాయతీ రాజ్ ఛాంబర్ నాయకుల బృందం అమెరికా నాట్స్



కన్వెన్షన్ కు వెళ్లడానికి ప్రయత్నిస్తామని, మా గ్రామాల అభివృద్ధి కోసం అమెరికాలో ఉన్న ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాలకు చెందిన తెలుగు ఎన్ఆర్ఐల సహాయ సహకారాల్ని కోరుతామని రాజేంద్రప్రసాద్ పేర్కొన్నారు.

# దమ్ములేని దర్యాప్తు సంస్థ సీబిఐ ఎవరికోసం?

అవినీతి పరుల,హంతకుల,అక్రమార్కుల భరతం పట్టేందుకు 1963 ఏప్రియల్ 1వ తేదీన ఆల్ ఫూల్స్ డే నాడు సీబిఐ ఆవిర్భవించింది.రాను,రాను సీబీఐ పనితీరు అవినీతి,హంతకుల కేసులు విచారణను ఫూల్స్ చెయ్యడమే పనిగా పెట్టుకొన్నది.ఏటా రూ 900 కోట్లకు పైగా ప్రజాధనంతో నడుస్తున్న సీబీఐ రికార్డును గమనిస్తే నేడు వివేకాహత్య కేసులో అవినాష్ రెడ్డిని అరెస్టు విషయంలోఎంత నేల బారుగా అఘోరిస్తుందో బోదపడుతుంది .దేశంలో అత్యున్నత దర్యాప్తుసంస్థ వున్నది ఎవరి కోసం? ఇటువంటి దమ్ములేని దర్యాప్తు సంస్థ ఎవరి కోసం అని సామాన్య ప్రజలు సైతం ప్రశ్నిస్తున్నారు. అవినీతి పరులకు,హత్య కేసుల్లో నిందితులను అండగా నిలవడానికేనా? అవినీతి, హత్యల కేసుల్లో వేట కుక్క కావాల్సిన సీబీఐ అవినీతి పరులను, హంతకులను కాపాడటం ఏమిటి? పాలకుల రాజకీయ ప్రయోజనం చేకూర్చే పని ముట్టుగా తన స్థానాన్ని సుస్థిరం చేసుకొన్నది సిబిఐ. కేంద్ర ప్రభుత్వ పంజరంలో చిలుకగా సీబీఐ మారిందని కోర్టులు అనేక సార్లు మొట్టికాయలు వేసినా మార్పు లేదు. వివేకా హత్య తాలూకు ఆనవాళ్లు తుడిచి వెయ్యడంలోనూ, గుండెపోటు కథ అల్లడంలోనూ అవినాష్ కీలక పాత్ర అని కోర్టుకు నివేదించింది సీబీఐ.వివేకానంద రెడ్డి హత్య కేసులో అవినాశ్ రెడ్డి అరెస్టుపై హైకోర్టు సుప్రీంకోర్టుకు సీబీఐ పలు సందర్భాల్లో వెల్లడించింది. వివేకానంద రెడ్డి హత్యకేసులో విస్తృత కుట్ర కోణంపై దర్యాప్తు జరపాలని సాక్షాత్తూ సుప్రీంకోర్టే సీబీఐని ఆదేశించింది. మొదట అవినాశ్ ప్రధాన అనుచరుడు ఉదయ్‌కుమార్ రెడ్డిని సీబీఐ అధికారులు అరెస్టు చేసారు. ఆ తర్వాత అవినాష్ తండ్రి భాస్కర్ రెడ్డిని అరెస్టు చేయడంతో తర్వాత అరెస్టు అవినాశ్ రెడ్డిదే అని అందరు భావించారు ఈ పరిస్థితుల్లో అవినాశ్ అరెస్టుకు ఎలాంటి అడ్డంకులూ ఉండకూడదు. అయినా ఎప్పటి లాగానే అవినాష్ అరెస్టు విషయంలో ఉత్కంఠ కొనసాగడంలో ఆంతర్యం ఏమిటో అర్ధం కావడం లేదు. అవినాష్ రెడ్డి ని అరెస్టు చేస్తే ఆంధ్రప్రదేశ్ అట్టుడికి పోతుందా? ఆయనేమేనా గొప్ప ప్రజా నాయకుడా? అవినాష్ రెడ్డిని అరెస్టు చెయ్యడం సీబీఐ కి తలకు మించిన భారంగా పరిణమించిందా? సీబీఐ అవినాష్ రెడ్డిని అరెస్టు చెయ్యలేని అవసాన దశలో వున్నదా? అవినాష్ ను అరెస్టు చెయ్యడానికి సీబీఐ ఎందుకు ఆపసోపాలు పడుతుంది? సుప్రీంకోర్టు తీర్పు తర్వాత మూడు సార్లు సీబీఐ నోటీసులు ఇచ్చినా అవినాష్ రెడ్డి విచారణకు హాజరు కాలేదంటే సీబీఐ అంటే ఎంత లెక్కలేని తనమో అర్ధం అవుతుంది. అవినాష్ రెడ్డి అరెస్టు చెయ్యకుండా ఆయన అనుచరగణం అరాచకం చేస్తుంటే రాష్ట్ర పోలీసులు చోద్యం చూడటం ఏమిటి?పోలీసులు వున్నది ఎవరికోసం? అధికారంలో వున్నవారు ఉగ్రమార్గాన్ని వెతుక్కుంటే ఉంటే దానికి దీటైన జవాబు ఇవ్వాల్సిన బాధ్యత సీబీఐ కి లేదా? అవినాష్ రెడ్డి అరెస్టు విషయంలో సీబీఐ దాగుడు మూతలు ఆడుతున్నట్లు అర్ధం అవుతుంది.అవినాష్ రెడ్డి అరెస్టు విషయంలో అడ్డంకులు లేకపోయినా సీబీఐ ఆ దిశగా అడుగులు వేయకపోవడంతో ఏవో అదృశ్య శక్తులు అడ్డుకొంటున్నాయన్న అనుమానం కలుగుతుంది.ప్రతి పక్షాలు కాలు కదిపినా,నోరు మెదిపినా కేసులు,ఆంక్షలతో అణచి వేస్తున్న పోలీసులు అడుగడుగునా అధికార పక్షానికి మడుగు లొత్తుతూ వారి సేవలో పునీతమవుతున్నారు.జగన్ దుష్పరిపాలనలో ఏపీలో పోలీసు వ్యవస్థ ఎంతగా దిగజారిందో ఈ మధ్య సుప్రీంకోర్టు వ్యాఖ్యలే సాక్ష్యం.ఒకప్పుడు ఆంధ్రప్రదేశ్ పోలీసులకు దేశవ్యాప్తంగా మంచిపేరుంది. గజదొంగలు, ఖునీకోరులను ఒంటిపై ఈగైనా వాలకుండా కాచుకోవడానికేనా పోలీసులు వున్నదని సామాన్యులు ప్రశ్నిస్తున్నారు. జగన్ అధికారంలోకి వచ్చింది మొదలు చట్టాన్ని చేతుల్లోకి తీసుకొని పై వారి ఆదేశాల అనుసారం పోలీసులు ప్రత్యేక అజెండా అమలు చేస్తున్నారు.అవినాష్ రెడ్డి అరెస్టు కాకపోవడానికి బిజెపి -వైసీపీ మధ్య అనుభందం కూడా ఒక కారణం అని ప్రజలే అంటున్నారు. చట్టం ముందు అందరు సమానమే అన్న సూక్తి అవినాష్ రెడ్డి విషయంలో ఎందుకు అమలు కావడం లేదు అంటున్నారు ప్రజలు.ఈ డీ,సీబీఐ కేసులే కాదు బాబాయి వివేకా హత్య కేసులలోనూ అండగా నిలుస్తున్నది కేంద్ర ప్రభుత్వం.వివేకానంద రెడ్డి హత్యకు కారకులు ఎంపీ అవినాష్ రెడ్డి,ఆయన తండ్రి బాస్కర్ రెడ్డి ని సీబీఐ అరెస్టు చేసి, అవినాష్ రెడ్డిని అరెస్టు చేయాలని సీబీఐ అధికారులు అనుకొన్నా అది జరగ లేదంటే ఇందులో కూడా కేంద్ర పెద్దల సూచనల మేరకే సీబీఐ వ్యవహరిస్తున్నట్లు అర్ధం అవుతుంది. కేంద్రం తో జగన్ అనుభంధ ఫలితమే అని చెప్పాలి. రాష్ట్రానికి కేంద్రం ఏమి ఇవ్వక పోయినా తనకేసులు,అవినాష్ రెడ్డి కేసుల కోసం రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టు పెడుతూ కేసులనుంచి ఉపశమనం పొందుతున్నారు .సిబిఐ కేంద్ర ప్రభుత్వ పంజరంలో చిలుకలా వ్యవహరిస్తూ ప్రధాన కేసులన్నింటినీ నీరుకారుస్తున్నది . ఇది కేంద్రంతో జగన్ అనుభంధం ఫలితమే అని చెప్పాలి. దేశంలో రాజకీయ నేతల ప్రమేయం ఉన్న నేరాల్లో వ్యవస్థల పనితీరు ప్రజల్లో అనేక అనుమానాలకు తావిస్తున్నది. డబ్బు, పలుకుబడి, అధికారం ఉన్న వారికి ఒక విధంగా,సామాన్యుల విషయంలో మరో రకంగా వ్యవస్థల పనితీరు ఉందన్న అభిప్రాయం ప్రజల్లో బలంగా వుంది. దానికి జగన్ రెడ్డి,అవినాష్ రెడ్డి కేసులే ఉదాహరణ. వ్యవస్థల్ని రాజకీయంగా దుర్వినియోగం చేస్తున్నారన్న భావన ప్రజల్లో పెరిగిపోతోంది.ఇది దేశానికి ఎంత మాత్రం మంచిది కాదు.అవినీతి పరులకు,హంతకులకు శిక్షలు వెయ్యడంలో సీబీఐ విశ్వసనీయత పాతాళానికి నెట్టబడింది. దేశ అత్యున్నత దర్యాప్తు సంస్థగా పేరుగడించిన సీబీఐ నేడు దమ్ములేని దర్యాప్తు దిగజారిపోవడం బాధాకరం. నిత్యం అరిచే పిల్లి ఎలుకలను పట్టదట. ఆ చందంగానే సీబీఐ,ఈడీ వంటి దర్యాప్తు సంస్థలు కూడా అవినీతి పరులను,హంతకులను పట్టుకొని వారిపై అభియోగాలు నిరూపించి శిక్షలు వెయ్యడమే ఆలస్యం అన్నట్లు మొదట హడావుడి చేస్తాయి. కానీ తరువాత వారు చేపట్టిన కేసులు ఏ దశలో ఉన్నాయో,ఏ తీరానికి చేరుతున్నాయో ఎవరికీ తెలియదు. తాము ఏదో చేస్తున్నట్లు ప్రజలను ఏ మార్చడంలో మాత్రం సీబీఐ,ఈడీ లు ఆరితేరాయి. ఎక్కడ కుంభకోణం బయట పడినా, ప్రముఖుల హత్యలు జరిగినా సీబీఐ,ఈడీ లు తెరపైకి వస్తాయి. తర్వాత ఏళ్ల తరబడి ఆ కేసులు సాగదీస్తున్నారు.ఈ లోగా అవినీతి పరులు,హంతకులు బెయిల్ పై బయటకు వస్తున్నారు.ధర్మ విజేతలుగా ఊరేగుతున్నారు. మూర్తీ భవించిన ధర్మ ప్రభువులుగా రాజకీయ పార్టీలు పెట్టి సంక్షేమ రాజ్య విధాతలుగా ప్రచారం చేసుకొని అధికార పీఠాలు ఎక్కి తాము దిగమింగిన జనం సొమ్ముతోనే న్యాయ పోరాటం చేస్తున్నారు. దర్యాప్తు సంస్థల అసమర్ధత,అలసత్వం,రాజకీయ జోక్యం కారణంగా దేశం,రాష్ట్రం,అవినీతి పరులకు,హంతకులకు స్వర్గధామంగా వర్ధిల్లుతున్నాయి. వివేకానంద రెడ్డి దారుణ హత్యకేసులో పాత్రధారులు ఎవరో,సూత్ర దారులు ఎవరో ఇప్పటికే రుజువు అయినందున దోషులను కఠినంగా శిక్షించాల్సిన బాధ్యత సీబీఐ పై వుంది. వివేకా హత్య కేసులో నిందితులను అరెస్టు చేసి సీబీఐ తన విశ్వసనీయతను నిరూపించుకోవాల్సి వుంది.లేకుంటే సీబీఐ దర్యాప్తు సంస్థను మూసివేయడం మంచిది.



నీరుకొండ ప్రసాద్

# అవినాష్ వ్యవహారంపై గవర్నర్‌ను కలిసిన టిడిపి నేతలు

కేంద్ర ధర్యాప్తు సంస్థ అయినా సీబిఐ అంటే అందరూ భయపడతారని. కాని ఆంధ్రప్రదేశ్ విషయానికొస్తే అధికారంలోని ఉన్న వైసిపిని చూస్తే సీబిఐ బెదిరిపోతుందని టిడిపి నాయకులు ఆరోపించారు. మంగళ వారం టీడీపీ పొలిట్ బ్యూరోసభ్యులు బొండా ఉమామహేశ్వరరావు. వర్లరామయ్య. మాజీమంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్. శాసనసభ్యులు గద్దె రామ్మోహన్ రావు అవినాష్ రెడ్డిపై గవర్నరుకు ఫిర్యాదు చేశారు. గవర్నర్ అబ్దుల్ నజీర్ ను కలిసిన అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ దేశంలో ఎక్కడాలేని పరిస్థితిని ఏపీలో చూస్తున్నాం. వైసీపీని చూసి సీబీఐ భయపడటమేంటి? : శ్రీ బొండా ఉమామహేశ్వరరావు అన్నారు. "జగన్మోహన్ రెడ్డి చిన్నాన్న వివేకానంద రెడ్డి హత్యకేసు ఎన్నో మలుపులు తిరుగుతోంది. సీబీఐ విచారణలో విస్తుగొలిపే వాస్తవాలు బయటకు వస్తున్నాయి.వివేకానందరెడ్డిహత్యజరిగిన ప్పుడు అవినాశ్ రెడ్డి సాక్ష్యాలు రూపుమా పడానికి ప్రయత్నించాడని. అతనే కీలకముద్దాయు ని సీబీఐ తేల్చింది. తన బాగోతం బయటపడినవెంటనే. అవినాశ్ రెడ్డి ముందస్తుబెయిల్ కోసం హైకోర్టుని. సుప్రీంకోర్టుని ఆశ్రయించాడు. వందల కోట్లు ఇప్పటివరకు ఖర్చుపెట్టాడు. ఆ డబ్బంతా అవినాశ్ రెడ్డికి ఎక్క డినుంచి వచ్చాయి. విచారణకురావాలని సీబీఐ ఇప్పటికి మూడుసార్లు నోటీసులిస్తే వెళ్ల కుండా, తల్లిని అడ్డుపెట్టుకొని కొత్తనా టకానికి తెరలేపా డు. ఇదంతా తాడేపల్లి ప్యాలెస్ ఆడిస్తున్న డ్రామానే.

తాడేపల్లి ప్యాలెస్ ఆదేశాలప్రకారమే రాష్ట్ర పోలీస్ వ్యవస్థ హత్యకేసులో ముద్దాయిని కాపాడటానికి ప్రయత్నిస్తోంది. ఈ విషయమే గవర్నర్‌కి తెలియ చేశామన్నా రు. ఆకురౌడీలు బెదిరిస్తే పోలీసులు తిరోగమిస్తారా? టీడీపీనేతల్ని, టీచర్లని, ఇతరప్రతిపక్షాలను నిరోధించిన పోలీసులు రౌడీలు, అల్లరిమూకల్ని కట్టడిచేయలేరా? సీబీఐ పరిస్థితి ఏపీలో ఇంతదయనీయంగా ఎందుకు మారిందని కేంద్రాన్ని ప్రశ్నిస్తున్నాం శ్రీ వర్లరామయ్య ఆరోపించారు.

సీబీఐని చూసి స్థానికపోలీసులు కంగారుపడాలి. కానీ జగన్మోహన్ రెడ్డినాయకత్వంలో స్థానిక పోలీస్ యంత్రాంగం సీబీఐని బెదిరిస్తోంది. పోలీసులు ఆకురౌడీలు, అల్లరిమూకల్ని కట్టడిచేయలేరా? రోడ్లపైకి వచ్చిన టీడీపీనేతలు, వేలాదిమంది టీచర్లను, ఇతరప్రతిపక్షాలను నిరోధించిన పోలీసులు ఇప్పుడు వైసీపీకిరాయి మూకల్ని కట్టడిచేయలేక పోయారా? పోలీసులే సీబీఐ అధికారులపై కేసులుపెడుతున్నారు. దర్యాప్తు అధికారిని అరెస్ట్ చేయడానికియత్నించారు. సీబీఐపరిస్థితి ఇంత దయనీయంగా మారడానికి కారణమేంటని కేంద్రాన్ని అడుగుతున్నా. ఈరాష్ట్రంలోనే సీబీఐఇలాఉందా.. మిగతారాష్ట్రాల్లో కూడా ఇదేపరిస్థితా? పశ్చిమబెంగాల్లో మినిస్టర్ ను అరెస్ట్ చేసినప్పుడు సీబీఐబాగానే పనిచేసిందే. ఢిల్లీలో ఉపముఖ్యమంత్రి మనీశ్ సిసోడియాను కార్లోవెళ్లి వెంటనే లాక్కొచ్చారే. గతంలో కేంద్రమంత్రిగాఉన్న రాజాను నలుగురు అధికారులు వెళ్లి లాక్కొచ్చారే. నిన్నగాకమొన్న కర్ణాటకలో మంత్రిని అరెస్ట్ చేశా రే.

ఇంతచేసిన సీబీఐ ఏపీలో వివేకాహత్యకేసులో ముద్దాయిగాఉన్న అవినాశ్ రెడ్డిని అరెస్ట్ చేయడానికి ఎందుకు మీనమేషాలు లెక్కిస్తున్నారు? వందలమంది కార్లలో వచ్చి సీబీఐని అడ్డుకునేవరకు పోలీసులు ఏంచేశారు? రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలను ఆధారాలతో సహా గవర్నర్ దృష్టికి తీసుకెళ్లాము. మేంచెప్పినవాటిపై ఆయన ఆశ్చర్యపోయారు. జాతీయ స్థాయిమీడియాలో వచ్చినకథనాలను పరిగణనలోకి తీసుకోవా లని గవర్నర్‌ని కోరామన్నారు."

# రాజమండ్రిలో మహానాడు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

## మాజీ మంత్రి నక్కా ఆనంద్‌బాబు





వేమగిరి సమీపంలోని జాతీయ రహదారిని ఆనుకుని ఉన్న రత్నా ప్లాస్టిక్స్ ఫ్యాక్టరీ పక్కన ఉన్న మైదానంలో ఈ నెల 27, 28 తేదీల్లో జరగనున్న తెలుగుదేశం పార్టీ పెద్ద పండుగ మహానాడు కార్యక్రమానికి సంబంధించి మన బాపట్ల పార్లమెంట్ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా మాజీ మంత్రి నక్కా ఆనంద బాబు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నక్కా ఆనంద బాబు మాట్లాడుతూ "ప్రజలే దేవుళ్ళు ...సమాజమే దేవాలయం" నినాదంతో ప్రతీ పేదవాడికి కూడు, గూడు, గుడ్డ అందా లనే లక్ష్యం తో తెలుగుజాతి ఆత్మ గౌరవం కై గర్జించిన రాజకీయ ప్రభంజనం,యుగ పురుషుడు అన్న ఎన్టీఆర్. తెలుగు ప్రజలు,తెలుగుజాతి పై చెరగని ముద్ర వేసిన ఆ మహనీయుని ఎన్టీఆర్ 100 శత జయంతి ఉత్సవాల సందర్భంగా ఒక్కసారి స్మరించుకుందాం.... ఆయన ఆశయాల సాధనకు పునరంకితం అవుదామన్నారు. సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు అనే భావనతో 'తెలుగుదేశం పిలుస్తోంది. రా కదలిరా' అన్న పిలుతో యావత్ తెలుగుజాతి ఎన్టీఆర్ వెంట పరుగులు తీసింది. ఎన్టీఆర్ ప్రభంజనం ధాటికి సుదీర్ఘ చరిత్ర వున్న కాంగ్రెస్ పార్టీ పునాదులు తకావికల య్యాయి. దేశ రాజకీయ యవనికపై తెలుగుజాతి కీర్తి బావుటా ప్రతిష్టితమయిందన్నారు. సినీ రంగంలో అగ్రస్థానంలో వెలుగొందుతున్న తరుణంలోనే తన అరవయ్యవ సంవత్సరంలో ప్రజాసేవ చేయాలనే తలంపుతో 1982 మార్చి 29వ తేదీన టిడిపి స్థాపించారు. పార్టీ ఏర్పాటు చేసిన తొమ్మిది నెలల సమయం లోనే అధికార పీఠం అధిష్టించి చరిత్ర సృష్టించారు.తెలుగుజాతిని ఉర్రూతలూగించిన ఎన్టీఆర్ మాటలు నేటికీ తెలుగునాట ప్రతిధ్వనిస్తూనే వున్నాయి. ఆ మహనీయుని వర్ధంతి సందర్భంగా వాటిని మరోసారి గుర్తు చేసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై వున్నది.రాబోయే ఎన్నికలలో తెలుగుదేశం ప్రభుత్వం అధికారం తీసుకువచ్చే దిశగా మనం అందరం శ్రమించి నారా చంద్రబాబు నాయుడుని మరల అసెంబ్లీ కి గౌరవంగా పంపాలన్నారు.



రాజమండ్రిలో మహానాడు ప్రాంగణాన్ని శ్రీ కంభంపాటి రామ్మోహన్ మరియు ఇతర నాయకులు పరిశీలించారు.



ఢిల్లీలో భారత ఉపరాష్ట్రపతిని మర్యాదపూర్వంగాన కలిసిన కనకమెడల రవింద్రకుమార్ , రాజ్యసభ సభ్యులు.

చైతన్యరథం
https://www.telugudesam.org/



ఆంధ్రప్రదేశ్ చరిత్రలో లోటును అధిగమించి కోతలు లేని 24 గంటల నాణ్యమైన విద్యుత్ అందించిన ఏకైక ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

- కోండ్రు మురళీమోహన్, మాజీ మంత్రి

# విద్యుత్ చార్జీల మోతతో ప్రజలు బేజారు



గజపతినగరం సబ్ స్టేషన్ వద్ద

తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అట్టాడ లక్ష్మునాయుడు ఆధ్వర్యంలో గజపతినగరం సబ్ స్టేషన్ ఎదుట నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే డా.కే.ఏ.నాయుడు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలపై వైసీపీ ప్రభుత్వం దుర్మార్గంగా రూ.57వేల కోట్ల భారం మోపిందన్నారు. ఏడు సార్లు విద్యుత్ చార్జీలు పెంచిన ఈ దోపిడీ ప్రభుత్వం పేదల పక్షమని చెప్పుకోవటం సిగ్గుచేటని ఆరోపించారు.

**కొత్తవలస గ్రామంలో**



కొత్తవలస మండలం, కొత్తవలస గ్రామంలో టిడిపి రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి కోళ్ల వెంకటరమణ (శ్రీను), కొత్తవలస మండల ప్రధాన కార్యదర్శి కనకాల శివగారు ఆధ్వర్యంలో కొత్తవలస మండల కేంద్రంలో ఉన్న విద్యుత్ సబ్ స్టేషన్ కార్యాలయం వద్ద రాష్ట్రంలో పెగిలిగిన కరెంట్ కోతలు. ఛార్జీల పెంపులపై నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్ రెడ్డి లూటీ, అవినీతి కారణముగా విద్యుత్ వినియోగదారులపై రూ.57,188 కోట్ల భారాన్ని మోపారని అన్నారని అన్నారు. జగన్ రెడ్డి ప్రభుత్వం ఈ నాలుగేళ్లలో ఒక యూనిట్ అదనపు విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం పెంచింది లేదని తెలిపారు. కరెంటు కోతలు బాగా పెరిగి, పరిశ్రమలకు పవర్ హాలిడేస్ ప్రకటించారని ఎద్దేవా చేశారు. సేవలు నామమాత్రమైనప్పుడు చార్జీలు భారీగా పెంచడం ఎందుకు? ఇందుకు కారణం ప్రభుత్వ అసమర్థత అవినీతి కాదా అని ప్రశ్నించారు.



రాజాం నియోజకవర్గంలో

ఆంధ్రప్రదేశ్ లో విద్యుత్ కోతలు విద్యుత్ చార్జీల పెంపుదలపై తేదేపా శ్రేణులు రాజాం, రేగిడి, సంతకవిటి, వంగర మండలాల్లో గల సబ్ స్టేషన్ ల వద్ద నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు.ఇప్పటికే రూ.60వేలకోట్ల లోటులో ఆర్థికంగా డిస్కంలు దివాలా తీసే పరిస్థితిలో ఉంటే విద్యుత్ సంస్థలతోపాటు, ఆ భారం వినియోగ దారులు భరించాల్సిన విధంగా గృహాలకు స్మార్ట్ మీటర్ల పేరుతో వినియోగదారులు పై భారం మోపడం సరైన విధానం కాదన్నారు. విద్యుత్ సంస్థల్ని ఆర్థికంగా పరిపుష్టంచేసే ఆలోచనలు చేయకుండా ఇలాంటి నిర్ణయాలతో వాటిని మూసేస్తారా అని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వ నిబంధనలకన్నా ఎక్కువధరపెట్టి స్మార్ట్ మీటర్లు పెట్టాల్సిన అవసరం ఏమొచ్చిందో ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.సీఎం జగన్ రెడ్డి అసమర్థత అవినీతి వల్లే విద్యుత్ వ్యవస్థ అస్తవ్యస్తమైందన్నారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వస్తే 200 యూనిట్ల వరకు ఉచిత కరెంట్ ఇస్తామని చెప్పి నేడు అధికారంలోకి వచ్చి నాలుగేళ్లు గడుస్తున్నా విస్మరించి మాటమార్చి మడం తిప్పారన్నారు. సెకీ ఒప్పందం ద్వారా రూ.20 వేల కోట్ల భారం విద్యుత్ వినియోగదారులపై వేసారు.విద్యుత్ చార్జీలు ఇప్పటివరకు ఏడు సార్లు పెంచారన్నారు.విద్యుత్ చార్జీల పెంపుతో ప్రజలకు షాక్ ఇస్తూ వైసీపీ సర్కారు పెంచుకుంటూ పోతుందన్నారు. పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా రూ.25 వేల కోట్లకు పైగా అప్పు తీసుకొచ్చి ఏం చేశారో ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

# రాష్ట్రానికి విదేశీ పెట్టుబడులు రాకపోవడం ముమ్మాటికీ జగన్ వైఫల్యమే: విజయకుమార్

ఫారెన్ డైరెక్ట్ ఇన్వెస్ట్ మెంట్స్ (విదేశీపెట్టుబడులు) లో ఏపీస్థానం దిగజారిపోవడం బాధాకరమని, మినిస్ట్రీ ఆఫ్ కామర్స్ వారు 2019 నుంచి 2022 డిసెంబర్ వరకు విడుదల చేసిన నివేదిక ప్రకారం భారతదేశంలోకి వచ్చిన విదేశీ పెట్టుబడుల జాబితాలో ఏపీ 14వస్థానంలో నిలిచిందని. చంద్రబాబు 5ఏళ్ల పాలనలో దేశంలో మొదటి 5స్థానాల్లో నిలిచిన రాష్ట్రం నేడు అట్టడుగుకి పడిపోయిందని, టీడీపీ అధికార ప్రతినిధి నీలాయపాలెం విజయ్ కుమార్ తెలిపారు. మంగళగిరిలోని పార్టీజాతీయ కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకరుల తో మాట్లాడుతూ రాష్ట్రానికి విదేశీపెట్టుబడులు రాకపోవడం ముమ్మాటికీ జగన్ వైఫల్యమే అని వ్యాఖ్యానించారు. "విదేశీపెట్టుబడుల ఆకర్షణలో మనరాష్ట్రంకంటే 13రాష్ట్రాలు దేశంలో ముందంజ లో ఉన్నాయి. వైసీపీ ప్రభుత్వం వచ్చాక, 4ఏళ్లలో ఏపీకి వచ్చిన విదేశీ పెట్టుబడులు కేవలం రూ.5,751కోట్లు మాత్రమే. సంవత్సరానికి రూ.15వేల కోట్లు కూడా రాలేదు. ఎందుకు మన రాష్ట్రంవైపు పారిశ్రామికవేత్తలు, కంపెనీలు కన్నెత్తిచూడటం లేదో అందరూ ఆలోచించాలి. దేశీయ పారిశ్రామికవేత్తలతో పాటు, విదేశీ పారిశ్రా మికవేత్తలు ఏపీ వైపు చూడకపోవడానికి కారణం జగన్ పనితీరే. పారిశ్రామికవేత్తలు భయపడటమే ఏపీకి ఈ దుస్థితి పట్టడానికి కారణం. గతంలో చంద్రబాబు పాలనలో వరదలా వచ్చిన విదేశీ పెట్టుబడులు నేడు మచ్చుకు కూడా రాకపోవడం నిజంగా జగన్ వైఫల్యమే. పెట్టుబడుల సదస్సు కోసం దావోస్ వెళ్లిన ముఖ్యమంత్రి పారిశ్రామిక వేత్తలతో మాట్లాడకుండా, విహారయాత్రలు చేసి తిరిగొచ్చేస్తే ఏపీకి పెట్టుబడులు ఎలా వస్తాయని ప్రశ్నించారు. కోవిడ్‌ను బూచిగాచూపి తప్పించుకోవడం ఈ ప్రభుత్వానికి బాగా అలవాటైంది. కోవిడ్ సమయంలో ఒక్కసంవత్సరం మాత్రమే దేశవ్యాప్తంగా విదేశీపెట్టుబడుల రాకలో మందగమనం ఏర్పడింది. మరుసటి సంవత్సరంనుంచి ఇతరరాష్ట్రాలకు బాగానే వచ్చాయి. దేశంలో ఎఫ్.డీ.ఐల ఆకర్షణలో మహారాష్ట్ర ముందంజలో ఉంది. రూ.3కోట్ల 74లక్షల విదేశీ పెట్టుబడులు ఆకర్షించి అగ్రస్థానంలో నిలిచింది. కర్ణాటక రూ.3కోట్ల 21లక్షలు, గుజరాత్‌కు రూ.2కోట్ల 34లక్షలు, ఢిల్లీకి రూ.లక్షా 78వేల కోట్ల విదేశీ పెట్టుబడులు వచ్చాయి. మన సోదర రాష్ట్రమైన తెలంగాణకు రూ.35 వేలకోట్ల విదేశీ పెట్టుబడులు వచ్చాయి. తెలంగాణ మాత్రం కూడా విదేశీ పెట్టుబడు లు తీసుకు రావడంలో ఏపీ ఎందుకు విఫలమైంది? 4ఏళ్లలో రూ.6వేలకోట్ల ఎఫ్.డీ. ఐలు కూడా ఎందుకు ఆకర్షించలేకపోయింది. విదేశీపెట్టుబడులకోసం ఏపీప్రభు త్వమే పోరాడాలి. ఎవరూ పనిగట్టుకొని పెట్టుబడులుపెట్టడానికి ముందుకురారు. దావోస్ లో ప్రతిఏటా జరిగే విదేశీపెట్టుబడులసదస్సు ఎఫ్.డీ.ఐల ఆకర్షణకు కేంద్ర బిందువు. ఆ సదస్సు రెండుసార్లు జరిగితే ఏపీప్రభుత్వం ఒకసారి వెళ్లలేదు. ఒక సంవత్సరం జరిగిన సదస్సుకి వెళ్లిన జగన్మోహన్ రెడ్డి, తూతూమంత్రంగా గడిపి, విహారాలుచేసి తిరిగొచ్చేశారు. మూడురోజుల సదస్సుకి హాజరైన సీఎం రాష్ట్రానికి ఏంపెట్టుబడులు తీసుకొచ్చారంటే, అదానీ, అరబిందో వంటి సంస్థలతో ఒప్పందా లుచేసుకున్నారు. ఒక్క విదేశీకంపెనీతో ఒప్పందంజరిగిందిలేదు. ఇలాంటి ఉత్తు త్తి ఒప్పందాలతో ముఖ్యమంత్రి ప్రజల్ని ఎన్నాళ్లు మోసగిస్తారని ప్రశ్నించారు. జగన్ రెడ్డి అధికారంలోకి రాగానే ఏపీఈడీబీని రద్దుచేయడం, పీపీఏలు రద్దు చేయడం చేశాడు. రాష్ట్రంలో పెట్టుబడులుపెట్టిన, పెట్టాలనుకున్న దేశీయ కంపెనీలతోపాటు, విదేశీకంపెనీలను కమీషన్లకోసం బెదిరించాడు. దాంతో ఒక్క పారిశ్రామికవేత్తకూడా ఏపీవైపు చూసేసాహసం చేయలేదు. రాష్ట్రానికి విదేశీపెట్టుబడులు రాకపోవడానికి ప్రధానకారణం వైసీపీ ప్రభుత్వ అహం కారపూరిత చర్యలే. జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చీరాగానే టీడీపీ ప్రభుత్వం విదేశీ పెట్టుబడుల ఆకర్షణకోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఆంధ్రప్రదేశ్ ఎకనమిక్ డెవలప్ మెంట్ బోర్డు (ఏపీ.ఈడీబీ) సీఈవోగా ఉన్న జాస్తి కృష్ణ కిశోర్ పై తప్పుడుకే సులు పెట్టారు. ఆయనపై పెట్టినకేసులన్నీ తప్పుడువని నిర్ధారించిన న్యాయస్థా నం వాటిని కొట్టేసింది. ఈ ప్రభుత్వచర్యతో ఆయన ఇక్కడుండలేక కేంద్రసర్వీసుల కు వెళ్లిపోయారు. దాంతో ఏపీ.ఈడీబీ మూతపడింది. టీడీపీప్రభుత్వం చేసుకున్న పీపీఏ (పవర్ పర్చేజ్ అగ్రి మెంట్లు) రద్దుచేయడం మరోకారణం. గతంలో ఏపీ ప్ర భుత్వంతో ఒప్పందంచేసుకున్న కంపెనీలు కోర్టుని ఆశ్రయించాయి. జపాన్ కు చెందిన కొన్నికంపెనీలు ఏకంగా ఏపీముఖ్యమంత్రిపై ప్రధాన మంత్రికే ఫిర్యాదుచేశాయి. పీపీఏలు రద్దుచేయడం తప్పని సుప్రీంకోర్టు కంపెనీలకు అనుకూలంగా తీర్పు ఇచ్చింది. ఇదంతా ఏపీప్రభుత్వంపై పారిశ్రామిక వర్గాల్లో



దురభిప్రాయం కలుగ చేసింది. గతంలో పీపీఏలను రద్దుచేసిన జగన్ రెడ్డి, మరలా అవేకంపెనీలతో పీపీఏలుచేసుకొని, తనకురావాల్సిన కమీషన్లు తీసుకొని ఏమీతెలియనట్లు కూ ర్చున్నాడు. ఈజ్ ఆఫ్ డూయింగ్ లో ఏపీ ఇప్పుడుతొలిస్థానంలో నిలవడానికి కారణంకూడా గతంలో చంద్రబాబుగారుచేసిన కృషిఫలితమే. 2014, 2015, 20 16, 2017, 2018లో ఐదేళ్లపాటు టీడీపీప్రభుత్వం ముందుచూపుతో తీసుకున్న నిర్ణయాలవల్లే జగన్ వచ్చాక కూడా ఏపీ ఈజ్ ఆఫ్ డూయింగ్‌లో ముందు నిలిచింది. రాష్ట్రానికి పరిశ్రమలు, పెట్టుబడులురాకుండా ఎలాఅభివృద్ధి అవుతుంది? జగన్ ను ప్రజలు మరలాఎందుకునమ్మాలి? 4ఏళ్లలో రూ.6వేలకోట్ల విదేశీపెట్టుబడులు కూడా తీసుకురాలేనందుకు నమ్మాలా? అప్పులుపుడితే తప్ప పింఛన్లుకూడా ఇవ్వలేని తనఅసమర్థతను చూసి నమ్మాలా? దేశ, విదేశీపెట్టుబడులు, కంపెనీలు రాకుండా రాష్ట్రం ఎలాఅభివృద్ధి చెందుతుంది యువతకు ఉపాధి, ఉద్యోగాలు ఎలాలభిస్తాయి? జగన్‌ని నమ్మాలంటు స్టిక్కర్లు వేస్తున్నారు. ఏం చేశాడని నమ్మాలి? రాష్ట్రానికి రూ6వేలకోట్ల విదేశీపెట్టు బడులు తీసుకరాలేని తన అసమర్థతను నమ్మాలా? అప్పులతో నెట్టుకొస్తున్న తన పనితనాన్నినమ్మాలా? ఉత్తుత్తి బటన్ నొక్కుళ్లతో ప్రజల్ని వంచిస్తున్న తన మోసపుతెలివితేటలకు నమ్మాలా? జగన్ రెడ్డి రాష్ట్రానికి, ప్రజలకు ఏమీచేయలే డు అని తేలిపోయింది. నెలకు రూ.5, 6వేలకోట్ల అప్పులుచేస్తే తప్ప జగన్ రెడ్డి సామాజికపింఛన్లు కూడా ఇవ్వలేని దుస్థితి. చంద్రబాబు ముఖ్యమంత్రి అయితే నే ప్రజలమైనా, రాష్ట్రమైనా సుభిక్షంగా ఉంటుంది. ప్రజలు ఎంతత్వరగా ఓటు అనే ఆయుధంతో జగన్మోహన్ రెడ్డికి, అతనిప్రభుత్వానికి బుద్ధిచెబితే, రాష్ట్రానికి అంత త్వరగా మంచిరోజులువస్తాయి." అని విజయ కుమార్ చెప్పారు.

చైతన్యరథం
https://www.telugudesam.org/



రాష్ట్రంలో నాణ్యమైన విద్యుత్తు అందిస్తానని, విద్యుత్ ఛార్జీలను పూర్తిగా తగ్గించేస్తామని ఒక పైసా కూడా ధరలు పెంచబోమని నేడు మాట తప్పి, మడమ తిప్పి విద్యుత్ వ్యవస్థను నిర్వీర్యం చేశారు
- నిమ్మకాయల చిన్నరాజప్ప, మాజీ మంత్రి

# సైకో పాలనలో విద్యుత్ వ్యవస్థ సర్వనాశనం



నూజివీడులో

నూజివీడు ఈఈ కార్యాలయం వద్ద పెంచిన విద్యుత్ చార్జీలకు నిరసనగా నూజివీడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాజీ శాసనసభ్యులు ముద్దరబోయిన వెంకటేశ్వరరావు టీడిపి శ్రేణుల కలిసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమానికి ముద్దరబోయిన వెంకటేశ్వరరావు, నియోజవర్గ పరిశీలికుడు బొడ్డు వేణుగోపాల్ రావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ కొనుగోళ్ళ అవినీతిపై విచారణ సంఘాన్ని ఏర్పాటు చేయాలన్నారు. వ్యవసాయ విద్యుత్ మోటార్లకు మీటర్లు బిగింపు కూడా అవినీతి కోసమే అన్నారు. తెలుగుదేశం పార్టీ హయాంలో ఎటువంటి విద్యుత్ కోతలు లేకుండా నిరంతరాయ విద్యుత్ను సరఫరా చేశామని. రాష్ట్రంలో విద్యుత్ కోతలు కొనసాగుతున్నా విద్యుత్ ఉత్పత్తి కేంద్రంగా థర్మల్ పవర్ స్టేషన్లలో బొగ్గు నిలువలు సరిపడా ఎందుకు ఉంచడం లేదన్నారు. కేవలం ఒకటి రెండు రోజులకు సరిపడా నిలువలే మాత్రమే ఉంటున్నాయని ఫలితంగా అత్యవసర పరిస్థితులు వస్తే రాష్ట్రం అంధకారంలో ఉండాల్సిన పరిస్థితి ఎదురవుతుందన్నారు. మరోవైపు టారిఫ్ ల కుదింపు, స్లాబ్ ల మార్పు ఫిక్స్డ్ చార్జీలు అదనపు డిపాజిట్లు రూపంలో వైసిపి ప్రభుత్వం ఏడుసార్లు విద్యుత్ చార్జీలను పెంచి సంవత్సరానికి 18 వేల కోట్ల రూపాయల అదనపుభారాన్ని ప్రజలపై మోపుతోందన్నారు. ఈ సందర్భంగా పెంచిన విద్యుత్ చార్జీలను తగ్గించాలని విద్యుత్ లో నిరంతరాయం సరఫరా చేయాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ముసునూరు రాజా , మలి శెట్టి జగదీష్ , జగ్గవరపు వెంకటరెడ్డి , అరికోటి సంగీత రావు, పల్లి నాగరాజు, బానావతు బద్రు నాయక్, యార్లగడ్డ ప్రసాద్ , తలపంటి రాజశేఖర్ , తదితరులు పాల్గొన్నారు.



ఏలూరు రామకృష్ణాపురంలో

విద్యుత్ చార్జీల బారాలను నిరసిస్తూ, పెంచిన విద్యుత్ చార్జీలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తూ ఏలూరు రామకృష్ణాపురంలోని విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద టిడిపి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా పెద్దపెట్టున నినాదాలు చేశారు. ఎన్ని ఇబ్బందులు ఎదురైనా చంద్రబాబు తన పరిపాలన దక్షతతో ఎలాంటి చార్జీల భారం లేకుండా చూశారన్నారు. ఎంపీ అవినాష్ రెడ్డికి చెందిన షిరిడి సాయి ఎలక్ట్రికల్స్ నుంచి 60 వేల రూపాయలు విలువచేసే ట్రాన్స్ఫార్మర్లను 1,30,000 రూపాయలకు కొనుగోలు చేస్తూ, దీనివల్ల డిస్కములపై పడుతున్న భారాలను విద్యుత్ చార్జీల రూపంలో వినియోగదారుల ముక్కుపిండి వసూలు చేస్తున్నారని టిడిపి నాయకులు తీవ్ర స్థాయిలో ఆరోపించారు. ఈ కార్యక్రమంలో చోడే వెంకటరత్నం, నేరుసు గంగరాజు, గూడపల్లి శ్రీనివాస్, రెడ్డి నాగరాజు, కప్ప ఉమామహేశ్వరరావు, మాకాల రమేష్, తవ్వా అరుణకుమారి, పిల్లారి శెట్టి సంధ్య సురేష్, చోడే బాలు తదితర నాయకులు పాల్గొన్నారు.

జంగారెడ్డిగూడెంలో

విద్యుత్ చార్జీలు తగ్గించాలని టిడిపి మండల, పట్టణ



పార్టీ ఆధ్వర్యంలో జంగారెడ్డిగూడెంలోని డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్ ఆపరేషన్ వారి విద్యుత్ కార్యాలయం వద్ద విద్యుత్ ఛార్జింగ్ తగ్గించాలని నాణ్యమైన విద్యుత్ అందించాలని టిడిపి శ్రేణులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ దాసరి శ్యామ్ చంద్ర శేషు మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన రోజు ఈ రాష్ట్రంలో నాణ్యమైన విద్యుత్తు అందిస్తానని, విద్యుత్ ఛార్జీలను పూర్తిగా తగ్గించేస్తామని ఒక పైసా కూడా ధరలు పెంచబోమని చెప్పిన ముఖ్యమంత్రి జగన్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఇప్పటికే 8సార్లు విద్యుత్ చార్జీలు పెంచి మాట తప్పి మడమ తిప్పి విద్యుత్ వ్యవస్థను సర్వనాశనం చేశారని అన్నారు. మండల పార్టీ అధ్యక్షుడు సాయిల సత్యనారాయణ మాట్లాడుతూ లోవోల్టేజీతో అప్రకటిత విద్యుత్ కోతలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని విద్యుత్ రంగాన్ని పూర్తిగా అవినీతి మయంగా మార్చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పట్టణ అధ్యక్షుడు రావూరి కృష్ణ మాట్లాడుతూ ఒకపక్క ప్రజలు, మరొక పక్క రైతాంగం విద్యుత్ కోతలతో పెంచిన ధరలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పట్టణాల్లో విద్యుత్ కోతల వల్ల చిరు వ్యాపారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వారి యొక్క జీవనం కష్టతరమవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బొబ్బరి రాజు పాల్, పాతూరి అంబేద్కర్, కుక్కల మాధవరావు, తూటికుంట రాము, కౌన్సిలర్ నంబూరి రామచంద్ర రాజా, ఎస్ ఎస్ ఇస్ ఇస్మాయిల్, తదితరులు పాల్గొన్నారు.



టీ నర్సాపురంలో

వైసిపి ప్రభుత్వం పెంచిన విద్యుత్ చార్జీలను ,అప్రకటిత కరెంటు కోతలను, మోటార్లకు మీటర్లు బిగించడాన్ని వ్యతిరేకిస్తూ టి నర్సాపురం మండల తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, రవి కొండపల్లి అధ్వర్యంలో విద్యుత్ సబ్ స్టేషన్ ముట్టడి, రహదారి మీద రాస్తారోకో కార్యక్రమం నిర్వహించి విద్యుత్ అదికారికి వినతిపత్రం సమర్పించారు.

## టిడిపి అధికారంలోకి వస్తే పేదలకు పూర్తి స్థాయి మౌలిక సదుపాయాలతో 20వేల ఇళ్లు



సీఎం జగన్, ఎమ్మెల్యే ఆర్కే మాయమాటలు నమ్మి నియోజకవర్గ ప్రజలు మరోసారి మోసపోవద్దని గుంటూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు హితవు పలికారు. మంగళగిరి పట్టణంలోని ఎమ్మెస్సెస్ భవన్‌లో ఆయన పార్టీ నాయకులతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ గెలవగానే మంగళగిరిలో నియోజకవర్గంలోని పేదలకు ఏ గ్రామంలో ఉన్న వారికి ఆ గ్రామ పరిధిలోనే అన్ని మౌళిక వసతులతో కూడిన 20 వేల ఇళ్లు కట్టించి ఇస్తామని లోకేష్ తరుపున వాగ్దానం చేశారు.



తణుకులో

తణుకు నియోజకవర్గంలో పెరిగిన కరెంటు కోతలు, పెరిగిన విద్యుత్ చార్జీల కు నిరసనగా ఇరగవరం మండలంలో గల విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాజీ శాసనసభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలతో ధర్నా నిర్వహించారు.



రాష్ట్రంలో ఒక వైపు వేడి గాలాలు, మరోవైపు విద్యుత్ కోతలతో ప్రజలు అల్లాడుతుంటే ప్రభుత్వం విద్యుత్ ఛార్జీలు పెంచి దోచుకోవడం దారుణమని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జ్ కోవెలమూడి రవీంద్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం విపరీతంగా పెరిగిన విద్యుత్ కోతలు మరియు ఛార్జీల పెంపును నిరసిస్తూ గుంటూరు నగరంలో టిడిపి నాయకులు స్వామి థియేటర్ దగ్గర నుంచి టీజేపీఎస్ కాలేజ్ వద్ద ఉన్న విద్యుత్ సబ్ స్టేషన్ వరకు కాగడాలతో భారీ నిరసన ప్రదర్శన చేపట్టారు. విద్యుత్ కోతలు ఆగాలంటే జగన్ రెడ్డి దిగిపోవాలంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా కోవెలమూడి రవీంద్ర మాట్లాడుతూ మే నెల ఎండలు ఉక్కపోతతో ప్రజలు ఒకపక్క బాధపడుతుంటే వైసీపీ ప్రభుత్వ అసమర్థ పాలనతో అప్రకటిత కరెంటు కోతలతో ప్రజలు మరింత బాధపడుతున్నారని, గత తెలుగుదేశం హయాంలో లోటు బడ్జెట్ లో సైతం 10,000 మెగా వాట్లు అదనంగా విద్యుత్తు ఉత్పత్తి చేసి ప్రజలకు 24 గంటల విద్యుత్ అందించడం జరిగిందన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చాక అప్రకటిత విద్యుత్ కోతలు విధిస్తూ నాలుగేళ్లలో 8 సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచారని మండిపడ్డారు. ట్రూ అప్ ఛార్జీలు, సర్ చార్జీల పేరుతో ఎక్స్ ట్రా బాదుడు బాదుతున్నారని అన్నారు. పెంచిన ఛార్జీలను వెంటనే తగ్గించాలని రవీంద్ర డిమాండ్ చేశారు.

## నారా లోకేష్ సహకారంతో 40 మంది మహిళలకు ఉచితంగా కుట్టుమిషన్లు పంపిణీ



మంగళగిరిలో మహిళల జీవనోపాధి, ఆదాయ మార్గాలను పెంచడమే లక్ష్యంగా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ స్త్రీశక్తి కార్యక్రమాన్ని ప్రారంభించారని రాష్ట్ర అధికార ప్రతినిధి తమ్మిశెట్టి జానకీదేవి తెలిపారు. స్త్రీశక్తి కార్యక్రమంలో భాగంగా మంగళగిరి టౌన్, మంగళగిరి రూరల్ మండలంలో కుట్టు మిషన్‌లో శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు మంగళగిరి ఎమ్మెస్సెస్ భవన్ లో నియోజకవర్గ తెలుగు మహిళ అధ్యక్షురాలు ఆరుద్ర భూలక్ష్మి ఆధ్వర్యంలో మంగళవారం సర్టిఫికెట్లు, కుట్టు మిషన్లను ఉచితంగా పంపిణీ చేశారు. 12వ బ్యాచ్‌లో 40 మంది మహిళలు 60 రోజుల పాటు శిక్షణ పొందారు.

అమరావతి

చైతన్యరథం

https://www.telugudesam.org/



"మచిలీపట్నం పోర్టు పనుల ప్రారంభ కార్యక్రమం అంతా నాటకమని ప్రజలు తెలుసుకోవాలి. మాజీ మంత్రి పేర్ని నాని కేవలం రాజకీయాలనుంచి తప్పుకోవడానికి, తన కొడుకును వారసుడుగా ప్రకటించుకోవడానికి బహిరంగ సభ పెట్టడం జరిగింది."

- కొల్లు రవీంద్ర, మాజీ మంత్రి

# విద్యుత్ చార్జీలు తగ్గించాలని టిడిపి నిరసన

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు, రాష్ట్ర అధ్యక్షులు అచ్చంనాయుడు ఆదేశాల మేరకు రాష్ట్రంలో పెరిగిన కరెంటు కోతలు, విద్యుత్ చార్జీల పెంపును నిరసిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా మంగళవారం టీడీపీ నాయకులు, కార్యకర్తలు భారీగా నిరసన కార్యక్రమాలు చేపట్టారు.





**నూజెండ్లలో...**

పెరిగిన కరెంటు కోతలు, విద్యుత్ చార్జీల పెంపును నిరసిస్తూ రాష్ట్ర వ్యాప్త నిరసనల్లో భాగంగా పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు జీవీ ఆంజనేయులు పిలుపు మేర నూజెండ్ల గ్రామంలోని విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద గ్రామ టిడిపి నాయకులు, కార్యకర్తలు నిరసన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నూజెండ్ల మండల టిడిపి అధ్యక్షుడు మీసాల మురళి యాదవ్, మాజీ సొసైటీ జీడీసీ గుంటూరు జిల్లా డైరెక్టర్ గంగినేని ఆంజనేయులు, గ్రామ సీనియర్ నాయకులు వంకాయలపాటి పేరయ్య, మాజీ ఎంపీపీ లగడపాటి సూరి పాల్గొన్నారు.

**అవనిగడ్డలో...**

రాష్ట్రంలో సక్రమంగా విద్యుత్ సరఫరా చేయలేని అసమర్థ ప్రభుత్వంతో సామాన్య ప్రజలు దురవస్థ పడుతున్నారని టీడీపీ జిల్లా నాయకులు కొల్లూరి వెంకటేశ్వరరావు అన్నారు. మంగళవారం అవనిగడ్డలోని విద్యుత్ సబ్ స్టేషన్ ఎదుట టీడీపీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలపై ఈ వైసీపీ ప్రభుత్వం దుర్మార్గంగా రూ. 57వేల కోట్ల భారం మోపిందన్నారు. ఏడు సార్లు విద్యుత్ చార్జీలు పెంచిన ఈ దోపిడీ ప్రభుత్వం పేదల పక్షమని చెప్పుకోవటం సిగ్గుచేటు అన్నారు.

**నందిగామలో...**

కరెంటు కోతలు ఆగాలంటే.. జగన్ రెడ్డి దిగిపోవాలని మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అన్నారు. చందాపురం గ్రామ సబ్ స్టేషన్ ముందు మంగళవారం టిడిపి నాయకులతో కలిసి నిరసనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత తెలుగుదేశం హయాంలో లోటు బడ్జెట్ లో కూడా 10000 మెగా వాట్లు అదనంగా విద్యుత్తు ఉత్పత్తి చేశారని, ఈ ప్రభుత్వం వచ్చాక అప్రకటిత విద్యుత్ కోతలు విధిస్తూ మరోపక్క 4 ఏళ్లలో 8 సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచారని అన్నారు. ఇక్కడ నందిగామ లో ఎండలు దాదాపు 44 నుండి 46 డిగ్రీలు ఉంటుంది ఈ ఎండలకి ఉక్కపోతకి ప్రజలు ఇబ్బంది పడుతుంటే కరెంటు కోతలతో మరింత ఇబ్బంది పడుతున్నారన్నారు. విద్యుత్ కోతలను అరికట్టాలి అలాగే పెంచిన విద్యుత్ ఛార్జీలు తగ్గించాలని ఈ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు.

**చింతలపాలెంలో...**

రాష్ట్ర వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలలో భాగంగా వినుకొండ మండల టిడిపి అధ్యక్షుడు జరపాల గోవింద నాయక్ అధ్యక్షతన మూగ చింతలపాలెం గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్వర్యంలో ముగచింతలపాలెం గ్రామము విద్యుత్ సబ్ స్టేషన్ దగ్గర నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర తెలుగు రైతు అధికారి ప్రతినిధి పెమ్మసాని నాగేశ్వరరావు రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు దాసరి కోటేశ్వరరావు, జిల్లా ఐ టీడీపి అధ్యక్షులు తిప్పిశెట్టి వెంకటేశ్వర్లు, మండల టిడిపి నాయకులు ఏలిశెట్టి రంగయ్య, అర్దలపూడి శ్రీనివాసరావు, రావూరి నారాయణ టిడిపి నాయకులు పాల్గొన్నారు.

**తిరువూరులో...**



తిరువూరు పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు బొమ్మసాని ఉమా మహేష్ ఆధ్వర్యంలో పెరిగిన కరెంట్ చార్జీలు మరియు కరెంట్ కోతలపై లక్ష్మీపురం కరెంట్ సబ్ స్టేషన్ దగ్గర తెదేపా శ్రేణులు నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నల్లగట్ల స్వామిదాస్ ఎన్టీఆర్ జిల్లా తెదేపా ప్రధాన కార్యదర్శి వాసం మునియ్య కౌన్సిలర్ అబ్దుల్ హుస్సేన్ రాష్ట్ర బీసీ సెల్ నాయకులు, కందిమళ్ళ శేషగిరిరావు పట్టణ తెలుగు యువత అధ్యక్షుడు మారేపల్లి వంశీ పట్టణ ప్రధాన కార్యదర్శి సింధు శ్రీను సీనియర్ నాయకులు సంక్రురాత్రి జనార్దన్ ముత్యాల మధు తేళ్ళూరి సుధాకర్ బోయపాటి రామకృష్ణ భూమా సురేష్ సిరికొండ ప్రసాద్ యండ్రాతి చంద్రం షేక్ కరీం మల్లెల శంకరరావు తుమ్మలపల్లి పుల్లారావు పర్వతం శ్రీను పంది శ్రీను మీనుగు శ్రీను మల్లెల శ్రీనివాసరావు అబ్బాస్ చౌదరి వైట్ల సత్యప్రసాద్ గోసు జమలారావు షేక్ షఫీ కొంగల మురళీ మామిడి శరత్ కోడె కిషోర్ గొల్లపూడి వెంకటేశ్వరావు బొల్లినేని నాగు శ్రీకాంత్ కొమినేని రాజేష్ కన్నా కొమ్మినేని ఆచారి తాళ్లూరు శ్రీను మంచాలమల్లేష్ రసూల్ తోట వెంకటేశ్వరరావు గురజాల రాజేష్ పాల్గొన్నారు.

## జగ్గయ్యపేటలో కొనసాగుతున్న అన్నా క్యాంటీన్



టీడీపీ జాతీయ కోశాధికారి శ్రీరాం రాజగోపాల్ తాతయ్య ఆధ్వర్యంలో జగ్గయ్యపేటలో 323 రోజులుగా అన్నా క్యాంటీన్ నడుస్తోంది. జగ్గయ్యపేట మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీరాం సుబ్బారావు అల్లుడు నరేంద్రుల మురళి ప్రవీణ్ పేరున మంగళవారం వారి కుటుంబ సభ్యులు అన్న క్యాంటీన్‌లో భోజన వసతులు ఏర్పాటు చేశారు.

## కేశినేని నానీని కలిసిన బీసీ నేత 'చల్లా'



విజయవాడలోని కేశినేని భవన్‌లో ఎంపీ కేశినేని నానిని చిత్తూరు జిల్లా పుంగనూరు నియోజకవర్గ యువ బిసి నాయకుడు చల్లా రామచంద్ర యాదవ్ మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయనతో పాటు మాజీ ఎమ్మెల్యే శ్రీరామ్ తాతయ్య కూడా ఉన్నారు.

## ప్రజలపై రూ.57,188 కోట్ల భారం



విద్యుత్ చార్జీలు కరెంటు కోతలు, జగన్‌రెడ్డి కమిషన్ల దోపిడీ, అవినీతి కారణంగా విద్యుత్ వినియోగదారులపై రూ.57,188 కోట్ల భారాలు మోపారని టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు బొండా ఉమామహేశ్వరరావు అన్నారు. పెరిగిన కరెంటు కోతలు, విద్యుత్ ఛార్జీల పెంపును నిరసిస్తూ రాష్ట్ర వ్యాప్త నిరసనల్లో భాగంగా మంగళవారం విజయవాడలోని విద్యుత్ సౌధ ఎదుట నిరసన కార్యక్రమంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెంచిన విద్యుత్ చార్జీలను తక్షణమే ఉపసంహరించుకోవాలన్నారు. క్విడ్ ప్రోకోలకు ప్రభుత్వ విద్యుత్ సంస్థల్లో వాటి సామర్థ్యం మేరకు ఎందుకు విద్యుత్ ఉత్పత్తి చేయడం లేదు అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి నవనీతం సాంబశివరావు,టిడిపి ఫ్లోర్ లీడర్ నెలిబండ్ల బాలస్వామి, కార్పొరేటర్ చెన్నగిరి రామ్మోహన్, దేందుకూరి మురళీకృష్ణంరాజు, గద్దం రాజు, బెజవాడ తిరుపతి గౌడ్,మరక శ్రీను, లూర్దు రాజు,డోల జనార్దన్, మోత్రపు బెనర్జీ, చింతా దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

చైతన్యరథం

https://www.telugudesam.org/



సైకో పాలనలో రాష్ట్రంలో విద్యుత్ కోతలతో ప్రజలను ముప్పు తిప్పలు పెడుతూ, సంక్షోభం తప్ప సంక్షేమం లేని, ఈ అసమర్థ ప్రభుత్వానికి ప్రజలు రాబోవు ఎన్నికల్లో తగిన బుద్ధి చెపుతారు

- సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, మాజీ మంత్రి

# ప్రజలపై భరించలేని విద్యుత్ బాదుడు



### బెస్తవారిపేటలో

తెలుగుదేశం పార్టీ పిలుపు మేరకు. గిద్దలూరు టీడిపి ఇన్చార్జ్ శ్రీ ముత్తుముల అశోక్ రెడ్డి గారి ఆదేశాల మేరకు రాష్ట్రంలో పెరిగిన విద్యుత్ ధరలు, కరెంట్ కోతలను వ్యతిరేకిస్తూ బెస్తవారిపేట సబ్ స్టేషన్ వద్ద తెలుగుదేశం పార్టీ నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన నాటి నుండి విద్యుత్ చార్జీలను వంద రెట్లు పెంచి, పేద బడుగు బలహీన వర్గాల పై. ఆర్థికంగా భారం మోపుతూ పాలన కొనసాగిస్తున్నాడని, అదే విధంగా విద్యుత్ కోతలతో ప్రజలను ముప్పు తిప్పలు పెడుతున్నారని వైసీపీ పాలనలో రాష్టంలో సంక్షోభం తప్ప సంక్షేమం లేదని, ఈ అసమర్థ ప్రభుత్వానికి ప్రజలు రాబోవు ఎన్నికల్లో తగిన బుద్ధి చెపుతారన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సొరెడ్డి మోహన్ రెడ్డి, సీనియర్ నాయకులు పూనూరి భూపాల్ రెడ్డి, టౌన్ అధ్యక్షులు సైదులు, ప్రధాన కార్యదర్శి ముప్పూరి రాము, జీసీ సాధికార రాష్ట్ర సభ్యులు బోయిళ్ల రోషన్ బాబు,. సందు రమేష్, జీసు అరుణ్ కుమార్.రషీదు. శ్రీ రంగయ్య, నల్లకాల్వ శేషయ్య అవ్వారి రామకృష్ణ, చెట్టిచర్ల వివేక్, మండ్ల అల్లురయ్య,బుడ్డ మాబు, వాగిచర్ల ఫణీంద్ర, తెలుగుదేశం కార్యకర్తలు పాల్గొన్నారు.

### యర్రగొండపాలెంలో



యర్రగొండపాలెం పెద్దారవీడు మండల అధ్యక్షులు మెట్టు శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో పెరిగిన కరెంట్ చార్జీలు, కరెంట్ కోతల పై సబ్ స్టేషన్ దగ్గర తెదేపా శ్రేణులు నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్దారవీడు మండల అధ్యక్షులు మెట్టు శ్రీనివాస్ రెడ్డి, పార్లమెంట్ కమిటీ సభ్యులు జడ్డా రవి, నక్కా శ్రీను, ఎంపీటీసీ దండ వెంకటేశ్వర్ రెడ్డి, ఎంపీటీసీ పాపిరెడ్డి, ఉప్పలపాటి చిన్న శేషయ్య, మూడమంచు కొండగురువయ్య, నాసర్ రెడ్డి, బిఆర్ శ్రీనివాస్ రెడ్డి, సుబ్బారెడ్డి, వీరారెడ్డి, రంగారెడ్డి, ఆదినారాయణ రెడ్డి, గాజులపల్లి శ్రీను, కాశీ రావు, కుర్రా శ్రీను, యోగిరెడ్డి, రాధాకృష్ణ, కత్తి కార్తీక్, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజానీకం పాల్గొన్నారు.

### గూడూరి ఎరిక్షన్ బాబు ఆధ్వర్యంలో



యర్రగగొండపాలెం పట్టణంలోని విద్యుత్ సబ్ స్టేషన్ నందు తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యర్రగొండపాలెం నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు, సీనియర్ నాయకులు మన్నే రవీంద్ర పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగన్ లూటీ, అవినీతి కారణంగా విద్యుత్ వినియోగదారులపై రూ.57,188 కోట్ల భారాలు మోపారన్నారు. జగన్ బినామీ ప్రయివేటు విద్యుత్ సంస్థల వద్ద కమీషన్లకు అధిక రేట్లకు విద్యుత్ కమీషన్ల కోసం కొరత సృష్టిస్తూ బహిరంగ మార్కెట్ లో అధిక ధరలకు రూ.12 వేల కోట్లకుపైగా ఖర్చు చేశారు. నాసిరకం పరికరాల వల్లే థర్మల్ ప్లాంట్లలో విద్యుత్ బ్రేక్ డౌన్లు-సాంకేతిక లోపంగా కలరింగ్ కూకట్ పల్లిలో 11 ఎకరాలు హిందుజా నుండి కొట్టేసి క్విడ్ ప్రోకోగా వారికి 2,800 కోట్లు ఇస్తున్నారు స్మార్ట్ మీటర్లలో రూ.18 వేలు విలువ గల దాన్ని రూ.30 వేలకు కొనుగోలు చూస్తూ ఖర్చు చేయబోయే రూ.31 వేల కోట్లలో రూ.12 వేల కోట్లు కమీషన్ కొట్టేస్తున్నారు. కోతలు లేని కరెంటు ఇవ్వాలని, విద్యుత్ కొనుగోళ్ల అవినీతిపైన, ఒప్పందాలపైన విచారణ సంఘం ఏర్పాటు చేయాలన్నారు. పెంచిన విద్యుత్ ఛార్జీలు వెంటనే తగ్గించాలని, అవినీతి కోసం పెడుతున్న మోటార్లకు మీటర్లును ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా విద్యుత్ డీఈకి వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు పాల్గొన్నారు.



పెంచిన విద్యుత్ చార్జీలకు నిరసనగా సీతారాంపురం సబ్ స్టేషన్ దగ్గర మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో గ్రామ పార్టీ అధ్యక్షులు సా నీకొమ్ము వెంకటేశ్వర రెడ్డి అధ్యక్షతన ధర్నా, నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మురహరి నరసయ్య, గాయం రామిరెడ్డి, కందుల వెంకట సుబ్బారెడ్డి, చీకటి వెంకటసుబ్బయ్య, కోటపాటి శేషయ్య రామలింగా రెడ్డి, శ్యామల పుల్లారెడ్డి, వెలనాటి చిన్న కోటయ్య, వెలనాటి బలరాం, అంద్రా కనకరాజు, కే అచ్చయ్య, ఆచారి తాతిరెడ్డి, తిరుపతిరెడ్డి, మల్లె బోయిన పెద్దన్న, గంగిరెడ్డి రమేష్ రెడ్డి కుందూరు వెంకటేశ్వర రెడ్డి, ఎస్కే బాషా, సానికొమ్ము కొమ్ము సుబ్బయ్య, సీతారాంపురం టిడిపి నాయకులు పాల్గొన్నారు.



విద్యుత్ ధరలను నిరసిస్తూ టీడీపీ నాయకులు నిరసన ఆంధ్రప్రదేశ్‌లో విపరీతంగా పెరిగిన కరెంటు కోతలు కంభం మండల కేంద్రంలొని విద్యుత్ సబ్ స్టేషన్ల వద్ద అధ్యక్షులు తోట శ్రీను ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ నిరసన కార్యక్రమంలో ఎస్ సి సెల్ ప్రధాన కార్యదర్శి గోన చెన్నకేశవులు, మైనారిటీ కార్యదర్శి ఎన్టీఆర్ గౌస్, పాపి రెడ్డి, అనీస్ అహమ్మద్,ఖాదర్, మల్లికార్జున, దాదా,చెన్ను రవి, సిరివెళ్ల రవి,ఓబులురెడ్డి మాధవ భూపాల్, జూనియర్ గౌస్,అలవల ప్రసాద్, మురళి,రంగ స్వామి, ఓంకార్, ఇబ్రహీం, ఖాసీం, బషీర్, రవి,కోటి, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

### ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి

crnews.tdp@gmail.com



ఒంగోలు నగరంలోని కర్నూల్ రోడ్డు లోని విద్యుత్ కార్యాలయం నందు పెంచిన విద్యుత్ ఛార్జీల సందర్భంగా నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగినది. ఈ సందర్భంగా నాయుకులు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ముందు చూపుతో పిపిఎ లను చేస్తే, అలా ఎవరైనా చేస్తారా అని మాట్లాడిన ముఖ్యమంత్రి రద్దు చేయాలని బిల్లు పెడితే నిండు శాసనసభలో దండం పెట్టి చెప్పారు చంద్రబాబు పిపిఎలని రద్దు చేయొద్దని. వినకుండా దద్దమ్మ ముఖ్యమంత్రి జగన్ రద్దు చేశాడు. ట్రూ అప్ చార్జీలు, సర్ చార్జీలు, ఫిక్స్ చార్జీలు పేరుతో పేద ప్రజల మీద భారం వేస్తున్నాడు ఈ సైకో ముఖ్యమంత్రి అని తెలియజేసారు. స్మార్ట్ మీటర్ల పేరుతో 6 వేల కోట్ల రూపాయల భారం పేద ప్రజలపై వేసి దోపిడికి తెరలేపారు అని చెప్పారు. కోతలు లేని కరెంట్ ఇవ్వాలి, పెంచిన విద్యుత్ ఛార్జీలను వెంటనే తగ్గించాలి, అవినీతి కోసం పెడుతున్న మోటార్లుకి మీటర్లును వెంటనే ఉపసంహరించు కోవాలి నినాదాలుతో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో కొఠారి నాగేశ్వరావు, కామేపల్లి శ్రీను, చుండి శ్యాము, షైక్ కపిల్ బాషా, ముత్తాన శ్రీను,ఎద్దు శశికాంత్ భూషణ్, బండారు మదన్, పి వెంకటేశ్వరెడ్డి, వేమూరి వెంకటేశ్వర్లు, టి అనంతమ్మ తదితరులు పాల్గొన్నారు.



### గిద్దలూరులో

రాష్ట్రంలో పెరిగిన విద్యుత్ ధరలు, కరెంట్ కోతలను వ్యతిరేకిస్తూ గిద్దలూరు పట్టణం, ఒంగోలు రోడ్డులోని విద్యుత్ కేంద్రం వద్ద పట్టణ తెలుగుదేశం పార్టీ నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ జగన్ అధికారంలోకి వచ్చిన నాటి నుండి విద్యుత్ చార్జీలను వంద రెట్లు పెంచి, పేద బడుగు బలహీన వర్గాల పై. ఆర్థికంగా భారం మోపుతూ పాలన కొనసాగిస్తున్నాడని, అదే విధంగా విద్యుత్ కోతలతో ప్రజలను ముప్పు తిప్పలు పెడుతున్నారని వైసీపీ పాలనలో రాష్టంలో సంక్షోభం తప్ప సంక్షేమం లేదని, ఈ అసమర్థ ప్రభుత్వానికి ప్రజలు రాబోవు ఎన్నికల్లో తగిన బుద్ధి చెపుతారన్నారు. ఈ కార్యక్రమంలో షేక్ పెద్ద మస్తాన్, షేక్ అహమ్మద్ బాషా, గుర్రం దానియేలు, పానుగంటి ఇజ్రాయేలు, ఎలిశెట్టి వెంకటప్ప, అన్నపురెడ్డి శ్రీనివాసరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.




### ప్రకాశం జిల్లా కనిగిరిలో

ప్రకాశం జిల్లా కనిగిరి నియోజకవర్గం పామూరు మండల విద్యుత్ సబ్స్టేషన్ ముందు పెరిగిన విద్యుత్ చార్జిల వెంటనే తగ్గించాలని నిరసన కార్యక్రమంలో మాట్లాడుతున్న రాష్ట్ర తెలుగుదేశం పార్టీ విన్న ప్రతిభావంతుల ప్రధాన కార్యదర్శి, అడుసుమల్లి ప్రభాకర్ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

చైతన్యరథం
https://www.telugudesam.org/



"విద్యుత్ చార్జీల బాదుడు, జగన్ కమిషన్ల దోపిడి, అవినీతి కారణంగా విద్యుత్ వినియోగదారులపై 57 వేల కోట్లకు పైగా భారం పడటం బాధకరం

– పరిటాల సునీత, మాజీ మంత్రి

# విద్యుత్ చార్జీల బాదుళ్లు, మెడకు ఉరితాళ్లు



## కడప అప్సర థియేటర్ వద్ద

కడప నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జి వి.ఎస్.అమీర్ బాబు ఆధ్వర్యంలో కడప అప్సర థియేటర్ వద్ద ఉండే సబ్ స్టేషన్ ఎదురుగా నిరసన కార్యక్రమం నిర్వహించారు. జగన్ లూటీ, అవినీతి కారణంగా విద్యుత్ వినియోగదారులపై రూ.57,188 కోట్ల భారాలు మోపారు. క్విడ్ ప్రోకోలకు ప్రభుత్వ విద్యుత్ సంస్థల్లో వాటి సామర్థ్యం మేరకు ఎందుకు విద్యుత్ ఉత్పత్తి చేయడంలేదని ప్రశ్నించారు. జగన్ బినామీ ప్రయివేటు విద్యుత్ సంస్థల వద్ద కమీషన్లకు అధిక రేట్లకు విద్యుత్ కొనుగోలు. కమీషన్ల కోసం కృత్రిమ కొరత సృష్టిస్తూ బహిరంగ మార్కెట్లో అధిక ధరలకు రూ. 12 వేల కోట్లకుపైగా ఖర్చు చేశారు. అవినాష్ రెడ్డి బినామీ కంపెనీ షిర్డీ సాయి ఎలక్ట్రికల్ వద్ద రూ.60 వేలు ధర ఉన్న ట్రాన్స్ ఫార్మర్ కు రూ.1.30 లక్షలకు ఎందుకు కొంటున్నారని ప్రశ్నించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ పార్లమెంటు ప్రధాన అధ్యక్షులు మల్లెల లింగారెడ్డి ప్రధాన కార్యదర్శి వికాస్ హరికృష్ణ నగర అధ్యక్షులు సానపురెడ్డి శివకొండారెడ్డి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వక కార్యదర్శిలు ఎస్ గోవర్ధన్ రెడ్డి, బి హరి ప్రసాద్ తెలుగు రైతు నాయకుడు, జి లక్ష్మిరెడ్డి మాట్లాడుతూ నాసిరకం పరికరాల వల్లే థర్మల్ ప్లాంట్లలో విద్యుత్ బ్రేక్ డౌన్లు- సాంకేతిక లోపంగా కలరింగ్ కూకట్ పల్లిలో 11 ఎకరాలు హిందుజా నుండి కొట్టేసి క్విడ్ ప్రోకోగా వారికి 2,800 కోట్లు ఇస్తున్నారు స్మార్ట్ మీటర్లలో రూ.18 వేలు విలువ గల దాన్ని రూ.30 వేలకు కొనుగోలు చూస్తూ ఖర్చు చేయబోయే రూ.31 వేల కోట్లలో రూ.12 వేల కోట్లు కమీషన్ కొట్టేస్తున్నారు. ఈ భారాలు విద్యుత్ వినియోగదారులపై వేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ చరిత్రలో లోటును అధిగమించి కోతలు లేని 24 గంటల నాణ్యమైన విద్యుత్ అందించిన ఏకైక ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు. రాష్ట్ర విభజనతో ఏర్పడిన 22.5 మిలియన్ల విద్యుత్ లోటును 100 రోజుల్లో అధిగమించిన నాన్ కన్వెన్షనల్ ఎనర్జీ విజనరీ చంద్రబాబు నాయుడు. మిగులు విద్యుత్ ఉత్పత్తి చేసి ఇతర రాష్ట్రాలకు అమ్మి లాభాలు సాధించిన ఘనత చంద్రన్న ప్రభుత్వానిదే అని టీడిపి నాయకులు వ్యాఖ్యానించారు.



## విద్యుత్ చార్జీలు వెంటనే తగ్గించాలి తిప్పేస్వామి డిమాండ్

పెంచిన విద్యుత్ చార్జీలు వెంటనే తగ్గించాలని మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్ మూర్తి, తెదేపా శ్రేణులు డిమాండ్ చేస్తు మడకశిర పట్టణంలో స్థానిక విద్యుత్ సబ్‌స్టేషన్ ఎదుట బైఠాయించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా తిప్పేస్వామి మాట్లాడుతూ పెంచిన విద్యుత్ చార్జీలు వెంటనే తగ్గించాలని, పెంచిన విద్యుత్ చార్జీలతో సామాన్యులకు ఆర్థిక భారమైందన్నారు. రైతులకు 9 గంటలు విద్యుత్ పలు దఫాలు ఇవ్వడంతో ప్రయోజనం లేదన్నారు. మల్బరి , వక్క తోటలు , పత్తి, వేరుశనగ పంటలు విద్యుత్ కోతలు, విడతల వారీ విద్యుత్ సరఫరాతో ఎండి పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. లో వోల్టేజ్తో రైతుల మోటర్లు కాలిపోతున్నాయని వైసిపి ప్రభుత్వం పై మండిపడ్డారు .సైకో పోవాలి సైకిల్ రావాలి అంటే సబ్ స్టేషన్ ఎదుట నిరసనలు వ్యక్తం చేశారు.



## రామాపురం మండలం సబ్ స్టేషన్ ఎదురుగా

రామాపురం మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు నిరసన వ్యక్తం చేశారు. విద్యుత్ ఛార్జీలు పెంచకుండానే చంద్రబాబు 2014లో ఉన్న 9,529 మెగావాట్ల సామర్థ్యాన్ని 2019 నాటికి 19,080 మెగావాట్లకు పెంచి మిగులు విద్యుత్ను జగన్ చేతిలో పెట్టారు. గడచిన నాలుగేళ్లలో జగన్రెడ్డి అదనపు విద్యుత్ సామర్థ్యం పెంచలేదు. పైగా విద్యుత్ కోతలు పెంచారు. ఒకవైపు విద్యుత్ సేవలు తగ్గిపోయాయి, మోటార్లకు మీటర్లు! ..రైతు మెడకు ఉరితాళ్లు! అంటూ రైతులు అవేధన వ్యక్తం చేందుతున్నారు. మరోవైపు రూ.57 వేల కోట్ల భారాలు మోపినా కూడా విద్యుత్ సేవలు పెరగలేదు. పైగా విద్యుత్ కోతలు పెరిగాయి. అయితే రూ.57 వేల కోట్లు ఎటుపోయాయి, ఎవరు లూటీ చేశారని ప్రశ్నించారు.



## భూపాల్ చౌదరి ఆధ్వర్యంలో

కర్నూలు జిల్లా పార్లమెంటు ప్రధాన కార్యదర్శి భూపాల్ చౌదరి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కలిసి స్థానిక తిమ్మారెడ్డి బస్టాండ్ దగ్గర ఉన్న విద్యుత్ కార్యాలయం ముందు విద్యుత్ చార్జీలను తగ్గించాలి అంటూ. విద్యుత్ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం జూనియర్ అసిస్టెంట్ రాజుకు వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ ట్రూ అప్ చార్జీలు, సర్ చార్జీలు , ఫిక్స్డ్ చార్జీలు పేరుతో పేద ప్రజల మీద భారం వేస్తున్నాడు ఈ ముఖ్యమంత్రి, చంద్రబాబు నాయుడు హయాంలో ఒక్కసారి కూడా పెరగలేదని, కరెంట్ చార్జీలు పెంచి సామాన్య ప్రజల నడ్డి విరుస్తున్నారు, కరెంట్ కోతలు విధిస్తున్నారని మండిపడ్డారు.



## రాప్తాడు నియోజకవర్గం ఆత్మకూరులో

రాప్తాడులో విద్యుత్ చార్జీల పెంపును నిరసిస్తూ నిరసన రాప్తాడు నియోజకవర్గం ఆత్మకూరు మండల కేంద్రమునందు ఉన్న విద్యుత్ సబ్ స్టేషన్ దగ్గర అప్రకటిత విద్యుత్ చార్జీల పెంపును నిరసిస్తూ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ బోయ శ్రీనివాసులు మాజీ కన్వీనర్ పలమాసి సూర్యనారాయణ క్లస్టర్ ఇంచార్జ్ వెంకటనారాయణ మాజీ వైస్ ఎంపీపీ.పిల్లల ప్రతాప్.పాపంపల్లి శ్రీనివాసరెడ్డి దుబ్బ రవేంద్రరెడ్డి రంగంపేట బాలఉజ్జినప్ప రాజా రమేష్ వేపచెర్ల అంజి బెస్తతిమ్మరాయుడు కందుల ఓబులపతి.పెద్ద లక్ష్మమ్మ అంకె ఆనంద్ పూల ఓబులపతి చేన్నమ్మ చిదంభరయ్య ఎస్టీ సెల్ వెంకటేష్ బాబా ఉమాపతి గాలి నరసింహులు ముట్టాలనరసింహులు బచ్చలైయ్యా నాగరాజు గుజ్జలరవి మూడిండ్ల వెంకటేష్

వైకాపా ప్రభుత్వంలో విద్యుత్ చార్జీల బాదుడు, అప్రకటిత కరెంటు కోతలు, జగన్ కమిషన్ల దోపిడి, అవినీతి కారణంగా విద్యుత్ వినియోగదారులపై



57 వేల కోట్లకు పైగా భారం మోపడంపై నిరసనగా రాప్తాడు నియోజకవర్గం, చెన్నేకొత్తపల్లి మండలం, ఎస్ గేట్ సెంటర్లోని విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద స్థానిక రైతులు, తెదేపా నాయకులతో కలిసి పరిటాల సునీతమ్మ నిరసన తెలియజేశారు.

దొడ్డేకొట్టాల కొండన్న హనుమంతరాయుడు.సుధాకర్ లక్ష్మన్న పోతన్న తదితర తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## రైల్వే కోడూరులో

రైల్వే కోడూరు మండలంలో తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొమ్మా శివ ఆధ్వర్యంలో కరెంటు కోతలు విద్యుత్ ఛార్జీలు పెంపు మోటర్లకు మీటర్లు రద్దు చేయాలని కోడూరు మండలం 32 కెవి సబ్ స్టేషన్ ఎదురుగా టీడిపి నాయకులు రైతులతో కలిసి నిరసన వ్యక్తం చేశారు. ఎఈ, ఎడికు వినతి పత్రం సమర్పించారు.

## విద్యుత్ వెంటనే ఛార్జీలు తగ్గించాలి: బాబా ఫక్రుద్దీన్ వలి

విద్యుత్ చార్జీల పెంపు పేదోళ్లకు భారంగా ఉంది, వెంటనే ఛార్జీలు తగ్గించాలి అనంతపురం జిల్లా తెలుగు దేశం పార్టి మైనార్టీ కమిటీ అధికార



ప్రతినిధి పి. తూముచెర్ల బాబా ఫక్రుద్దీన్ వలి ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. జన చైతన్య నగర్ యందు బాబా ఫక్రుద్దీన్ వలి మాట్లాడుతూ సాక్షి పత్రికలో కోతలు లేని కరెంటు ఇస్తున్నట్లు జగన్ ప్రభుత్వం బొంకుతున్నారని తెలిపారు. 2014 లో 22.5 మిలియన్ యూనిట్ల లోటుతో నవ్యాంధ్రప్రదేశ్ ప్రస్థానం మొదలైంది. చంద్రబాబు ప్రభుత్వం 10 వేల మెగావాట్ల అదనపు విద్యుత్ సామర్ధ్యము పెంచారు. జగన్ ప్రభుత్వం ఇప్పటివరకు 7 సార్లు ప్రజలపై విద్యుత్ చార్జీలు పెంచి 37000 కోట్ల అదనపు భారం ప్రజలపై వేసారని తెలిపారు. విద్యుత్ చార్జీలను తగ్గించాలని, అనధికార విద్యుత్ కోతలను ఆపి, ప్రజలకు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని బాబా ఫక్రుద్దీన్ వలి డిమాండ్ చేశారు.

### ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి
crnews.tdp@gmail.com

చైతన్యరథం
https://www.telugudesam.org/



> కొత్తగా వ్యవసాయ మోటార్లకు మీటర్లు పెట్టి రైతులకు మెడకు ఉరితాడు బిగించాలని జగన్ చూస్తున్నారు. రాబోయే చంద్రన్న ప్రభుత్వం జగన్ పాలనలో చితికిపోయిన రైతులకు అండగా టీడీపీ ప్రభుత్వం ఉంటుంది.
> – నారా లోకేశ్, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి







# విద్యుత్ సమస్యలపై రాష్ట్ర వ్యాప్తంగా టీడీపీ నిరసన

పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించాలని కోరుతూ రాష్ట్ర వ్యాప్తంగా టీడీపీ విద్యుత్ సబ్‌స్టేషన్ల ఎదుట నిరసన తెలియజేశారు. వైసీపీ గద్దె ఎక్కిన నాలుగేళ్ల కాలంలో ఏడు సార్లు విద్యుత్ చార్జీలు పెంచారని టీడీపీ నేతలు అన్నారు.

**రామగిరిలో**

రామగిరి విద్యుత్ సబ్ స్టేషన్ ముందు నియోజకవర్గ ఇంచార్జ్ పరిటాల సునీత ఆదేశాల మేరకు మండల కన్వీనర్ సుధాకర్ ఆధ్వర్యంలో మంగళవారం ధర్నా నిర్వహించారు. పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించాలని డిమాండ్ చేస్తూ, పెంచిన విద్యుత్ ఛార్జీలతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. వెంటనే విద్యుత్ చార్జీలు తగ్గించి నాణ్యమైన విద్యుత్ అందించాలని డిమాండ్ చేశారు.

**కనగానపల్లిలో**

కనగానపల్లి మండల కేంద్రంలోని విద్యుత్ సబ్ స్టేషన్ దగ్గర టీడీపీ నాయకులు మంగళవారం ధర్నా నిర్వహించారు. వైసీపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ, పెంచిన చార్జీలు తగ్గించాలని డిమాండ్ చేశారు. నాణ్యమైన విద్యుత్ అందించాలన్నారు. విద్యుత్ కోతలతో ఇబ్బంది పడుతున్నామని ఆవేదన వ్యక్తంచేశారు.



**రాప్తాడులో**

రాప్తాడు మండలం హంపాపురం విద్యుత్ ఉప కేంద్రం ముందు టీడీపీ నియోజకవర్గ ఇంచార్జ్ పరిటాల సునీత ఆదేశాల మేరకు మంగళవారం టీడీపీ నాయకులు ధర్నా చేపట్టారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ, పెంచిన విద్యుత్ చార్జీలు వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. గతంలో విద్యుత్ చార్జీలు పెంచమని హామీలు గుప్పించి అధికారంలోకి వచ్చిన తరువాత చార్జీలు పెంచి ప్రజలను దోపిడీ చేస్తున్నారని మండిపడ్డారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో ఏడు సార్లు విద్యుత్ బిల్లులు పెంచిన ఘనత వైసీపీ ప్రభుత్వానికి దక్కుతుందని మాజీ మంత్రి పరిటాల సునీత మంగళవారం విమర్శించారు. టీడీపీ నాయకులతో కలిసి నాగసముద్రం విద్యుత్ సబ్ స్టేషన్ ముందు ధర్నా నిర్వహించారు. పెంచిన బిల్లులు తగ్గించాలని డిమాండ్ చేశారు. బిల్లులు పెంచి పేదల పై భారం వేస్తున్నారని మండిపడ్డారు. నాణ్యమైన విద్యుత్ కూడా అందించలేని స్థితిలో ప్రభుత్వం ఉందన్నారు.

**కందుకూరులో..**

పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించాలని కోరుతూ కందుకూరు పట్టణంలోని కోవూరు రోడ్డు లోగల సబ్ స్టేషన్ వద్ద మంగళవారం పట్టణ పార్టీ కమిటీ ఆధ్వర్యంలో నిరసన జరిగింది. పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి నియోజకవర్గ పరిశీలకులు కె. కుసుమ కుమారి హాజరయ్యారు. అనంతరం ఆమె మాట్లాడుతూ, వైసీపీ ప్రభుత్వం వచ్చాక అప్పటివరకు ఏడుసార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి సామాన్య ప్రజల పై భారం మోపారని విమర్శించారు.

**కంభంలో**

రాష్ట్రంలో అప్రకటిత కరెంటు కోతలు విధిస్తున్నందుకు నిరసనగా తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో స్థానిక విద్యుత్ కేంద్రంలోని 133 కేవీ, 32 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్ల వద్ద నిరసన తెలుపుతూ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యుత్తు ధరలను అధికంగా పెంచడమే గాక అప్రకటిత కరెంటు కోతలు విధించడం శోచనీయమనీ, ప్రభుత్వ వైఫల్యమని అన్నారు.

ఈ కార్యక్రమంలో కంభం మండలం అధ్యక్షులు తోట వెంకట శ్రీనివాసరావు , ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి గోన చెన్నకేశవులు, మైనారిటీ కార్యదర్శి ఎన్ టీ ఆర్ గౌస్, పాపి రెడ్డి, అనీస్ అహమ్మద్, ఖాదర్, మల్లికార్జున, దాదా, చెన్ను రవి, సిరివెళ్ల రవి, ఓబులురెడ్డి మాధవ భూపాల్, జూనియర్ గౌస్, అలవల ప్రసాద్, మురళి, రంగ స్వామి, ఓంకార్, ఇబ్రహీం, ఖాసీం, బషీర్, , రవి, కోటి, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

**నందికొట్కూరులో**

నందికొట్కూరు నియోజకవర్గం కొత్తపల్లి మండలంలో మాండ్ర శివానందరెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం విద్యుత్ చార్జీలు, కోతలపై మండల కన్వీనర్ వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా మండల టీడీపీ కన్వీనర్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం విద్యుత్ చార్జీలు పెంచి వేసవిలో విద్యుత్ కోతలు విధిస్తూ సామాన్య ప్రజలను ఇబ్బందులు పెడుతూ వారి జీవితాలతో ఆడుకుంటుందని అధికార ప్రభుత్వంపై విమర్శలు చేశారు. ఈ కార్యక్రమంలో వెంకట్ రెడ్డి, లింగస్వామి గౌడ్, శివారెడ్డి, చింతకుంట శివకుమార్, చంద్రశేఖర్ రెడ్డి, మోహన్,శేఖర్ మారెన్న,జానకి రాముడు తదితర టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

**అంబాజీపేటలో**

అంబాజీపేట మండలంలో స్థానిక విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద టీడీపీ మండల అధ్యక్ష, కార్యదర్శులు దంతులూరి శ్రీను రాజు, గూడాల ఫణి ఆధ్వర్యంలో మంగళవారం టీడీపీ శ్రేణులు జగన్ ప్రభుత్వంలో విద్యుత్ సమస్యలపై నిరసన తెలియజేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అప్రకటిత కరెంటు కోతలు నిలిపివేయాలని, రైతులకు 9 గంటల విద్యుత్తు ఇవ్వాలని డిమాండ్ చేసారు. లూటీ కోసమే వినియోగదారులపై అక్రమ మార్గంలో విద్యుత్ చార్జీలు భారం మోపుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**పరిపాలన చేతకాని ముఖ్యమంత్రి గద్దె దిగాలి**

పరిపాలన చేతకాని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గద్దె దిగాలని బొండపల్లి మాజీ జడ్పీటీసీ బండారు బాలాజీ డిమాండ్ చేశారు. మంగళవారం రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు విద్యుత్ బిల్లులు భాదుడుతోపాటు కరెంటు కోతలకు నిరసనగా బొండపల్లి విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పలు నినాదాలు చేస్తూ భారీ ర్యాలీ జరిపారు. కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**విద్యుత్ కోతలకు నిరసనగా టీడీపీ ధర్నా**

దత్తిరాజేరు మండలంలోని కోమటిపల్లి విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు మంగళవారం ధర్నా నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు విద్యుత్ కోతలకు నిరసనగా మండల పార్టీ అధ్యక్షుడు పెద్దింటి మోహన్ ఆధ్వర్యంలో నాయకులు కార్యకర్తలు పలు నినాదాలు చేస్తూ ధర్నా జరిపారు. కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

## పెరిగిన విద్యుత్ చార్జీలు తగ్గించాలి

మంగళవారం సోంపేట మండల తెలుగుదేశం పార్టీ కార్యవర్గ సభ్యులు జరిగిన విద్యుత్ చార్జీలపై మరియు విద్యుత్ కోతలపై సోంపేట 31 కెవి సబ్ స్టేషన్ ప్రాంగణంలో ధర్నా కార్యక్రమం జరిపారు. ఈ కార్యక్రమంలో సోంపేట మండలం తెలుగుదేశం అధ్యక్షులు నాగేశ్వరరావు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోరాడు చంద్రమోహన్ పాల్గొన్నారు. ఈరోజు ఉదయం 10 గంటలకు ప్రారంభమైన కార్యక్రమం సోంపేట గాంధీ మండపం నుండి సబ్ స్టేషన్ వరకు వెళ్లి ధర్నా కార్యక్రమం చేశారు. వక్తలు ప్రసంగిస్తూ పెరిగిన విద్యుత్ చార్జీలు వెంటనే తగ్గించాలని అప్రకటిత విద్యుత్ కోతలు ఆపివేయాలని ప్రసంగించారు.







# సంపాదకీయం

పార్టీ పాటలు

## అధోగతికి ఆర్థిక పరిస్థితి

రాష్ట్ర ఆర్థిక స్థితి వైసీపీ పాలనలో అధోగతికి దిగజారింది. 2019లో జగన్ అధికారం చేపట్టిన నాటి నుంచి పరిస్థితి ఇలాగే ఉన్నా ఏడాది ఈ దుస్థితి పతాక స్థాయికి చేరింది. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఎంతగా దిగజారి పోయిందంటే ఒట్టిపోయిన ఖజానా నింపేందుకు శాఖలను అడుక్కునే అంతగా అని చెప్పాలి. శాఖలలోని డబ్బంతా ఖజానాకు మళ్ళించాలని వైసిపి సర్కార్ కీలక ఆదేశాలు జారీ చేయడం గమనార్హం. అంతే కాదు ఈలోగా పట్టణాల్లో పన్ను బాదుళ్లను సర్కార్ మొదలుపెట్టింది. ఆస్తి పన్ను మరో 15 శాతం అదనంగా వసూలు చేయడం ప్రారంభించింది. ఇప్పటికే ఆస్తి పన్ను భారంతో ప్రజలు సతమతమవుతున్న ప్రజలు మరొక 15% పెంచడంతో లబోదిబోమంటున్నారు. ఈ పెంపుపై గత ఏడాది నుంచి వివిధ సంఘాలు చేసిన ఆందోళనలు, ఉద్యమాలు జరిగినా వీటిని ప్రభుత్వం ఖతరు చేయకుండా పెంచిన ఆస్తిపన్ను వసూలు చేయడానికి నడుం బిగించింది. సంక్షేమం పేరుతో అభివృద్ధిని మరిచి రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిన జగన్ పన్నులు పెంచి రాష్ట్ర ప్రజలను పీక్కొని తింటున్నారు. మరోవైపు చెత్త చెత్త పన్నును తప్పని సరి చేస్తూ ఆస్తిపన్నుతో కలిపి వసూలు చేస్తున్నారు. వాస్తవానికి విజయవాడ గుంటూరు నగరాల ప్రజలు హైదరాబాద్ మహానగర వాసుల కంటే ఎక్కువగా ఆస్తి పన్ను చెల్లిస్తున్నారంటే ఆశ్చర్యం కలుగుతుంది. రాష్ట్రంలో 2004 నుంచి 2019 వరకు ఆస్తి పన్ను ఒక రూపాయి కూడా పెరగలేదు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పట్టణాలతో పాటు విశాఖ మహానగరంలో నివసిస్తున్న ప్రజలపై భారీగా పన్నులు విధించి మోయలేని భారాన్ని ప్రజల నెత్తిన వేశారు. ఎలాగో చెత్త పన్నుతో ప్రజల నడ్డి విరుస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం కొత్తగా తెచ్చిన విలువ ఆధారిత పన్నుల విధానం మన ఒక్క రాష్ట్రంలోనే అమలు చేస్తున్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం మెప్పు కోసం. జనాన్ని మరింతగా బాది అధిక ఆదాయాన్ని పొందేందుకు జగన్ సర్కార్ కు అవకాశం అంది వచ్చింది. 2020 సంవత్సరంలో రాష్ట్రవ్యాప్తంగా పట్టణవాసుల నుంచి రూ. 1235 కోట్ల వసూలు చేసిన కార్పొరేషన్లు గత ఏడాది అంటే 2021బి 22 సంవత్సరంలో రూ.1412 కోట్ల వసూలు చేయడం గమనార్హం. ప్రజలపై ఎంతో జాలి, దయ ఉన్నట్టు బిల్డప్ ఇస్తూ గతంలో ఉన్న బకాయిలను నెలాఖరులోపు చెల్లిస్తే వడ్డీ మాఫీ చేస్తామని ప్రభుత్వం మెహర్బానీ చూపించింది. కేంద్ర ప్రభుత్వం కొత్త చట్టం అయితే తెచ్చింది కానీ తప్పనిసరని మాత్రం చెప్పలేదు. స్థానిక సంస్థలు ప్రత్యేక తీర్మానం ద్వారా గతంలోని ఆస్తి పన్ను వసూలు చేసుకోవచ్చని వెసులుబాటు కల్పించింది. దీనితో అన్ని జే రాష్ట్రాలు పాత ఆస్తి పన్ను విధానాన్ని అమలు చేస్తున్నారు. ఒక ఏపీ మాత్రమే ఇందుకు మినహాయింపుగా ఉంది. ఎడాపెడా అప్పులు చేస్తున్న వైసీపీ సర్కార్ అవకాశం ఉన్న చోటల్లా జనాన్ని బాదేస్తోంది. కేంద్ర చట్టాన్ని జగన్ మాత్రమే తూ.చ.తప్పకుండా అమలు అమలు చేస్తూ ప్రజలను అష్ట కష్టాలు పాలు చేస్తున్నారు. ఈ పన్నుల బాధలతో ప్రజలు విసిగి వేసరిపోయి ఉన్నారు బుద్ధి చెప్పడానికి అవకాశం కోసం ఎదురుచూస్తున్నారు అంతే.

# ఊపిరి పీల్చుకున్న స్టాక్ మార్కెట్లు

వరుసగా మూడు వారాలు పాటు లాభాలు గడించిన భారతీయ స్టాక్ మార్కెట్లు గత వారాంతంలో కొంతమేర ఊపిరి పీల్చుకున్నాయి. జీఎస్టీ పశువులు పెరుగుదల పీఎంఐ నంబర్ల పెరుగుదలవండి సానుకూల ధోరణలు కనిపించి వాణిజ్య లోటు రెండేళ్లతో పోల్చుకుంటే తగ్గినప్పటికీ షేర్ మార్కెట్లకు పరిస్థితులకు అంతగా అనుకూలంగా లేవని చెప్పాలి. మార్కెట్ స్థితిగతులు ద్రవ్యోల్బణం దిశగా ప్రయాణిస్తూనే ఉన్నాయి. ఈ పరిస్థితుల ఈ పరిస్థితుల్లో నేపద్యంలోనూ నిఫ్టీ 18, 400 పాయింట్లకు మించి ఏనాడు పోలేదు. అంతర్జాతీయ, భారతీయ మార్కెట్ల మధ్య కొద్ది తేడాలు కనిపిస్తూనే ఉన్నాయి. సెన్సెక్స్ 298.22 పాయింట్లు వదలేదా 0.48 శాతం కోల్పోయి వారాంతం 61, 729.68.వద్ద ముగిసింది. అదేవిధంగా నిఫ్టీ 11.4 పాయింట్లు లేదా 0.6 0% పడిపోయింది 18,203.40 వద్ద ముగిసింది. మిడ్ క్యాప్ సూచిలు ఒక మాదిరి ముగిస్తే స్మాల్ క్యాప్ సూచిలు 0.4% పెరిగాయి. విదేశీ మదుపరులు రూ 4, 0 9 7 కోట్ల విలువైన షేర్లు కొనుగోలు చేశారు. మే నెలలో చూసుకుంటే విదేశీ మదుపరుల పెట్టుబడులు రూ 17, 376 కోట్ల వరకు వచ్చాయి. స్వదేశీ మధుపరులు తమ షేర్లను మేసినపరిస్థితుల్లో విదేశీ మధుపరులకు మార్కెట్లను ఆదుకున్నాయి అని చెప్పాలి నిఫ్టీ మార్చి నుంచి కొనసాగిస్తున్న ర్యాలీ లాభాలు గడించేందుకు మార్గం చూపించిందని చెప్పాలి ఏవిధంగా చేసిన ప్రకటన సంచలనాత్మకంగా మారింది అయితే సెప్టెంబర్ 30వ తేదీ వరకు తమ వద్ద ఉన్న రూ రెండు వేల రూపాయల నోట్లను మార్చుకోవచ్చని అవకాశం ఇచ్చింది అయితే ఆ తర్వాత నా నోట్లో చల్లనిగానే భావించవలసి వస్తుంది 2016లో 1200 మాదిరిగా కాకుండా ఆర్థిక సంఘం లేదా మార్కెట్లపై పెద్దగా ప్రభావం చూపగానే భావించాలి చాలామందిలో ఉన్న తక్కువక చలామణిలో తక్కువ కరెన్సీ ఉండేవిధంగా కేంద్ర ప్రభుత్వం బ్యాంకులో తీసుకున్న చర్యల వల్ల డిజిటల్ బ్యాంకింగ్ వ్యవస్థను పటిష్టం చేస్తుందని ఆర్థికమైన పనులు అంటున్నారు ఆర్థిక వ్యవస్థపై ఈ ప్రభావం పెద్దగా ఉండకూడదని వారంటూ వారు అంచనా వేస్తున్నారు బ్యాంకులపై సానుకూల ప్రభావం పడుతుందని సమీప భవిష్యత్తులో బ్యాంకులో డిపాజిట్లు పెరిగే అవకాశం ఉందని కూడా ఆర్థిక నిపుణులు అంటున్నారు ఈ పరిస్థితులను బట్టి చూస్తే డిపాజిట్లపై వడ్డీ రేట్ల వత్తిడి బాగా తగ్గుతుంది. అలాగే స్వల్ప కాలిక రుణాలను మార్చటానికి బ్యాంకులకు అవకాశం ఏర్పడుతుంది. అమెరికా పరిమితి విధానం, నాలుగవ త్రైమాసిక చివరి భాగం పరిస్థితి, విదేశీ మదు పరులు, స్వదేశీ మదుపరుల కార్యకలాపాలు, అంతర్జాతీయ క్రూడ్ ఆయిల్ ధరలు, రూపాయిబి డాలర్ మారక పరిస్థితి వంటివన్నీ షేర్ మార్కెట్లను నిర్దేశించే అవకాశం ఉంది. ఈ తరుణంలో వర్షాకాల పరిస్థితులను సైతం గమనంలోకి తీసుకోవాల్సిన అవసరం ఉంది. నైరుతి రుతుపవనాలు కేరళ తాకడం ఆలస్యం కావచ్చునని వాతావరణ%ఎ% శాస్త్రవేత్తలు అంచనా వేస్తున్నారు. అందువల్ల ప్రతి పెట్టుబడిదారుడు సానుకూల ట్రేడింగ్ విధానాన్ని అవలంబించడం, అంతర్జాతీయ పరిస్థితుల అంచనా వేయడం వంటి విషయాలను గమనంలోకి తీసుకోవాలి. ఇక్కడ ఒక విషయం గుర్తుపెట్టుకోవాలి. స్టాక్ మార్కెట్ల పరిస్థితులు బాగా లేనప్పుడు వాటి వెంట పరిగెత్తడం మానుకోవాలి. లేకపోతే స్టాక్ మార్కెట్ వ్యాపారం చాలా నష్టాలను మిగుల్చుతుంది. స్టాక్ మార్కెట్లలో పెట్టుబడి పెట్టడా నికి సెన్సెక్స్ లేదంటే లేదా నిఫ్టీ కొలమానం కాబోదు.%ఎ% ఇప్పుడు లాభదాయకంగా ఉంటాయో పెట్టుబడిదారుడు గ్రహించగలగాలి. అంత మాత్రాన్న వారు చాలా తెలివిగల వాళ్ళమని భావించ నక్కరలేదు. ఏడాది మార్కెట్ రెండుగా విభజితమైంది. అందులో ఒక భాగం కొద్ది పెద్ద కంపెనీలతో కూడినది. వాటి స్థితిగతులు బాగున్నాయి. రెండవ రకం మధ్యరకం కంపెనీలది. వాటి పరిస్థితి అటు ఇటుగా ఉంది.



చెరుకూరి కుటుంబరావు

# హంతకులకు వంతపాడుతున్న జగన్‌రెడ్డి : వీరంకి వెంకట గురుమూర్తి

ప్రతిపక్ష నాయకులు తప్పు చేయకున్నా, ఎలాంటి ఫిర్యాదులు లేకున్నా గోడలు దూకి, టెర్రరిస్టుల మాదిరి అరెస్టు చేస్తున్న పోలీసులు... జగన్ రెడ్డి సొంత బాబాయి హత్య కేసులో నిందితులుగా ఉన్నవారిని అరెస్టు చేయడంలో ఎందు కు తాత్సారం చేస్తున్నారో చెప్పాలని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీరంకి వెంకట గురుమూర్తి ప్రశ్నించారు. మంగళవారం విజయవాడ జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ప్రతిపక్షంలో ఉండగా సీబీఐ విచారణ డిమాండ్ చేసిన జగన్ రెడ్డి... ఇప్పుడు సీబీఐ దర్యాప్తుకు ఎందుకు అడుగడు గునా అడ్డంకులు సృష్టిస్తున్నా రు? నాలుగేళ్లుగా వివేకా హత్యపై నాన్చారు. సుప్రీం ఆదేశాలతో వివేకా హత్య డొంక కదిల్చిన సీబీఐ అవినాశ్ రెడ్డి వరకు వచ్చే సరికి జగన్ రెడ్డికి వెన్నులో వణు కు మొదలైంది. నిన్నటి వరకు హైకోర్టు, సుప్రీంకోర్టుల్లో పిటిషన్లు వేసి విచారణ కు హాజరవ్వకుండా డుమ్మా కొట్టారు. కోర్టులు పిటిషన్లను కొట్టేయడంతో రౌడీ మూకను అడ్డం పెట్టుకుని సీబీఐ దర్యాప్తునకు కూడా సహకరించ కుండా, దర్యాప్తు సంస్థలపైనే దాడికి దిగుతున్నారు. ఇదేనా ప్రజాస్వామ్యం? కర్నూలులో తన బంధువుల ఆస్పత్రి సహా ఆ ప్రాంతం మొత్తాన్ని హైజాక్ చేయాల్సిన అవసరం ఏమొచ్చింది.? వివేకా హత్య తీగ తాడేపల్లికి చేరుతుందనే భయమా లేక.. అవినాశ్ రెడ్డి అరెస్టైతే తన గుట్టు బయటపడు తుందనే ఆందోళనా? జగన్ రెడ్డికి నిజంగా చిత్తశుద్ధి, చిన్నాన్న హత్య కేసులో నిందితులను పట్టుకోవాలనే ఆలోచన, హత్యతో



తనకు సంబంధం లేదనేది నిజమైతే తక్షణమే సీబీఐ దర్యాప్తునకు అవినాశ్ రెడ్డి సహకరిం చేలా ఒప్పించాలని డిమాండ్ చేశారు. వ్యవస్థల్ని మేనేజ్ చేయాలనే దుర్మార్గపు ఆలోచనలు మానుకోవాలని హితవు పలికారు.

చైతన్యరథం
https://www.telugudesam.org/

# ప్రజావాణి



"డిసెంబర్‌లోనే రాష్ట్రంలో ఎన్నికలు వస్తాయి. ఎన్నికలు ఎప్పుడు జరిగినా 160 స్థానాల్లో గెలుస్తాం. నాలుగేళ్లుగా ఏపీకి దరిద్రం పట్టింది. రాజధాని విశాఖ పేరుతో రూ.30వేల కోట్ల విలువైన భూములు ఆక్రమించారు.

- అచ్చెన్నాయుడు, రాష్ట్ర టీడీపీ అధ్యక్షుడు

## వాల్మీకులను ఎస్టీలుగా గుర్తించడం జగన్ విఫలం



రాష్ట్రంలో వాల్మీకులను ఎస్టీలుగా గుర్తించడంలో జగన్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని టీడీపీ వాల్మీకి యూత్ నాయకులు కంబగిరి ఆరోపించారు. మంగళవారం పెద్దకడబూరులో ఆయన విలేకరులతో మాట్లాడుతూ 2019 ఎన్నికల ముందు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వాల్మీకులను ఎస్టీల జాబితాలో చేర్చి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి పీఠం ఎక్కి నాలుగు సంవత్సరాల కావస్తున్నా వాల్మీకులకు ఇచ్చిన హామీని నెరవేర్చకపోవడం దారుణమన్నారు. వాల్మీకుల ఓట్లతో గద్దె నెక్కిన జగన్ తర్వాత హామీని విస్మరించి వాల్మీకులను మోసం చేశారని ఆరోపించారు. టీడీపీ అధికారంలోకి వస్తేనే వాల్మీకుల న్యాయం జరుగుతుందని, చంద్రబాబు ముఖ్యమంత్రి అయితేనే వాల్మీకులకు న్యాయం జరుగుతుందని, వాల్మీకులకు తప్పనిసరిగా ఎస్టీల హెూదా లభిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. వాల్మీకులను మోసం చేసిన జగన్‌కు రాబోయే రోజుల్లో తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు.

## టీడీపీ కరప మండల ఎస్సీ సెల్ అధ్యక్షులుగా గుండపు రాజేష్




కరప మండల టిడిపి పార్టీ కార్యవర్గం విస్తరిస్తున్నట్లు మంగళవారం కరపలో మండల పార్టీ అధ్యక్షుడు దేవు వెంకన్న తెలిపారు. టీడీపీ కరప మండల ఎస్సీ సెల్ అధ్యక్షులుగా గుండపు రాజేష్ కుమార్, కరప మండల ప్రధాన కార్యదర్శి గా సవరపు సత్తిబాబు, కరప మండల తెలుగు మహిళ అధ్యక్షురాలిగా కోన వెంకటలక్ష్మిని పార్టీ నియమించిందని మండలం పార్టీ అధ్యక్షులు దేవు వెంకన్న తెలిపారు. ఈ కార్యక్రమం లో టీఎన్‌టీయూసి కరప మండల అధ్యక్షుడు సంఘాని బాల మహేశ్వరావు, బొమ్మిడి తాతారావు తదితరులు పాల్గొన్నారు.

## పరిపాలన చేతకాని ముఖ్యమంత్రి గద్దె దిగాలి



పరిపాలన చేతకాని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గద్దె దిగాలని బొండపల్లి మాజీ జడ్పీటీసి బండారు బాలాజీ డిమాండ్ చేశారు. మంగళవారం రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు విద్యుత్ బిల్లులు భాదుడుతోపాటు కరెంటు కోతలకు నిరసనగా బొండపల్లి విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పలు నినాదాలు చేస్తూ భారీ ర్యాలీ జరిపారు. కార్యక్రమంలో పలువురు టీడీపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహానాడుతో చరిత్ర పునరావృతం కాబోతోంది



కడియం మండలం వేమగిరిలో 27, 28 తేదీల్లో నిర్వహించబోతున్న మహానాడుతో చరిత్ర పునరావృతం కాబోతోందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) తెలిపారు. మంగళవారం రాజమండ్రిలో ఆయన మాట్లాడుతూ ఇది రాష్ట్ర భవిష్యత్తును మార్చే చాలా కీలకమైన మహానాడని పేర్కొన్నారు. రాష్ట్ర నలుమూలల నుంచి లక్షలాదిగా తరలి వచ్చే పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులకు ఎక్కడా ఎటువంటి ఇబ్బంది కలుగకుండా ఉండేలా తగిన ఏర్పాట్లు జరుగుతున్నాయన్నారు. రాజమహేంద్రవరం నగరంతో పాటు, మహానాడు సభా ప్రాంగణానికి చేరుకునే అన్ని మార్గాలు పసుపచ్చని తోరణాలతో అందంగా ముస్తాబు చేస్తున్నట్లు పేర్కొన్నారు. తూర్పు గోదావరి జిల్లాలో ఆర్ట్స్ కళాశాల మైదానంలో 2006లో మహానాడు జరగ్గా, 17 ఏళ్ల తరువాత మళ్లీ ఇప్పుడు జరుగుతోందన్నారు. తెలుగుదేశం పార్టీలో పెద్ద పండగగా పిలువబడే ఈ మహానాడు కోసం తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులంతా ఎంతో ఆశగా ఎదురు చూస్తారని, గతంలో ఎన్నడూ జరగని విధంగా కనీవినీ ఎరుగని రీతిలో జరగబోయే ఈ మహానాడు చరిత్రలో నిలిచిపోతుందని ఆదిరెడ్డి వాసు పేర్కొన్నారు.

# మహానాడును విజయవంతం చెయ్యండి



మామిడికుదురు టీడీపీ మండల అధ్యక్షులు మొల్లేటి శ్రీనివాస అధ్యక్షతన మామిడికుదురులో మంగళవారం జరిగిన మండల తెలుగుదేశం పార్టీ సమావేశంలో మాజీమంత్రి గొల్లపల్లి సూర్యారావు, జడ్పీ మాజీ ఛైర్మన్ నామన రాంబాబు ముఖ్య అతిథిలుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీమంత్రి గొల్లపల్లి సూర్యారావు మాట్లాడుతూ 27, 28 తేదీలలో రాజమండ్రి సమీపంలో కడియపులంక లంక వద్ద జరగబోయే మహానాడు కార్యక్రమంలో రాజోలు, గన్నవరం నియోజకవర్గాలనుండి టీడీపీ శ్రేణులు భారీగా పాల్గొని విజయవంతం చెయ్యాలని అన్నారు. ప్రజలు తెలుగుదేశం ప్రభుత్వ రాక కోసం ఎదురు చేస్తుండటంతో రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ శ్రేణులు మంచి ఉత్సాహంగా ఉన్నారని ఈ మహానాడు ఒక చరిత్ర సృష్టించబోతుందని అన్నారు. ప్రతీ గ్రామం నుండి ఉత్సాహంగా ముందుకు వచ్చే కార్యకర్తలను గుర్తించి వారికి రవాణా సౌకర్యాలను ఏర్పాటు చేయాల్సిన బాధ్యత నాయకులపై ఉందని ప్రతి గ్రామంలోనూ గ్రామశాఖ సమావేశాలను నిర్వహించి ఏయే గ్రామాల నుండి ఎంతమంది వచ్చేది ముందుగా తెలియజేయాలని గ్రామశాలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బాబ్జి, ఈలి శ్రీనివాస్, వర్ధినీడి బాబ్జి, బోనం బాబు, కంచి విశ్వనాథం, కొమ్ముల నందు బాబు, చుట్టుగుల్ల కిషోర్, ఇంటి గణపతి, పెచ్చెట్టి భాస్కరావు, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన టీడీపీ నేతలు



ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాల్లో భాగంగా ఆత్మకూరు నియోజకవర్గం కరటంపాడు గ్రామంలో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి గూటూరు మురళి కన్నబాబు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నందమూరి తారకరామారావు విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర, నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు నెల్లూరు రూరల్ నియోజకవర్గ ఇంఛార్జి అబ్దుల్ అజీజ్, శాసనమండలి సభ్యులు రాంగోపాల్ రెడ్డి, తదితర జిల్లా టీడీపీ నేతలు సోమవారం రాత్రి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ముందుగా నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు, నెల్లూరు రూరల్ నియోజకవర్గ ఇంఛార్జి అబ్దుల్ అజీజ్ టీడీపీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నేతలు ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు బొల్లినేని వెంకట రామారావు, కురుగొండ్ల రామ కృష్ణ, కంభం విజయ రామి రెడ్డి, మాజీ జెడ్పీ ఛైర్మన్ చెంచల్ బాబు యాదవ్, డాక్టర్ మస్తాన్ యాదవ్, కొండూరు పాల్శెట్టీ తదితరులు పాల్గొన్నారు.

## అనధికార విద్యుత్ కోతలతో ప్రజలు ఇక్కట్లు



అనధికార విద్యుత్ కోతలతో ప్రజలు అనేక ఇక్కట్లు పడుతున్నారని తెదేపా నాయకులు చెరుకూరి రాజేశ్వరరావు, రేగళ్ల వీరారెడ్డి అన్నారు. రాష్ట్ర పార్టీ ఆదేశానుసారం గంపలగూడెం సబ్ స్టేషన్ వద్ద నిరసన చేపట్టి ఏఈకు వినతిపత్రం సమర్పించారు. విద్యుత్ బిల్లులో అదనపు చార్జీల పేరిట ప్రజల నుండి అదనంగా వసూలు చేసి వారిపై భారం మోపుతున్నారని మంగళవారం విమర్శించారు. కార్యక్రమంలో మానుకొండ రామకృష్ణ జంగా చెంచురెడ్డి, కాజా రవికుమార్, బిరిసాల వెంకట కృష్ణారావు, వేముల బాలయ్య, తదితర పార్టీ నాయకులు పాల్గొన్నారు.



నా కాన్వాయ్ వెళ్లే సమయంలో ప్రజల ఇబ్బందిని పెటోద్దు. ఇక నుంచి నేను వేళ్లే మార్గంలో ప్రజలెవరిని ఆపొద్దు. సామాన్య వాహనాలతో కలిసి ప్రయాస్తా. రెడ్ సిగ్నల్ పడినప్పుడు నా కాన్వాయ్ ఇతర వాహనాలతో పాటు ఆపాల్సిందే.

- రంగసామి, పుదుచ్చేరి ముఖ్యమంత్రి

# విపక్షాలను ఏకతాటిపైకి తేవడమే లక్ష్యం

**అసలు పోటీయే చేయను, ఇక సీటుపై దృష్టి ఎలా?**

**అందరిలో ఐక్యతే ఇప్పుడవసరం**

**ఎన్సీపీ నేత శరద్ పవార్**



1990వ దశకంలో కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా విపక్షాలన్నీ ఏకతాటిపైకి వచ్చి జాతీయ ప్రత్యామ్నాయాన్ని ప్రజలకు అందించాయి. అలా ఏకతాటిపైకి వచ్చిన పార్టీల్లో అప్పట్లో బీజేపీ కూడా భాగస్వామే! అప్పట్లో అధిక రాష్ట్రాల్లో కాంగ్రెస్ ప్రభుత్వాలుండేవి. అంత బలంగా ఉండే కాంగ్రెస్ స్వయంకృతాపరార్థాలతో బక్కచిక్కి ప్రాంతీయపార్టీల కంటే ఘోరంగా బలహీనస్థితిలో ఉంది. కానీ, అప్పట్లో కాంగ్రెస్ ఎలా ఉండో ఆ స్థానంలోకి బీజేపీ చేరుకుంది. దేశంలో మిగతా అన్ని ప్రాంతీయ పార్టీలను, జాతీయ పార్టీలను ఏకపక్షంగా సవాలు చేసే స్థితికి చేరుకుంది. ఈ పరిణామంతో తాము ఐక్యంగా లేకపోతే మనుగడ కూడా ప్రశ్నార్థకంగా మారుతుందని, దేశంలోని పరిస్థితుల్ని గమనించిన విపక్షాలన్నీ ఏకతాటిపైకి వచ్చేందుకు నిర్ణయం తీసుకున్నాయి. అయితే పిల్లి మెడలో గంట కట్టేదెవరు? అనేది మిలియన్ డాలర్ల ప్రశ్నగా మారిన నేపథ్యంతో బిహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ ఆ బాధ్యతను అయిష్టంగానే తీసుకున్నారు. కానీ, మిగిలిన వారిలో పెక్కుమందికి సీటుపై ఉన్న మక్కువ ఐక్యతపై లేకపోవడంతో ఆయన చేసిన యత్నాలు ఒక కొలిక్కి వచ్చే అవకాశాలు కనిపించడం లేదు. మమతా బెనర్జీ, అరవింద్ కేజ్రీవాల్ వంటి ఉత్తర భారతంలోని నేతలు కుర్చీపై ఇప్పటి నుంచే ఆశలు పెట్టుకున్నారు. ఇక్కడ కూడా దక్షిణాది రాష్ట్రాలవారు షరా మామూలే అన్నట్లు పదవిపై మోజుపడుతున్న వారు కనిపించడం లేదు. ఈ నేపథ్యంలో ఇప్పుడు విపక్షాలను ఒక తాటిపైకి తెచ్చేందుకు మహారాష్ట్ర నుంచి శరద్ పవార్, కర్ణాటక నుంచి కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ముందుకొచ్చారు. ఈ అంశంలో తన వైఖరిని పవార్ స్పష్టం చేశారు. ప్రధాని రేసులో తాను లేనని, విపక్షాలను ఏకతాటిపైకి తేవడమే లక్ష్యంగా కృషి చేస్తానని ఆయన చెప్పారు. 'ఉద్ధవ్ ఠాక్రే, సోనియా గాంధీ లేదా కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున్ ఖర్గే, తాను సీట్ల పంపకం గురించి మరింత చర్చించడానికి కలిసి కూర్చుంటామని ఆయన ప్రకటించారు. దేశాభివృద్ధికి పాటుపడే నాయకత్వాన్ని ప్రతిపక్షాలు కోరుకుంటున్నాయని అన్నారు. ఇటీవల మరణించిన పూణే యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ రామ్ తకవాలే సంతాప సభలో మాట్లాడిన పవార్, ప్రతిపక్ష పార్టీలు కలిసి వస్తే ఒకరిని ప్రధానమంత్రి అభ్యర్థిగా ప్రదర్శించే చిన్న పనిని ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు. 'నేను ప్రతిపక్షాలను ఏకతాటిపైకి తెచ్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నాను. వచ్చే (లోక్‌సభ) ఎన్నికల్లో పోటీ చేయనందున నేను ప్రధానమంత్రి రేసులో లేనని ఆయన విలేకరులతో అన్నారు. మహా వికాస్ అఘాడిలో భాగమైన కాంగ్రెస్ మరియు శివసేన (యుబిటీ)తో సీట్ల పంపకంపై పవార్ మాట్లాడుతూ, ఇటీవల, తన నివాసంలో ఒక సమావేశం జరిగిందని, మహా వికాస అఘాడి నుంచి నాయకులు దానిపై నిర్ణయం తీసుకుంటారన్నారు.' ఉద్ధవ్ ఠాక్రే, సోనియా గాంధీ లేదా కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున్ ఖర్గే, తాను దాని గురించి మరింత చర్చించడానికి కలిసి కూర్చుంటామని సీట్ల పంపకంపై ఆయన అన్నారు.

## జనన, మరణాలను ఓటర్ల జాబితాతో అనుసంధానం




జనన, మరణ ధ్రువీకరణ పత్రాలను ప్రత్యేక పద్ధతిలో భద్రపరిచినట్లయితే అభివృద్ధి పనులను పక్కాగా ప్లాన్ చేసుకోవచ్చని కూడా కేంద్ర హోంమంత్రి అమిత్ షా చెప్పారు. జనన, మరణాలకు సంబంధించిన డేటాను ఓటర్ల జాబితాతో అనుసంధానం చేసేందుకు, మొత్తం అభివృద్ధి ప్రక్రియకు సంబంధించిన బిల్లును పార్లమెంటులో తీసుకురావాలని ప్రభుత్వం యోచిస్తోందని ఆయన తెలిపారు. భారత రిజిస్ట్రార్ జనరల్, సెన్సస్ కమిషనర్ కార్యాలయం 'జనగణన భవన్'ను ప్రారంభించిన షా, జనాభా గణన అనేది అభివృద్ధి ఎజెండాకు ప్రాతిపదికగా ఉండే ప్రక్రియ అని అన్నారు. డిజిటల్, పూర్తి, ఖచ్చితమైన జనాభా గణన గణాంకాలు బహుళ డైమెన్షనల్ ప్రయోజనాలను కలిగి ఉంటాయని, జనాభా గణన డేటా ఆధారంగా ప్రణాళిక చేయడం వల్ల అభివృద్ధి పేదల్లోని పేదలకు చేరుతుందని ఆయన అన్నారు. 'ఎలక్టోరల్ రోల్స్‌తో మరణం మరియు జనన రిజిస్టర్‌ను అనుసంధానించే బిల్లు పార్లమెంటులో ప్రవేశపెడతాం. ఈ ప్రక్రియలో ఒక వ్యక్తికి 18 సంవత్సరాలు నిండినప్పుడు, అతని లేదా ఆమె పేరు ఆటోమేటిక్‌గా ఓటర్ల జాబితాలో చేరుతుంది. అదేవిధంగా ఒక వ్యక్తి మరణించినప్పుడు ఆ సమాచారం ఆటోమేటిక్‌గా ఎన్నికల కమిషన్‌కు వెళుతుందని, ఓటర్ల జాబితా నుంచి పేరును తొలగించే ప్రక్రియను ప్రారంభిస్తామన్నారు.

## వాయనాడ్‌లో రాహులుంటే అమేథి గతే! : స్మృతి



రాహుల్ గాంధీ వాయనాడ్‌లో ఉండిపోతే ఆయన హయాంలో అమేథీకి జరిగిన గతి తప్పదని కేంద్ర మంత్రి స్మృతి ఇరానీ జోస్యం చెప్పారు. దానికి కారణం ఆయన అమేథీ ఎంపీగా ఉండగా అక్కడ 80 శాతం మందికి విద్యుత్ కనెక్షన్లు లేవని వ్యాఖ్యానించారు. సోమవారం తిరువనంతపురంలో భారతీయ మజ్దూర్ సంఘ్ (బిఎంఎస్) కేరళ యూనిట్ నిర్వహించిన మహిళా కార్మికుల సదస్సులో పార్లమెంటరీ వ్యవహారాల సహాయ మంత్రి వి. మురళీధరన్‌తో కేంద్ర మహిళా, శిశు అభివృద్ధి శాఖ మంత్రి స్మృతి ఇరానీ కూడా పాల్గొన్నారు. పరువు నష్టం కేసులో గుజరాత్ కోర్టు ఆయన్ని దోషిగా నిర్ధారించి రెండేళ్లపాటు శిక్ష విధించడానికి ముందు గాంధీ వయనాడ్ లోక్‌సభ నియోజకవర్గం ఎంపీగా ఉన్నారు. శిక్షపై స్టే విధించాలంటూ కాంగ్రెస్ నేత చేసిన పిటిషన్‌పై గుజరాత్ హైకోర్టు తీర్పును రిజర్వ్‌లో ఉంచింది. గాంధీని అమేథీ నుంచి "బయటకు పంపిన" అదృష్టం తనకు దక్కిందన్నారు. దానికి కారణం ఆయన అమేథీ ఎంపీగా ఉన్న సమయంలో అక్కడ 80 శాతం మందికి విద్యుత్ కనెక్షన్లు లేవని, జిల్లా కలెక్టర్ కార్యాలయం లేదని, అగ్నిమాపక కేంద్రం, వైద్య కళాశాల లేదని అన్నారు.ఆయన వెళ్లిపోయిన తరువాత ఈ సౌకర్యాలు, మౌలిక సదుపాయాలన్నీ అక్కడ సాధ్యమయ్యాయన్నారు. ఢిల్లీ లేదా అమేథీలో ఎక్కడ ఉన్నా, వాయనాడ్ గురించి తాను చాలా ఆందోళన చెందుతున్నానని, అందుకే అక్కడ ఉన్న 250 అంగన్‌వాడీలను 'సాక్షం' (సమర్థవంతమైన) అంగన్‌వాడీలుగా మార్చాలని నిర్ణయించుకున్నట్లు మంత్రి తెలిపారు.

## బస్సు-ట్రక్కు ఢీ: ఆరుగురు మృతి

మహారాష్ట్రలోని బుల్దానా జిల్లాలో మంగళవారం ఉదయం రాష్ట్ర రవాణా బస్సు కంటైనర్ ట్రక్కును ఢీకొనడంతో కనీసం ఆరుగురు వ్యక్తులు మరణించారు మరో 10 మంది గాయపడినట్లు పోలీసులు తెలిపారు. రాష్ట్ర రాజధాని ముంబైకి 450 కి.మీల దూరంలో ఉన్న జిల్లాలోని పాత ముంబై-నాగ్‌పూర్ హైవేపై సింధ్‌ఖేడ్ రాజా పట్టణానికి సమీపంలో ఈ ప్రమాదం జరిగిందని అధికారి తెలిపారు. మహారాష్ట్ర స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్ (ఎంఎస్‌ఆర్‌టిసి)కి చెందిన బస్సు పూణె నుంచి మెహకర్ (బుల్దానా) వైపు వెళుతుండగా ట్రక్కును ఢీకొట్టిందని అధికారి తెలిపారు. మృతుల్లో నలుగురు బస్సు ప్రయాణికులు, రెండు వాహనాల డ్రైవర్లున్నారని అధికారి తెలిపారు. గాయపడిన వారిని సింధ్‌ఖేడ్ రాజా పట్టణంలోని ఆసుపత్రికి తరలించినట్లు ఆయన తెలిపారు.

## పెట్రోల్ బంకుల్లో 2 వేల నోట్ల ప్రవాహం

2,000 రూపాయల నోట్లను ఉపసంహరించుకున్నప్పటి నుంచి పెట్రోల్ పంపుల వద్ద ఇంధనం నగదు కొనుగోళ్లు రోజువారీ అమ్మకాల్లో దాదాపు 90% వరకు పెరిగాయి. గతంలో నగదు విక్రయాలు 10% మాత్రమే. వినియోగదారులు చిన్న కొనుగోళ్లకు ఉపసంహరించుకున్న నోట్లను ఉపయోగించేవారు. ఇప్పుడు పెట్రోలు, డీజిలు మొత్తంతో సంబంధం లేకుండా మారకం కోసం పెద్దనోటునే ఉపయోగిస్తున్నారు. పెట్రోల్ పంప్ డీలర్లు ఇప్పుడు రిజర్వ్ బ్యాంక్‌ను చిన్న నోట్లను తగినంతగా సరఫరా చేయాలని కోరుతున్నారు.

## యూపీలో 400 మొఘల్ కాలం నాటి నాణేలు లభ్యం



ఉత్తరప్రదేశ్‌లోని నానౌటాలో ఆలయ నిర్మాణ సమయంలో హుస్సేన్‌పూర్ గ్రామంలోని సతీ ధామ్ ఆలయం వద్ద సరిహద్దు గోడను నిర్మించడం కోసం మట్టిని తవ్వుతుండగా సుమారు 400 మొఘల్ కాలం నాటి నాణేలు బయటపడ్డాయి. పోలీసులకు సమాచారం అందించి అరబిక్ రాసి ఉన్న నాణేలను స్వాధీనం చేశారు. పురావస్తు శాఖ నాణేలను విశ్లేషించి లోహ కూర్పును ధ్రువీకరిస్తుంది.

ప్రపంచం

చైతన్యరథం

https://www.telugudesam.org/

సార్వభౌమత్వానికి, భద్రత, స్వాతంత్ర్యం, ప్రాదేశిక సమగ్ర పరిరక్షణకు అభివృద్ధికి మధ్య ఆసియా స్వతంత్రంగా ఎంపిక చేసిన మార్గాలను, చర్యలను గౌరవించాలి. శాంతి, సుస్థిరత కల్పనకు మద్దతివ్వాలి.
- జిన్‌పింగ్, చైనా



## స్కూల్ హాస్టల్‌లో అగ్ని ప్రమాదం

### 20 మంది విద్యార్థుల ఆహుతి

గయానాలోని పాఠశాల వసతి గృహంలో జరిగిన అగ్ని ప్రమాదంలో కనీసం 20 మంది విద్యార్థులు మరణించారు. ఈ హాస్టల్‌లో 12-18 సంవత్సరాల వయస్సు గల విద్యార్థులుంటారు. అందరూ నిద్రిస్తున్న వేళ అర్ధరాత్రి హఠాత్తుగా హస్టల్లో మంటలు చెలరేగాయని అధికారులు తెలిపారు. రాజధాని జార్జ్‌టౌన్‌కు దక్షిణంగా 200 మైళ్ల (320కిమీ) దూరంలో ఉన్న నైరుతి సరిహద్దు పట్టణం మహ్‌దియాలోని సెకండరీ స్కూల్‌లోని డార్మిటరీ భవనంలో మంటలు చెలరేగాయని గయానీస్ ప్రభుత్వం ఒక పత్రికా ప్రకటనలో తెలిపింది. అనేక మంది ఇతర విద్యార్థులు గాయాలకు చికిత్స పొందుతున్నారని, తీవ్రంగా కాలిన గాయాలైన ఏడుగురిని మెరుగైన చికిత్స కోసం రాజధానికి తరలించారని పేర్కొంది. ఈ ప్రమాదానికి కారణమేమిటో తెలియరాలేదు.

## జర్మనీలో గురుద్వారా వద్ద ఖలిస్తాన్ నినాదాలు

జర్మనీలోని గురుద్వారా సిక్కు సెంటర్ వద్ద ఖలిస్తాన్ జిందాబాద్ నినాదాలు వెల్లువెత్తాయి. ఛాయాచిత్రాలు అమర్చే సమయంలో ఒక కార్యక్రమం జరిగింది. ఆ సమయంలో ఖలిస్తాన్‌కు మద్దతుగా నినాదాలు చేశారు. దీంతో పాటు ఖలిస్తాన్ జెండా కూడా ఎగురవేశారు. జర్మనీలోని ఫ్రాంక్‌ఫర్ట్‌లోని గురుద్వారా సిక్కు సెంటర్‌లో పాకిస్తాన్‌లో హతమైన ఉగ్రవాద సంస్థ ఖలిస్తాన్ కమాండో ఫోర్స్ (కెసిఎఫ్) చీఫ్ పరమ్‌జిత్ సింగ్ పంజ్వార్ చిత్రాన్ని అమర్చే సమయంలో ఖలిస్తాన్ జిందాబాద్ నినాదాలు లేవనెత్తారు. ఇది మాత్రమే కాదు, ఫోటోగ్రాఫ్‌ల ఏర్పాటు సందర్భంగా ఒక కార్యక్రమం జరిగింది. అప్పుడు ఖలిస్తాన్‌కు మద్దతుగా నినాదాలు వినిపించాయి.
ఖలిస్తాన్ జెండా కూడా ఎగురవేశారు. ఈ గురుద్వారాలో ఆపరేషన్ బ్లూస్టార్ తర్వాత హతమైన ఉగ్రవాదుల ఛాయాచిత్రాలను కూడా ప్రదర్శించారు. ఇప్పుడు ఈ చిత్రాలలో, ఖలిస్తాన్ కమాండో ఫోర్స్ (కెసిఎఫ్) చీఫ్ పంజ్వార్ చిత్రం కూడా ఉంది.
ఉగ్రవాద సంస్థ ఖలిస్తాన్ కమాండో ఫోర్స్ (కెసిఎఫ్) చీఫ్ పరమ్‌జిత్ సింగ్ పంజ్వాడ్ మే 6న లాహెూర్‌లో తన నివాసానికి సమీపంలో మార్నింగ్ వాక్ కోసం బయటకు వెళ్లిన సమయంలో గుర్తు తెలియని దుండగుల చేతిలో హతమయ్యాడు.

## ఇమ్రాన్‌కు భారీ లగ్జరీ ఇంటి పన్ను



పాకిస్తాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ తన లాహెూర్ నివాసానికి పంజాబ్ ప్రావిన్షియల్ ప్రభుత్వం నుంచి సోమవారం 14 లక్షల రూపాయల విలాసవంతమైన పన్ను నోటీసు అందింది. అతను ప్రస్తుతం నివసిస్తున్న జమాన్ పార్క్ నివాసానికి రూ. 14,40,000 చెల్లింపు కోసం పాకిస్తాన్ తెహ్రీక్-ఇ-ఇన్సాఫ్ (పిటిఐ) చీఫ్‌కి ఎక్సైజ్, పన్నుల శాఖ జారీ చేసిన చలాన్‌ను సోమవారంలోగా చెల్లించాలి. కోరిన ఇంటి రికార్డును ఖాన్ గత నెలలో ఆయన సమర్పించినట్లు ప్రాంతీయ పన్ను వసూలు అథారిటీ తెలిపింది. అంచనా వేసిన తర్వాత, క్రికెటర్‌గా మారిన రాజకీయవేత్తకు విలాసవంతమైన పన్ను చలాన్ పంపారు.

# కేన్స్‌లో మళ్లీ ఉక్రెయిన్ అలజడి..

### ఒంటిపై 'రక్తం'తో మహిళ నిరసన



ప్రతిష్ఠాత్మక అంతర్జాతీయ సినీ వేడుక కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ఊహించని ఘటన చోటుచేసుకుంది. ఉక్రెయిన్‌పై రష్యా సాగిస్తున్న దండయాత్రను నిరసిస్తూ ఓ మహిళ కేన్స్ రెడ్‌కార్పెట్‌పై ఆందోళనకు దిగింది. ఉక్రెయిన్ జెండా రంగులున్న దుస్తులను ధరించి వచ్చిన ఆమె.. ఒక్కసారిగా రక్తాన్ని తలపించేలా ఎరుపు రంగును తన ఒంటిపై పోసుకుని నిరసన ప్రదర్శించింది. ఈ ఊహించని పరిణామంతో అక్కడున్నవారంతా ఉలిక్కిపడ్డారు.
76వ కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో భాగంగా గత ఆదివారం 'యాసిడ్' సినిమా ప్రీమియర్ జరిగింది. ఈ సందర్భంగా చిత్ర బృందం ఎర్రతివాచీపై నిలబడి వరుసగా ఫొటోలకు పోజులిచ్చారు. అదే సమయంలో ఓ మహిళ ఉక్రెయిన్ జెండా రంగులైన నీలం, పసుపు వర్ణంలోని దుస్తులతో రెడ్‌కార్పెట్‌పైకి నడుచుకుంటూ వచ్చింది. కేన్స్ మెట్లపై ఫొటోలకు పోజులిచ్చింది. అనంతరం తన వెంట తీసుకొచ్చిన బాటిల్‌ను తెరిచి అందులోని ఎరుపు రంగుని తన తలపై పోసుకుని శరీరమంతా రాసుకుంది. దీంతో అప్రమత్తమైన భద్రతా సిబ్బంది వెంటనే ఆ మహిళను అక్కడి నుంచి బయటకు తీసుకెళ్లారు.
రష్యా సాగిస్తున్న యుద్ధం కారణంగా ఉక్రెయిన్‌లో నెత్తుటి దారులు ఏరులై పారుతున్నాయనడానికి సంకేతంగా ఆ మహిళ ఇలా నకిలీ రక్తంతో నిరసన ప్రదర్శన చేసినట్లు తెలుస్తోంది. అయితే, ఈ ఘటనపై కేన్స్ ప్రతినిధులు ఇంకా స్పందించలేదు. సదరు మహిళ ఎవరన్నది కూడా తెలియరాలేదు. ఉక్రెయిన్ దేశస్థురాలిగా అనుమానిస్తున్నారు.
కాగా.. కేన్స్‌లో గతేడాది కూడా ఓ మహిళ ఇలాగే అనూహ్యంగా నిరసనకు దిగి అలజడి సృష్టించిన విషయం తెలిసిందే. ఉక్రెయిన్‌పై యుద్ధం పేరుతో అక్కడి మహిళలపై రష్యా సైనికులు సాగిస్తోన్న అకృత్యాలను నిరసిస్తూ ఆ మహిళ.. దుస్తులు చించేసుకుని అర్ధనగ్నంగా నిరసన చేపట్టింది. ఆమె ఛాతీ భాగంపై 'Stop raping us' అనే సందేశం ఉక్రెయిన్ జెండా రంగులైన నీలం, పసుపు రంగు పెయింట్‌లో కనిపించింది. "మమ్మల్ని రేప్ చేయొద్దు" అంటూ గట్టిగా అరిచింది. దీంతో భద్రతా సిబ్బంది ఆమెను బలవంతంగా బయటకు పంపించేశారు.

## పరమట్టా సిటీ కౌన్సిల్‌కు తొలి భారతీయ సంతతి మేయర్



ఆస్ట్రేలియాలోని పర్రమట్టా సిటీ కౌన్సిల్‌కు మొదటి భారతీయ సంతతికి చెందిన లార్డ్ మేయర్‌గా సమీర్ పాండే ఎన్నికయ్యారు. ఆస్ట్రేలియన్ కౌంటర్ ఆంథోనీ అల్బనీస్ ఆహ్వానం మేరకు రెండు రోజుల పర్యటన కోసం ప్రధాని నరేంద్ర మోదీ సోమవారం సిడ్నీకి రావడంతో సమీర్ పాండే ఈ పదవికి ఎన్నికయ్యారు. ఆస్ట్రేలియాలోని న్యూ సౌత్ వేల్స్ రాష్ట్రంలోని పర్రమట్టా రాష్ట్ర సభ్యురాలుగా ఎన్నికైన తర్వాత డోనా డేవిస్ ఆ పదవి నుంచి వైదొలగడంతో సమీర్ పాండే ఆ పదవికి ఎన్నికయ్యారు. ఆయన మొదటిసారి 2017లో కౌన్సిల్‌కు ఎన్నికయ్యారు. 2022లో భారత ఉపఖండం నుండి నగరానికి మొదటి డిప్యూటీ లార్డ్ మేయర్ అయ్యారు. ఆస్ట్రేలియాలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న కేంద్రాల్లో ఒకటైన కౌన్సిల్‌కు నాయకత్వం వహించడం విశేషమని సమీర్ పాండే నొక్కిచెప్పారు.

## డ్రగ్స్ కేసులో భారత సంతతి మహిళకు జైలుశిక్ష

యుకెలో డ్రగ్స్, నగదు డెలివరీ చేసిన కేసులో భారతీయ సంతతికి చెందిన మహిళకు జైలు శిక్ష విధించారు. అరెస్టు కావడానికి మూడు రోజుల ముందు కిలో కొకైన్‌ను డెలివరీ చేసినట్లు ఆ మహిళపై ఆరోపణలున్నాయి. బకింగ్‌హామ్‌షైర్‌కు చెందిన ఆర్గనైజ్డ్ క్రైమ్ గ్రూప్‌నకు డబ్బు, డ్రగ్ కొరియర్‌గా వ్యవహరించినందుకు లండన్‌కు చెందిన 41 ఏళ్ల భారతీయ సంతతికి చెందిన మహిళకు నాలుగేళ్ల జైలు శిక్ష పడింది. యుకెలో మనీలాండరింగ్‌కు పాల్పడిన 12 మంది భారతీయ సంతతి పురుషులు, మహిళలు సౌత్ ఈస్ట్ రీజినల్ ఆర్గనైజ్డ్ క్రైమ్ యూనిట్ (ఎస్‌ఈఆర్‌ఓసీయూ) దర్యాప్తు తర్వాత లండన్‌లోని పాక్లింగ్టన్ క్లోజ్‌కు చెందిన మన్‌దీప్ కౌర్‌ను జూన్ 2020లో 50,000 పౌండ్ల నగదుతో అరెస్టు చేశారు. రెండు వారాల విచారణ తర్వాత ఏకగ్రీవ జ్యూరీ గత వారం ఆమెను దోషిగా నిర్ధారించింది.

## ఇదే రక్తసంబంధం!

### 75 ఏళ్ల తరువాత కలుసుకున్న తోబుట్టువులు

ఇటువంటివి ఎక్కువగా సినిమాల్లో చూస్తుంటాం. చిన్నతనంలో విడిపోయిన అన్నదమ్ములు, అక్కచెల్లెళ్లు పెద్దయిన తరువాత కలుసుకుని చెప్పలేని ఉద్వేగానికి గురయ్యే సన్నివేశాన్ని ఎన్నో సినిమాల్లో ఎన్నో తరహాలుగా చూపిస్తూ మనం కూడా ఆయా పాత్రల్లో లీనమవుతూ ఉండడం సహజం! కానీ ఒక అక్కా చెల్లెలు 75 ఏళ్ల తరువాత కలుసుకుంటే నిజజీవితంలో వారి పరిస్థితి ఎలా ఉంటుందో ఊహించండి. సరిగ్గా పాకిస్తాన్‌లోని కర్తార్‌పూర్‌లో అదే జరిగింది. తోబుట్టువులు 75 సంవత్సరాల తర్వాత కర్తార్‌పూర్ కారిడార్‌లో తిరిగి కలుసుకున్నారు. భారతదేశానికి చెందిన 81 ఏళ్ల మహేంద్ర కౌర్, కర్తార్‌పూర్ కారిడార్‌లో పాక్ ఆక్రమిత కశ్మీర్‌కు చెందిన తన 78 ఏళ్ల సోదరుడు షేక్ అబ్దుల్ అజీజ్‌ను తిరిగి కలుసుకున్నారు. భారతదేశానికి చెందిన 81 ఏళ్ల మహేంద్ర కౌర్, 1947లో విభజన సమయంలో విడిపోయిన తోబుట్టువులని సోషల్ మీడియా పోస్ట్ ద్వారా తెలుసుకున్న తర్వాత పాక్ ఆక్రమిత కశ్మీర్‌కు చెందిన 78 ఏళ్ల సోదరుడు షేక్ అబ్దుల్ అజీజ్‌ను కర్తార్‌పూర్ కారిడార్ వద్ద కలుసుకున్నారు. విభజన సమయంలో ఒక వ్యక్తి, అతని సోదరి విడిపోయారని వివరించే సోషల్ మీడియా పోస్ట్ ద్వారా కౌర్, అజీజ్ విడిపోయిన తోబుట్టువులని రెండు కుటుంబాలు కనుగొన్నాయి. విభజన సమయంలో అజీజ్ పాక్ ఆక్రమిత కశ్మీర్‌కు మకాం మార్చినప్పుడు పంజాబ్‌లోని భారతదేశం వైపు నుంచి సర్దార్ భజన్ సింగ్ కుటుంబం విషాదకరంగా నలిగిపోయిందని, అతని ఇతర కుటుంబ సభ్యులు భారతదేశంలోనే ఉన్నారని అజీజ్ కుటుంబ సభ్యుడు ఇమ్రాన్ షేక్ చెప్పారు.